VISALAANDHRA VIJAYAWADA PHONE No. 376

8 పేజీలు 13 నయాపైసలు రిజిస్టర్డు నెం 203 A

స్త్రీల అధునాతన అలంకారమునకు వలయు
• కంచి
• ధర్మవరం
• కోయంబత్తూరు
• బెంగుళూరు, బెనారస్
పట్టు చీరలకు
అజంతా సిల్క్ స్టోర్సు గవర్నరుపేట విజయవాడ-2

విశాలాంధ్ర

నమ్మకమైన
పాతదంపుడుబియ్యం
పాతమరబియ్యంనకు
శ్రీవిజయరైస్ కంపెనీ గవర్నరుపేట విజయవాడ-2

సంపుటి 12 | విజయవాడ • 17 ఫిబ్రవరి 1963 • ఆదివారం | సంచిక 310

బొంబాయిలో వేయిమంది స్వర్ణకారుల నిరాహారదీక్ష, హర్తాళ్

బంగారు కంట్రోలు నిబంధనలవల్ల తమ వృత్తులు హరించి పోతున్నాయని ఆందోళన

పనివారిని తొలగించవద్దని నగలవ్యాపారస్థులకు విజ్ఞప్తి

బొంబాయి, ఫిబ్రవరి 15

బొంబాయిలో బంగారు నగల తయారీకి కేంద్రమైన జవేరి బజారు నేడు మూసివేయబడ్డది. బంగారు కంట్రోలు చట్టం ఫలితంగా నిరుద్యోగులైన వేయి మంది స్వర్ణకారులు నేడు ఒక రోజు నిరాహారదీక్ష జరిపారు. ఈ హర్తాళ్, నిరాహారదీక్షలు దేశవ్యాపితంగా జరుగుతాయని, స్వర్ణకారుల సంఘాధ్యక్షుడు శ్రీ జమ్నాదాస్ జాడియా ప్రకటించారు.

సాయంత్రం జరిగిన బహిరంగసభలో తమ వద్దనున్న పనివారలను ఉద్యోగాలనుండి తొలగించరాదని నగల వ్యాపారులకు విజ్ఞప్తి చేస్తూ ఒక తీర్మానం ఆమోదించబడ్డది.

బొంబాయి ప్రధాన బంగారునగల బజారైన "జవేరి" బజారు నేడు మూసివేయబడివుంది. బంగారం కంట్రోలు నిబంధనల వలన కిస్సుపట్టాలకు గురైన స్వర్ణకారుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వచ్చేందుకుగాను, స్వర్ణకారులూ, నగలవర్తకులూ, కిమీనమ్ వీతెంట్లూ, అవ్యాపారానికి సంబంధించిన ఇతరులూ నేడు హర్తాలు చేశారు.

శ్రీమాలీ లని పిలువబడే స్వర్ణకారులు చేయుచుండి నేడు, చేయి సంపత్సరాల నుండి ఉన్న తమ వృత్తిపై ప్రభుత్వం పెట్టిన ఆంక్షలకు నిరసనగా ఒకరోజు నిరాహారదీక్షను కొనసాగించారు.

అఖిలభారతశ్రీమాలీసోనీమహామండలి కిరెట్టుగ, ఈ హర్తాలు, నిరాహారదీక్ష కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. దేశవ్యాపితంగా ఈ హర్తాలు కార్యక్రమం ఏర్పాటుచేయబడిందనీ, ఈ స్వర్ణకారులు సుమారు 20 వేల మంది, తమ కుటుంబ సభ్యులతో సహా ఈ నిరాహారదీక్షను కొనసాగిస్తారని ఆశిస్తున్నట్లు ఈ మండలి అధ్యక్షులు జమ్నాదాస్ జాడియా చెప్పారు.

నిరుద్యోగులైన స్వర్ణకారులకు పాక్షికభృతిగా, నగల వర్తకులూ, కిమీనమ్ వీతెంట్లూ హర్తాలు చేశారు.

14 పన్నెకన్నా మించిన పన్నె నగల అమ్మకంపై నిషేధం అమల్లోకి వచ్చిన ఫిబ్రవరి 9 నుండి జవేరి (జవ్వారి) బజారులో వర్తకం ఇంచుమించు స్తంభించిపోయింది. అధికారయుతంగా నిర్ణయించిన 14 పన్నె బంగారపు నగల తయారీని వర్తకులు కొనసాగించకపోవడంవలన, పెద్దనగల వర్తకుల దుకాణాల్లో 14 పన్నె నగలులేవు.

బంగారం కంట్రోలు నిబంధనలు అమల్లోకి వచ్చినప్పటికండి, నగల వర్తకులు 14 పన్నె నగలను చేయించకపోవడం కారణంగా, స్వర్ణకారులు నిరుద్యోగులయ్యారని "పోనిమండలి" ప్రతినిధులు చెప్పారు. స్వర్ణకారులు తమకు తాముగా ఈ 14 పన్నె నగలను చేయడానికి మార్కెట్టులో బంగారం లభించడంలేదు. బంగారం నిల్వలు లేనందువలన, లైసెన్సుపొందిన బంగారం వర్తకులకు సైతం పెద్ద వర్తకులవద్ద బంగారం లభించడంలేదు.

స్వర్ణకారులు సాయంత్రం బహిరంగ సభ జరిపారు. నిరుద్యోగులైన స్వర్ణకారులకు తలసరి వేయిరూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని ఈ బహిరంగసభ ఒక తీర్మానం చేసింది. పనివారల క్రమలవన కొనగడించిన నగల వ్యాపారులు, తమ పనివారలను ఉద్యోగాలనుండి మానివేయవలదని ఈ సభ విజ్ఞప్తి చేసింది. ఒక వెలగా ఇదివరకే తయారైవున్న బంగారం నగలను అమ్ముకుని వర్తకులు పెద్ద పెద్ద లాభాలు గడించారనీ, స్వర్ణకారులకు సహాయపడడానికి కాకుండుటకు రాబడి కలవనీ ఈ సభ విజ్ఞప్తి చేసింది.

నగల ఎగుమతులపై ఒక విధానం

కంట్రోలు బోర్డు రూపొందించినట్లు వెల్లడి

బొంబాయి, ఫిబ్రవరి 15

నగల ఎగుమతులూ, వివిధ పారిశ్రామిక ప్రయోజనాలకు బంగారాన్ని ఉపయోగించుటా, బంగారు కంట్రోలు నిబంధనల స్పష్టీకరణ - వీటిని గురించి బంగారం కంట్రోలుబోర్డు నిన్న ఢిల్లీలో ఒక అధికార విధానాన్ని అంతిమంగా రూపొందించినట్లు అధికారయుతంగా నేడిక్కడ తెలియవచ్చింది.

పూర్తిగా తయారుకాని నగలను ఏం చేయాలన్నది ముఖ్య పరిశీలన. కంట్రోలు నిబంధనలు అమల్లోకివచ్చిన జనవరి 8 వ తేదీనాటికి, తయారీలోవున్న నగలను పూర్తిగా తయారుచేయడానికి అనుమతించవలసిందిగా స్వర్ణకారులూ, వర్తకులూ ప్రభుత్వాన్ని గట్టిగా కోరుతున్నారు. అయినప్పటికీ, ఈ సమస్యపై కంట్రోలుబోర్డు ఇంకనూ ఎట్టి నిర్ణయం చేయలేదు. కాకట్టు వర్తకులవద్ద, వడ్డీ వ్యాపారులవద్దనూ ఉన్న బంగారం గురించి బోర్డు ఒక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

స్వర్ణకారుల నిరుద్యోగ సమస్యపై నివారణ చర్యలు జరిగినట్లు విశ్వసింపబడ్డోంది. ఈ చర్యల దృష్ట్యా, స్వర్ణకారులకు సహాయం కోసం అనేక చర్యలు

(మిగతా 3 వ పేజీలో)

సహకార ఉద్యమానికి సహాయనిరాకరణ

స్వార్థపరవర్గాలు, ఉద్యోగులు సహకార ఉద్యమానికి అడ్డుతగులుతున్నారని కేంద్ర మంత్రి యస్. కె. డే. ఇటీవల అన్నారు (నేషనల్ హెరాల్డ్ సౌజన్యంతో)

రష్యా సాయంతో హెలికాప్టర్ ఫ్యాక్టరీ

నిర్మాణానికి భారత ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16

భారతప్రభుత్వం ఇంతకుముందు తాను తీసుకొన్న వైఖరిని మార్చుకొని మనదేశంలో హెలికాప్టర్ ఫ్యాక్టరీని నెలకొల్పడానికి సోవియట్ యూనియన్ చేస్తానన్న సహాయాన్ని అంగీకరించడానికి నిర్ణయించింది.

రక్షణ మంత్రిత్వశాఖకు చెందిన నిపుణుల ప్రతినిధివర్గం ఒకటి త్వరలో మాస్కోకు బయలుదేరి పోతున్నదని తెలుస్తోంది. భారతదేశంలో హెలికాప్టర్లను తయారుచేయడానికి అవసరమైన తుది సంప్రతింపులు సోవియట్ సంస్థ అయిన "ఏవియాఎక్స్పోర్ట్" తో ప్రతినిధివర్గం జరుపుతుంది.

హెలికాప్టర్ల ఫ్యాక్టరీ నిర్మాణానికి సహాయం చేస్తానని రైల్వా దుర్గాప్రసాదుకు ముందే భారతదేశానికి రష్యా ప్రతిపాదించింది. ఆ సమయంలో భారత ప్రభుత్వం అంతగా ఉత్సాహాన్ని కనపరచలేదు. అంతకు ముందే ఒక ఫ్యాక్టరీని నిర్మాణానికి ప్రేరేపించారు సహాయాన్ని అంగీకరించి వుంది. రెండు ఫ్యాక్టరీలు తయారు చేయగలిగినన్ని హెలికాప్టర్లు మన కవసరమూలకి సందేహంతో ప్రభుత్వం అప్పుడు కనబడింది.

కాని యిప్పుడు రక్షణ అవసరాల దృష్ట్యా, ముఖ్యంగా హిమాలయ సరిహద్దులను రక్షించుకోవలసిన దృష్ట్యా భారత ప్రభుత్వం యింకా మనకు హెచ్చుగా హెలికాప్టర్లు అవసరమని తేలిన్నట్టుగా కనిపించింది. అందువలన సోవియట్ సహాయంతో రెండో హెలికాప్టర్ ఫ్యాక్టరీని స్థాపించడానికి ఇప్పుడు భారత ప్రభుత్వం నిర్ణయించింది. (వి. వి)

"ఆకాశగొడుగు" పథకం చర్చేరాలేదు

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16

చైనా వారు మన దేశంపై విమానదాడి చేసేపక్షంలో భారతీయ నగరాలకు వైమానిక రక్షణ కల్పించడానికి సంసిద్ధతను వెల్లడించుతూ ఏ ఒక్క విదేశమూ ముందుకు రాలేదని నేడు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశానికి ప్రధాని నెహ్రూ తెలియజేసినట్లు తెలుస్తోంది.

భారత దేశానికి అమెరికా, కానడా మొదలైన దేశాల సంయుక్త ప్రతినిధివర్గం కలిసి ఇచ్చిన సందర్భంలో ఈ సమస్య ఎప్పుడూ కలెత్తనే లేదనినూడా అప్పుడు చెప్పకొచ్చింది.

అమెరికా, బ్రిటన్‌లకు సంబంధించిన ప్రతినిధివర్గం భారతదేశ రక్షణకు సంబంధించిన సాంకేతిక వివరాలనుమాత్రమే భారత ప్రభుత్వ అధ్యక్షునివద్ద ఇచ్చిందని ఆయన వివరించాడు.

ఈ సెషనారంభంలో ఈ సమస్యపై పార్టీకి చెందిన పదిహేనుమంది సభ్యులు ఒక మెమొరాండను ప్రధానమంత్రికి సమర్పించినట్లు వచ్చిన వార్తను పురస్కరించుకొని సభ్యులు కార్యవర్గ సమావేశంలో ప్రశ్నించగా శ్రీ నెహ్రూ పై విధమైన వివరణ యిచ్చారు.

మొగాదాబాద్ సమీపంలో జరిగిన బస్సు ప్రమాదంలో 30 మందికి గాయాలు తగిలాయి.

మీ వ్యక్తిగత క్రమశిక్షణ కార్యనిరతి కృతనిశ్చయం దేశరక్షణకు అవసరం

ఆంధ్రలో భూమి సెస్సు తగ్గింపు

రూపాయికి 31 న పైసలకు మారు 18 న పైసలచొప్పునవిధించాలనినిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 16

ఆంధ్రలో భూమిసెస్సును 31 న. పైసలనుండి 18 నయాపైసలకు తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఇంతవరకు భూమి పన్ను ప్రతి రూపాయికి 81 న. పైసల చొప్పున సెస్సు వసూలు చేస్తున్నారు.

ప్రభుత్వ ప్రతినిధులు శాసన సభ సమావేశంలో ఇచ్చిన వాగ్దానంప్రకారం సెస్సును తగ్గించడానికి ప్రభుత్వం కలపెట్టింది. ఈ ఉత్తర్వులు 62 జూలై నుండి అమలులోనికి తేవాలని ప్రభుత్వం నిర్ణయించింది.

జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితులు, పంచాయతీల మధ్య రు: 6: 7 నిష్పత్తిలో భూమి సెస్సు విభజింపబడుతుంది.

జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితులపట్టంక్రింద ఉన్న ప్రస్తుత నిబంధన ప్రకారం జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితులు, పంచాయతీల మధ్య భూమి శిస్తు 6: 9: 16 నిష్పత్తిలో సెస్సు

(మిగతా 3 వ పేజీలో)

కీ. శే. జీవానందం శిలావిగ్రహం

మదురై మునిసిపల్ కౌన్సిల్ నిర్ణయం

మదురై, ఫిబ్రవరి 16

ఇటీవలనే మరణించిన తమిళనాడ్ ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, తమిళ కమ్యూనిస్టు దినపత్రిక 'జనశక్తి' సంపాదకుడూ అయిన శ్రీ వి. జీవానందానికి తమిళనాడ్‌లోని 2 వ పెద్ద పట్టణమైన మదురైలో శిలావిగ్రహాన్ని నెలకొల్పాలని మదురై మున్సిపాలిటీ నిర్ణయించింది.

కమ్యూనిస్టు నాయకుల్ని విడుదలచేయండి:

ముఖ్యమంత్రికి గుంటూరు జిల్లా కమ్యూనిస్టునాయకుల విజ్ఞప్తి

చీరాల, ఫిబ్రవరి 15

త్వరలో పార్లమెంటు, అసెంబ్లీ సమావేశాలు జరుగనున్న దృష్ట్యాను, భారతదేశంలో ఏర్పడిన ప్రశాంత వాతావరణం దృష్ట్యాను, నిర్బంధింపబడిన కమ్యూనిస్టు నాయకుల వందరినీ వెంటనే విడుదల చేయాలని కోరుతూ గుంటూరుజిల్లా కమ్యూనిస్టు నాయకులు చీరాలలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారి కొత్త విజ్ఞప్తి పత్రం అందజేశారు.

ఈ విజ్ఞప్తిపత్రంపై జిల్లా కమ్యూనిస్టు సమితి తాత్కాలిక కార్యదర్శి శ్రీ పెడవల్లి శ్రీరాములు, పార్లమెంటు సభ్యులు శ్రీ మూడాల వారాయణస్వామి, శాసన సభ్యులు శ్రీ సరపాటి శెట్టి వెంకటస్వామి, సంతనూతలపాడు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ ఉప్పలపాటి వెంకటేశ్వర్లు, గుంటూరు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ దోని మోషే, పర్చూరు బ్లాకు కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మానం రామారావు, వేటపాలెం బ్లాకు కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ బి. కనకయ్య, చీరాల మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ లూథర్, శ్రీ కేసతోటి వాగయ్యగార్లు సంతకాలు చేశారు.

చీరాలలో ఏర్పాటుయిన మూడవ సహకార నూలు మిల్లుకు ప్రారంభోత్సవం జరుపుటకుగాను ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు మొన్న చీరాలకు విచ్చేశారు.

విజ్ఞప్తిలో యిలా వుంది:

"భారత చైనా సరిహద్దు వివాదంపై కొలంబో ప్రతిపాదనలను ఆధారం చేసు

(మిగతా 4 వ పేజీలో)



మన రాజకీయాలు:

స్వార్థప్రయోజనాల సాధనకు అత్యవసరస్థితి దుర్వినియోగం

భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీ వ్యవహారం ఒక తోవకు వస్తున్నట్లే ఎంత వచ్చు. కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం హైదరాబాద్‌లో చేసిన ప్రకటనల వల్లా, ప్రతినిధిబృందాలకు, పాత్రికేయులకు తెలియజేసిన సమాచారంద్వారా ఈ అభిప్రాయం ఏర్పడుతున్నది.

...ఈ ఫ్యాక్టరీలోని ఫోర్జింగ్ డివిజన్‌ను మరికొన్నిటిని ఇతరప్రాంతాలకుతరలించే యోచన లేదు. 60 మెగావాట్ల టర్బయిన్లనుండి, 100 మెగావాట్ల టర్బయిన్లవుత్పత్తిరకూ ఏర్పాట్లు చేయగలమని జెక్ నిపుణులు ఇచ్చిన హామీని కేంద్రప్రభుత్వం ఆమోదించింది. జెక్ నిపుణులకు తోలగింది కాంట్రాక్టును బ్రిటిష్ నిపుణుల కివ్వనున్నారన్న వార్తహూడా నిజం కాదు....

శ్రీ సుబ్రహ్మణ్యం ఈ విషయాలన్నీ తెలియచేశాడు. మంచిదే కాని ఒక ప్రశ్న, చాలా ముఖ్యమైన ప్రశ్న అడగక తప్పదు.

ప్రధానమంత్రి నెహ్రూ ఆంధ్ర ముఖ్యమంత్రి సంజీవరెడ్డికి లేఖ వ్రాస్తూ, ఫ్యాక్టరీ తరలింపు యోచనలేదు అని చెప్పవలసిందిగా రాష్ట్రంలోఅయా నిర్వహించారు. అధికార ప్రకటనగా పదానిని స్వీకరించాయి.

ఇది జరిగిన రెండు రోజులకే కేంద్ర మంత్రి సుబ్రహ్మణ్యం హైదరాబాద్ చేయకున్నారు.

తిరిగి ఈ ఫ్యాక్టరీ విషయంలో ఏదో కుతంత్రం జరుగుతున్నదనే వార్తలు వెలువడ్డాయి. జెక్ నిపుణులను తొలగించి, బ్రిటిష్ నిపుణులకు కాంట్రాక్టు ఇస్తారనీ, కడిందిన రూపంలో మాత్రమే ఈ ఫ్యాక్టరీ మనకు దక్కుతుందనీ అనుమానాలు వ్యక్తమైనాయి.

ఈ అనుమానాలు నిరాధారాలనీ, 'ముఖ్యమంత్రికి సమస్కరం కలిగినా పాత్రికేయులకు మాత్రం ఈ విషయంలో సమస్కరం కలగటంలేదనీ, శ్రీ సుబ్రహ్మణ్యం ఢిల్లీలో క్లారిటీ అనవసరమ్మగాక.

ఇది అంత తేలికగా తోసివేయవలసిన అంశం కాదు.

ప్రధానమంత్రి వద్దనుండి ఒక మాట వెలువడ్డ తర్వాత ఇక దానికి తిరుగుండదని ప్రజలు అనుకోవటం సహజం కాని ఆ తర్వాత కూడా, మంత్రులు, నిపుణులు, పరిశీలకులు ఏకోభావంలో ఆ నిర్ణయాన్ని తిరగదోడటానికి, కుళ్ళించటానికి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారనటానికి కిది నిదర్శనం. అనుక్షణమూ ఆంధ్ర ప్రజలు, ప్రభుత్వం జాగరూకతతో ఉండబట్టే, ఇప్పుడు శ్రీ సుబ్రహ్మణ్యం ఈ ప్రకటన చేయవలసి వచ్చిందితప్ప మరొకటి కాదు.

అసమానాలు నిరాధారాలనటం కంటే, అనుమానాలు నిజాలు కాకుండా ప్రజల జాగరూకత, కాపాడిందనటమే సరియైనది.

ఇంత జరిగిన తర్వాత ఇక రాబోయే సంద్రపురం వ్యవహారంలో ఏ క్షణం అవాంతరం రాదని ఆశించడానికి వీలు లేదు. ప్రస్తుతం జోస్లావేకియా వెళ్ళిన భారత ప్రతినిధిబృందం తిరిగి వచ్చిన తర్వాతనే జెక్ నిపుణులతో అధికార పూర్వక ఒప్పందం జరుగుతుందని శ్రీ సుబ్రహ్మణ్యం అంటున్నారు. ప్రాజెక్టు స్థలంవద్ద పనిమాత్రం చురుకుగానే సాగుతున్నదని తెలుస్తున్నది.

ఈ ప్రాజెక్టు పూర్తయి, ఫలితాలు లభించేవరకూ - ఆతర్వాతికూడా ఆంధ్ర ప్రజలు అనుక్షణమూ ఈ వ్యవహారం ఒకకంట కనిపెడుతూనే ఉండాలను. నిరంతర జాగరూకత, స్వాతంత్ర్యానికి ప్రజలు చెల్లించవలసిన మూల్యం అని ఒక సామెత ఉంది. ఇది ఆంధ్ర ప్రజలపట్ల అక్షరసత్యం.

మద్రాసుకు మంచినీరు

కృష్ణా, గోదావరి నదీజలాల వివాదం ఆంధ్రులకు అత్యంత బాధాకరంగా తయారైన మరొక సమస్య. కేంద్ర మంత్రులు మహమ్మద్ ఇబ్రహీం, అలగేశన్‌లు మద్రాసు మంత్రులతో ఈ చర్చలు ముగించారు.

ఆచర్చలపై వెలువడినవార్తలు మరింత ఆందోళనకరంగా ఉన్నవి.

శ్రీశైలం, పోలంపాడు ప్రాజెక్టుల ధనిష్ఠత్తేమిటి అని విశేషం లడిగిన నూటప్రశ్నకు కేంద్ర మంత్రులు హైదరాబాద్‌లో మౌనం పాటించారు. ఆ మౌనమే అనేక అనుమానాలకు తోవ తీస్తున్నది.

మద్రాసు మంత్రులతో జరిగిన చర్చల సారాంశం, కేంద్రమంత్రులు, మద్రాసుకు మంచినీటి సప్లయికి గాను కృష్ణానదీ జలాలను తరలించాలనే నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

"మంచినీటి అవసరాలకు అన్నిటికంటె ప్రాధాన్యం ఇవ్వాలని అంగీకరించడమైంది" అని కేంద్రమంత్రి అలగేశన్ పత్రికలవారితో అన్నారు.

మద్రాసుకు మంచినీరు అనే సమస్య పైకి కనిపించేటంత తేలికైనది కాదు. వచ్చే ఏండ్లలో మద్రాసు జనాభా 50 లక్షలౌతుందని, వారికి రోజుకు 350 మిలియన్ గాలన్ల మంచినీరు కావాలని అంచనా. ఇదికాక సరఫరాయిట్టు పశ్చిమ గల పరిశ్రమలకు, తదితర అవసరాలకూ కలిపి, రోజుకు 270 మిలియన్ గాలన్లు అవసరమట.

అయితే వాడు అంతటితో ఆగటం లేదు. మంచిరీటికెనప్పటికీ, కృష్ణానది నుండి మద్రాసువరకు కాలవ తవ్వాలి గనుక, ఆ తవ్వకాన్ని మద్రాసులోని చెంగల్పట్టు, ఉత్తర ఆర్కాటుజిల్లాలలో వ్యవసాయానికి కూడా ఉపయోగపడే విధంగా చేస్తే ఖర్చులు తగ్గుతాయని మరొక అడుగు సాగుతున్నాడు. ఆ కాలవను కూడా సాగర్జునసాగర్ నుండికాక, శ్రీశైలంనుండి తవ్వితే దారిలో రాయలసీమ అవసరాలుకూడా తీర్చుకుంటూ ఆ నీరు మద్రాసుకు ప్రవహిస్తుందని సలహా ఇస్తున్నాడు. యీ కాలవ ఖర్చును మద్రాసు, ఆంధ్ర ప్రభుత్వాలు చెరిసగం పంచుకోవచ్చునని ఒక ఉపాయం కూడా చెబుతున్నాడు.

నూరి మైలంత పందిస్తే, దబ్బనమై తేలుటం అనే మాటకు మద్రాసు మంత్రుల వైఖరి తార్కాణంగాఉంది.

నదీ జలాల పంపకంపై మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు ఒక వైపున పేచీలు పెడుతూనే ఉన్నాయి. ఏదీ ఏమైనా శ్రీశైలం ప్రాజెక్టుకు తా మంగీకరించబోమని మైసూరు మంత్రులు పదే పదే ప్రకటనలు చేస్తున్నారు. 1951 ఒప్పందం ప్రకారం ఆంధ్రకు రావలసిన వాటా చాలా హెచ్చుగా ఉన్నదనీ అందులో బాదాత్మ్య గమనూ త్రమే న్యాయంగా ఆంధ్రకు లభిస్తుందని అడ్డంకులు కల్పిస్తున్నారు.

నదీ ప్రవాహం మొదట్లో మైసూరు అడ్డుకొనగా, ప్రవాహం చివరనుండి 'మాకు మంచినీళ్ళు ముందిక్కండి' అని మద్రాసు మంత్రులు అంటున్నారు. తల ఒకటి, తోక ఒకటి తీసుకుంటే, ఇక ఆంధ్రకు మిగిలేది మొండెం మాత్రమే గదా!

ఉభయులూ కలిసి ఆంధ్ర ప్రజలకు తీరని అన్యాయం తలపెడుతున్నారు.

గుల్జారీలాల్ నందా నియమించడంతో పాటు మద్రాసు రాష్ట్రాన్ని కూడా ఈ వివాదంలో భాగస్వామిగా కేంద్ర చేర్చుకోవడం వల్లనే ఈ అనర్థమంతా ఏర్పడ్డది.

మద్రాసు పాలకులు మంచినీళ్ళ పట్టని ఎకరా అనరు. ఆంధ్రుల ప్రయోజనాలు పెరవేరిన పిమ్మట నదీ జలాలలో అవసరాగా నీరు మిగిలితే వాటిని మద్రాసుకుతరలించడానికిఅభ్యంతరమూ ఉండవక్కర లేదు.

కాని మైసూరు, మహా రాష్ట్రాలు ఒక వైపున, ఆంధ్ర ప్రాజెక్టులకు విఘాతం తలపెడుతుండ గాపరిగ్గా అదేసమయంలో 'మాకు మంచినీళ్లు, మా పొలాలకు నీరూ'-అనే వివాదాన్ని మద్రాసు లేవదీయటమే అభ్యంతరకరం. "ఇప్పటికే వ్యవసాయానికి నిరు అనేమాటనువదలి, మంచి టీతో మీరు సరిపుచ్చుకోండని కేంద్ర మంత్రులు మద్రాసుకు సలహా ఇచినట్లు తెలుస్తున్నది. గోదావరీ జలాలను కృష్ణలోకి మళ్ళించే పథకం అమలు జరిగినాడు, చెంగల్పట్టు, ఆర్కాటుజిల్లాల వ్యవసాయం విషయం ఆలోచించవద్దువని హామీ ఇచ్చారట.

శ్రీ శైలం, పోలంపాడు, సాగార్జున సాగర్ ప్రాజెక్టు పూర్తి స్వరూపం పూర్తి అయితేగాని ఇతర విషయాలను ఆలోచించే లేదని ఆంధ్ర ప్రజలు స్పష్టం చేయవలసి ఉంటుంది. అటు మైసూరు, ఇటు మద్రాసు రెండూ కలిసి, మధ్య మనకుమన్నా దుష్టప్రయత్నాన్ని తీవ్రంగా నిరోధించటం అవసరం.

కొలంబో సూచనలపట్ల చైనా అనిశ్చితవైఖరి

మనదేశంపైదాడి చేసి, ఈఆక్రమణదశ పరిస్థితి కలవనకు కారణమైన చైనా ప్రభుత్వ నాయకుల వైఖరిలో వాంఛనీయమైన మార్పు ఈ నాటికీ రాకపోవటం విచారకరం.

కొలంబో రాజ్యాలు కూడించిన ప్రతిపాదనలను విపరణలతో పూర్తి భారత ప్రభుత్వం పూర్తిగా ఆమోదించింది.

చైనా ప్రభుత్వంమాత్రం అలాకాక, మినహాయింపులు వ్యక్తంచేస్తున్నది ఈ ధోరణి విస్మరించి, కొలంబో ప్రతిపాదనలకు పూర్తిగా ఆమోదించవలసిందిగా, తటస్థ రాజ్యాల నాయకులు చైనాకు విజ్ఞప్తులు చేస్తున్నారు.

ఆ కృషిలోనే, కొలంబో డియాగ అధిపతి పీహానాక్ ప్రస్తుతం చైనా నాయకులతో చర్చలు జరుపుతున్నారు.

చైనా అధ్యక్షుడు, శ్రీ మావో జే, ప్రధానమంత్రి చౌ ఎన్ లైలు కొలంబో రాజ్యాలక్ష్యాన్ని వివరిస్తూ ఇటీవల ప్రకటనలు చేశారు. కొలంబో రాజ్యాల వారు తమ కృషిని కొనసాగిస్తూనే ఉండాలనే వాంఛను కూడా వ్యక్తం చేశారు.

కాని, కొలంబో రాజ్యాలవారు కోరుతున్నట్లు వారి ప్రతిపాదనలను పూర్తిగా ఆమోదిస్తున్నట్లు మాత్రం ఏమీ ప్రకటించలేదు.

చైనా నాయకు లిట్టి గందరగోళం కలిగించే వైఖరిని ప్రదర్శించడంవల్ల భారత చైనా సరిహద్దు వివాదం రాజుకూనే ఉంటుంది. ఉద్రిక్తత కొనసాగుతూనే ఉంటుంది మన దేశంలో అభివృద్ధి నిరోధక శక్తులు బలపడేందుకు ఎలా కలుగుతూనే ఉంటుంది తనపట్ల సద్భావం కలవారిపైతం విసిగించి, వారి ఓర్పును పరీక్షకు పెట్టటం వలన చైనాకు మాత్రం ఒగిదేముంది?

జాతీయ సమితి తీర్మానం

మనకనే భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి ఇటీవల సమావేశమై కొలంబో ప్రతిపాదనలను చైనా మొత్తంగా అంగీకరించదలచినదీ, అంటూ ఎక్కి జాప్యమూ కూడదని తెలియజేసింది. తీర్మానంలో ఇలాఉంది:

"కొలంబో ప్రతిపాదనలపట్ల 'శ్రీకూలీల సుముఖతను' 'సాధారణ అంగీకారాన్ని' బహిరంగంగానే వ్యక్తంచేసిన చైనా ప్రభుత్వం, ఇప్పుడు కొన్ని మినహాయింపులు ఎందుకు వ్యక్తంచేస్తున్నదో బోధపడకుండా ఉంది. ఈ వైఖరి సహజంగానే ఆందోళనను, ఆశాభంగాన్ని కలిగిస్తున్నది ఈ వైఖరి కలవ శాంతియాచనలు వాయిదా పడుతున్నాయి వివాదం సత్వరమే పరిష్కారం కాకపోవచ్చునని భారత చైనాలమధ్య వెంటనే చర్చలు ప్రారంభం కావటమే కాక, ఆ చర్చలు దీర్ఘంగా కొనసాగి సత్వర పరిష్కారం కుదరకపోవటంకూడా అవసరం. భారతదేశ గౌరవానికి, బాండుంగ్ సభ దక్పథానికి అనుగుణంగా ఈ పరిష్కారం ఉండాలి"

జాతీయసమితి ఆ మౌలికమైన తీర్మానం, గౌరవప్రదమైన రాజీపట్ల భారతదేశంలోని అభ్యుదయ శక్తుల ఆకాంక్షను వ్యక్తం చేస్తున్నది.

చైనా నాయకులు ఈ ఆకాంక్షను గుర్తించటంలేదు. గౌరవప్రదమైన రాజీకి ప్రధాని నెహ్రూవ్యక్తం చేస్తున్న సంసిద్ధతను గమనించడంలేదు. ఒకవేళ భారత చైనాలమధ్య ముగా ముఖి చర్చలు విఫలమైతే ఈ వివాదాన్ని అంతర్జాతీయ న్యాయస్థానానికిగాని, విచారించటానికి కూడా సంసిద్ధతను వ్యక్తిపరచేసిన ప్రధాని నెహ్రూ వెఖరిగల పాదుస్వరతను అర్థం చేసుకోవటంలేదు

ప్రపంచ శాంతి, శాంతియుత సహజీవనం, తటస్థ రాజ్యాల పాత్ర ప్రధాని నెహ్రూ నాయకత్వాన భారత ప్రభుత్వం అవలంబిస్తున్న తటస్థ విధానం - ఈ కీలక సమస్యలపై చైనా నాయకుల పొరపాటు అవగాహనే, వారి దుందుడుకు చర్యలకు కారణం. కొలంబో ప్రతిపాదనలపట్ల వారు ప్రదర్శిస్తున్న జాగుకు కారణాలపై పద్దతులు సమర్పించటానికి కూడా ఇదే కారణం

సోవియట్ ప్రభుత్వ పత్రిక ఇజ్వెస్తియా ఇటీవలే చేశాన్నట్లు భారత ప్రభుత్వ తటస్థ విధానం - ఈ కీలక సమస్యలపై చైనా నాయకుల పొరపాటు అవగాహనే, వారి దుందుడుకు చర్యలకు కారణం. కొలంబో ప్రతిపాదనలపట్ల వారు ప్రదర్శిస్తున్న జాగుకు కారణాలపై పద్దతులు సమర్పించటానికి కూడా ఇదే కారణం

సోవియట్ ప్రభుత్వ పత్రిక ఇజ్వెస్తియా

దిపడ్డ. దేశమంతా చైనా దురాక్రమణను ఒక్కుమ్మడిగా ప్రతిఘటించటానికి ఉత్తేజితమైంది.

డిసెంబరులో ఆంధ్రలో పంటలు విపరీతంగా నష్టపడ్డాయి ఎకరానికి 20 బస్తాలు పండే పొలాల్లో పదిబస్తాలు, కొన్ని సందర్భాలలో కేవలం అయిదు బస్తాలు మాత్రమే పండిన ఉదంతాలున్నాయి.

రైతాంగానికిచ్చే రుణాలపై ప్రభుత్వం ఆంక్షలు విధించటంతో, ధాన్యం అమ్ముకుందామన్న ముందుకు రాకపోవటం గోలు నిలిచిపోయింది. బంగారు కంట్రోలు చట్టం ఫలితంగా అంతవరకూ నగలను తాకట్టుపెట్టి అప్పులు తెచ్చుకొనే రైతాంగానికి ఆ వీలూ లేకుండా పోయింది.

బంగారం కంట్రోలు చట్టాన్ని ప్రభుత్వం ఆమోదించటం ఫలితంగా వేల సంఖ్యలో స్వర్ణకారులు నిరుద్యోగులవుతున్నారు. ఆలిబాధ పడలేక స్వర్ణకారులు ఆత్మహత్యలు చేసుకుంటున్న ఉదంతాలు వింటున్నాము.

మొత్తం దేశ స్వాతంత్ర్యమే ప్రమాదానికి గురైనప్పుడు ఇలాంటి ఇబ్బందులు తప్పవు అని మంత్రులు అనవచ్చు. అంటున్నారు కూడా!

కాని ప్రజలు అడిగే ప్రశ్న ఒకటి ఉంది.

అత్యవసర పరిస్థితి ఫలితంగా ఆర్థిక భారం ప్రజలపై పడకుండా జాగ్రత్త వహించవలసిన భాధ్యత ప్రభుత్వంపై లేదా అనేదే ప్రశ్న.

ఆప్రశ్నకు ఏసమాధానమూ రావటం లేదు. సమాధానం రాకపోగా తన సంవత్సరం, కేంద్రంలోనూ రాష్ట్రాలలోనూ ప్రవేశపెట్టబడే బడ్జెట్‌లలో, పన్నుల భారం మరింతగా పెంచే యోచన లున్నట్లు వార్తలు వింటున్నాం.

ఆదాయం పన్నుకు, లాభాలపన్నుకు ప్రభుత్వం పెంచవచ్చునని, దాంతో పాటు, రైలుటిక్కెట్ల ఛార్జీలను కూడా పెంచవచ్చునని వింటున్నాం.

ధనికవర్గాలపై పన్నులు విధించవలసిందే. నిజానికి ఆ పన్నులను ఇంకా పెంచాలికూడా. ఏమంటే, ధనికవర్గాలు ఆర్జిస్తున్న లాభాలకు, ప్రభుత్వానికి వారు చెల్లిస్తున్న పన్నులకూ ఏ సంబంధమూ లేదు.

దాంతోపాటు సమాజవ్యయం పేరుతో, ప్రజలపై కూడా భారం పెంచేవిధంగా ప్రభుత్వం పన్నులు విధించడం మాత్రం సరికాదు.

పరిహార్దులలో పోరాటం ఏకీభవగక, ఉద్రిక్త తిమాత్రం కొనసాగుతున్న కొద్దీ సహజంగానే, రాజకీయ సమస్యలంటే ఆర్థిక సమస్యలు ఎక్కువ ప్రాధాన్యం వహిస్తాయి ఈ సమస్యలను అలక్ష్యం చేయటంద్వారానో, లేక బుగాకటికీ పద్దతులలో ప్రజలపైభారం పెంచుతూపోవటం ద్వారానో, ప్రభుత్వం, ప్రజలచే అత్యవసర పరిస్థితి తీవ్రతను గుర్తించేటట్లుచేయలేదు.

కేంద్ర ప్రణాళికా మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ఇటీవల ప్రకటించినట్లు, ప్రణాళికను, ప్రజలకు క్షేమకరమైనవిధంగా మరింత తీవ్రంగా అమలు జరుపుట ద్వారానే, ప్రజల ఇబ్బందులపట్ల సానుభూతి పూర్వక దృక్పథాన్ని ప్రదర్శించుట ద్వారానే, అత్యవసరపరిస్థితిపట్ల నిజమైన గుర్తింపును ప్రభుత్వం కలిగించగలదు

శ్రీకాకుళంలో అధికార కాంగ్రెసు అభ్యర్థి ఓటమి

జిల్లా పరిషత్తు అధ్యక్షుడుగా ఇండిపెండెంట్ ఎన్నిక

శ్రీకాకుళం, ఫిబ్రవరి 15

శ్రీకాకుళంజిల్లా పరిషత్తు అధ్యక్ష స్థానానికి నిన్న జరిగినఎన్నికలలోఅధికార కాంగ్రెసు అభ్యర్థి శ్రీ టి. పాపారావు గారు ఒక్క ఓటు తేడాతో ఓడిపోయారు. ఆయనతో పోటీచేసిన ఇండిపెండెంటు అభ్యర్థి, ప్రస్తుతం జిల్లాపరిషత్తు ఉపాధ్యక్షుడు శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు గారు ఎన్నికయ్యారు.

శ్రీ కృష్ణమూర్తినాయుడుగారికి 28 వోట్లు, అధికార కాంగ్రెసు అభ్యర్థి శ్రీ టి. పాపారావుగారికి 27 వోట్లు వచ్చాయి.

నిన్న శ్రీకాకుళానికు వచ్చిన ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బ్రహ్మయ్య గారు శ్రీ టి. పాపారావు గారిని కాంగ్రెసుఅభ్యర్థిగా నిర్ణయించారు.

ప్రస్తుతం అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ కృష్ణమూర్తినాయుడు గారినిస్వతంత్ర పార్టీ పక్షంగించింది.

సమావేశానికి జిల్లాకలెక్టర్ శ్రీ సయ్యద్ నూర్ హాసేన్ జాఫరీ గారు అధ్యక్షత వహించారు. ఇటీవల మరణించిన మాజీ అధ్యక్షులు శ్రీ చెండి కూర్మన్న గారి చిత్రపటాన్ని ఆయన పరిషత్కార్యాలయంలో ఆవిష్కరించారు.

నెల్లూరులో ధాన్యంధరల సంక్షోభం

నెల్లూరు, ఫిబ్రవరి 15

నెల్లూరులో ధాన్యం ధరల్లో సంక్షోభం ఏర్పడుతున్నది. వందలాది రైతుల పరిస్థితి దుర్భరంగా తయారవుతున్నది.

జిల్లాలో అత్యవసర పరిస్థితి ప్రకటించటంవల్ల మిల్లు యజమానులు కొని నిల్వ చేసుకోవడానికి ముందు ఏమి జరుగుతుందోనని ధాన్యం కొని నిల్వ పోయడానికి జంకుతున్నారు.

వీరిలా కొని నిల్వ పోయకపోవడానికి బాంకులుకూడా కొంత కారణభూతమవుతున్నాయి. తన సంవత్సరం లోఆర్థికపరమైన బాంకు ధాన్యం నిల్వలను బాగా ఉంచుకుని అప్పు ఇవ్వరాదని నిర్ణయించింది. కారణం గత సంవత్సరం ఇచ్చిన 12 లక్షల రూపాయలు తిరిగి రాకపోవటమే. రిజర్వుబాంకు మూడవ ఇవ్వటంవల్ల ఆంధ్ర బ్యాంకుకూడా గిడ్డంగుల హామీతో అప్పు ఇవ్వడానికి తన నిస్సహాయతను వ్యక్తంచేసింది. 2 లోట్ల రూపాయల అప్పు అవసరమైనా 10 లక్షలు మాత్రం ఇవ్వడానికి ఆంధ్ర బ్యాంకు అంగీకరించింది. ఇది సముద్రంలో నీటి బొట్టులా రైతుల అవసరాలకు ఏకకంగాను చాలదు

మద్రాసు రాష్ట్రానికి ఇదివరకు వెలువడినమొదటి ఎస్టిమేట్లలో కాని ఈ సంవత్సరం మద్రాసులో బియ్యానికి డిమాండ్ తగ్గిపోయింది

ప్రభుత్వం ఒక 20,00 టన్నులు కొన్నా అవి ఈ సమస్యను పరిష్కరానికి పెద్దగా దోహదం చేయలేదు

ప్రభుత్వం మొత్తంలోకనుక పుట్టివరకు 313 820 నిర్ణయిస్తే మిల్లుల్లో 305 రూపాయలు లయితే రైతులను ఫ్యాక్టరీకి తోలమంటున్నారు.

ఈ పరిస్థితులలో ప్రభుత్వం మినహా ఎవరూ ఈ పరిస్థితిని బాగుచేయలేరు.

ఆచార్యరంగా ప్రకటన

స్వతంత్రపార్టీ అధ్యక్షులు ఆచార్యరంగా ఒక ప్రకటనచేస్తూ వెల్లూరు, కృష్ణా, గోదావరి జిల్లాలలో ధాన్యం ధరలు పడిపోవటంవల్ల రైతులు ఇబ్బందిపాలవుతున్నారని, అందువల్ల వెంటనే ప్రభుత్వం వారినిఆదుకోవాలనికోరారు.

"ఒక వైపున కేంద్ర ఆహార మంత్రి, ప్లానింగు కమిషన్, రైతులు పండించే ధాన్యానికి న్యాయమైన ధరలు లభించేస్థాయిని చెప్పకుండగా గతఆరుసంవత్సరాలలో ఎన్నడూ లేనంత హీనంగా ఈ సంవత్సరము ధరలు ఎందుకు పడిపోయినవో అర్థంకావటంలేదు" అని ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

ఒకవైపున ఈ సంవత్సరము ధాన్యం ధర తగ్గిపోయి మరోవైపు ఉత్పత్తి దేబ్బతిని ఉండగా అధికారస్థులు వరూపు చేయటం ఘోరం అని ఆయన చేర్కొన్నారు.

లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉప ఎన్నికలు

హైదరాబాద్, ఫిబ్రవరి 15

శ్రీయుత పర్వతరాజు, చెండి కూర్మన్నగార్లమృతి మూలంగా లెజిస్లేటివ్ కౌన్సిల్‌లోఖాళీలయిన పూడ్చడానికి వచ్చే నెలలో తిరిగి ఎన్నికలు జరుగవలసి తెలుస్తున్నది

శ్రీకూ ఇటీవలనే చేశాన్నట్లు భారత ప్రభుత్వ తటస్థ విధానం ఏతి ఎన్నో ఒడుదుడుకులు నెదుర్కొన్నది నెహ్రూదాడి మూలంగా ఏర్పడిన తాజా ప్రమాదాన్నికూడా తట్టుకుని నిలదొక్కుకున్నది

ఈ సత్యాన్ని గుర్తించ నిరాకరించటమే చైనా నాయకుల వైపరీత్యానికి మూల కారణం.

"నిర్బంధంగా రక్షణనిధి వసూళ్లు కూడదు"

ముఖ్యమంత్రులకు ప్రధాని నెహ్రూ లేఖలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16

జాతీయ రక్షణనిధికి ఎవ్వరినుండీ నిర్బంధంగాగాని, వొత్తిడి చేసిగాని విరాళాలను వసూలుచేయరాదని గట్టిగా తెలుపుతూ ప్రధాని నెహ్రూ ముఖ్యమంత్రులందరికి లేఖలు వ్రాసినట్లు హిందూ పత్రిక ఢిల్లీ ప్రత్యేక విలేకరి తెలుపుతున్నాడు.

జాతీయ రక్షణ నిధికోసం కొన్ని రాష్ట్రాల్లో నిర్బంధంగా బలవంతం పెట్టి విరాళాలు వసూలు చేసినట్లు తనకు చేరిన ఫిర్యాదులను కొన్నింటిని ముఖ్యమంత్రులకు తాను వ్రాసిన లేఖల్లో శ్రీ నెహ్రూ ఉదహరించినట్లు కూడా తెలుస్తోంది.

స్వచ్ఛందంగా కాక, నిర్బంధంచేసి రక్షణ నిధికి విరాళాలను వసూలు చేసిన ఒకటి రెండు ఘటనలను తెలుపుతూ ప్రజా సోషలిస్టు నాయకుడు శ్రీ అశోక్ మెహతా కూడా ప్రధాన మంత్రికి లేఖ వ్రాసినట్లు తెలుస్తోంది

రక్షణనిధికి అన్ని వర్గాల ప్రజలూ తమంత తాముగానే బ్రహ్మాండమైన ఉత్సాహంతో తమ శక్తికొలదీ విరాళాలు యివ్వడానికి ముందుకు వచ్చారు. అయితే అది ఉత్సాహంతో కొంతమంది అధికారులూ, అనధికార సంస్థలకు సంబంధించిన కొంతమంది నాయకులు నిర్బంధంగాకూడా విరాళాలను వసూలు చేయడానికి సిద్ధపడిన ఘటనలున్నాయన్నారు. ఈ నిర్బంధ విధానం మూలంగా స్వేచ్ఛగా ఉత్సాహంగా వస్తున్నవిరాళాలపై కొంత దుష్ప్రభావం కలుగుతున్నదని తెలుపవచ్చు

జాతీయ రక్షణనిధి వసూళ్లకు ఒకే ఒక సంస్థ - జాతీయ రక్షణనిధి గలదనీ, వివిధ అధికార, అనధికార సంస్థలు వసూలుచేసే విరాళాలన్నీ అదే నిధికి చేరాలనీ స్పష్టంచేస్తూ యిటీవల అన్ని రాష్ట్రాలకు ఒక సర్క్యులర్ జారీచేయబడింది.

రైతులకు అదినంగా అప్పులు

ఇవ్వడానికి కృషిచేయగలమని బ్రహ్మానందరెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 16

భూమి తనఖా బ్యాంకులు రైతులకు మరింతగా అప్పులివ్వడానికి వీలుగా దానికి అవసరమైన 2 కోట్ల బుూన్ని స్టేట్ బాంక్ నుండి పొందటానికి రాష్ట్రప్రభుత్వం స్టేట్ బ్యాంక్ కుహామీ ఇవ్వటానికి సన్నాహక్తులా ప్రయత్నిస్తుందని ఆర్థికమంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు.

భూమి తనఖా బ్యాంకుల మహాసభలో మంత్రిమాట్లాడుతూ, రైతులకు అప్పులిచే విషయంలో చాలాజాగ్రత్తగా పరిశీలించాలని, అభివృద్ధి దృష్టికి ఉపయోగపడేపనికే ఈ బ్యాంకులు అప్పులివ్వాలని మంత్రి అన్నారు. ఇచ్చిన అప్పు తిరిగి రాబట్టుకోవడానికిఅవకాశంఉన్నప్పుడే అసలు అప్పులివ్వాలి అన్నారు,

మంత్రి తన ప్రసంగంలో ఇంకా యిలా అన్నారు.

కౌలుపట్టాదారులకు రైతులకు25రూపాయలు రూపాయలకన్న ప్రభుత్వం కాయిదాల మీద తీసుకుని మరలుమీద రైతులకు అప్పులిస్తుంది ఇందుకు 1 కోటి 25 లక్షల ఖర్చుతో ఒక పథకాన్ని తయారు చేసింది. రైతులకు అప్పులివ్వడానికి అనుసరించే పద్దతిని మార్చవలసిన అవసరం ఉన్నది. అప్పు ఇవ్వటంలో జాప్యం జరగటంవల్ల దానికి ప్రయోజనంలేకుండా పోతున్నది. అటువంటప్పుడు అసలు ఇవ్వకుండా ఉండటమే మంచిది

అఖిలభారత లాండు మార్టిగేజ్ బ్యాంక్ అధ్యక్షులు శ్రీ బి. వెంకట్రామయ్యగారు మాట్లాడుతూ, వ్యవసాయ ఆర్థిక కార్పొరేషన్‌బిల్లు వెంటనే పూర్తిచేయాలి అన్నారు.

శాంతియుతంగా సరిహద్దుతగాదా పరిష్కారం

శ్రీ శాస్త్రి ప్రకటన

అలహాబాద్, ఫిబ్రవరి 15

చైనాతో తమకుగల సరిహద్దు తగాదాను సంప్రతింపులద్వారా శాంతియుతంగా పరిష్కరించుకోవాలని భారతదేశం కోరుతున్నదనీ, అయితే అది తన ఆత్మగౌరవానికి ప్రతిష్టకుభంగంకలుగని విధంగా జరగాలని పేర్కొన్నారు దేశ వ్యవహారాలమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి అన్నారు.

ఇందుకు చైనా అంగీకరించని పక్షములో దానిఫలితాలకు తమం పంపిన్నే మని శ్రీ శాస్త్రి ఉద్ఘాటించారు.

ఆర్. టి. సి. సిబ్బంది ఇళ్ళఅద్దె సమస్య

ఇంకా న్యాయాధికారి తీర్పుకు పంపనందుకు విరసన

హైదరాబాద్, ఫిబ్రవరి 14

ఆర్.టి.సి ఇండ్లకు అద్దెపెంచుకూ చేసిన నిర్ణయాన్ని కార్పొరేషన్ అధికారులు ఇంకా న్యాయాధికారి తీర్పుకు పంపకుండా చేస్తున్న జాప్యాన్ని విమర్శిస్తూ హైదరాబాద్ జిల్లాలో ఆర్. టి. సి. పనివారల సభ ఒకతీర్మానం చేసింది.

ఆర్. టి. సి. ఉద్యోగులకు ఇండ్ల అద్దె ఎలవెన్సుక్రింద 20 రూపాయలే యిస్తూ, ఆర్. టి. సి. క్వార్టర్లలో ఉంటున్న వారిదగ్గర నెలకు 80 రూపాయలు అద్దెవసూలు చేయడానికి కార్పొరేషన్ గత సంవత్సరము నిర్ణయించింది. తదనుగుణంగా 1959 నుండి రావలసిన బాకీలనుకూడా వసూలు చేయడానికి పూనుకుంటున్నారు. దీనివల్ల ఆర్. టి. సి. ఉద్యోగులు అసహనానికి గురి అవుతున్నారు. అలా పెంచటం అన్యాయమని 1962 డిశంబరులో న్యాయాధికారి తీర్పుకు పంపాలని యూనియన్ ప్రయత్నాన్ని కోరింది. కాని ఇంతవరకు ఏ నిర్ణయం జరగలేదు.

ఈ జాప్యాన్ని ఆసరాగా తీసుకొని, ఏ. యన్. టి. యు సి వారు ఉద్యోగులలో చీలికలు తేవడానికి ప్రయత్నిస్తున్నారు.

జాతిప్రయోజనాలనృష్ట్యా 1963 నవంబరు 6వ తేదీన జరిగిన పారిశ్రామిక శాంతి తీర్మానానికి ఎ ఐ. టి. యు సి కట్టుబడి ఉంటున్నది. ప్రతి వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవడానికి కృషిచేస్తున్నది. అటువంటప్పుడు ఇలా అవసరమైనప్పుడు ఉద్యోగులలో అసంతృప్తి పెరగడానికి దోహదం చేయవద్దని ప్రభుత్వాన్ని వారా తీర్మానంలో కోరారు.

యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ పి. ఎస్. అబ్రహాం ఈ సభకు అధ్యక్షత వహించారు.

నగల ఎగుమతి

(1 వ పేజీ తరువాయి)

తీసుకోవాలన్నదని ఆశించి బడ్డారు.

బంగారం వాణిజ్యం, పరిశ్రమలకు చెందిన ప్రతినిధులు వేసిన విజ్ఞప్తులను, కంట్రోలు బోర్డు కొద్ది రోజుల్లో ఫ్రీపరిచ

సోషలిజానికి శాంతియుత పరివర్తన

జెకోస్లావేకియాలో 1948 ఫిబ్రవరి ఘటనల ప్రాముఖ్యం

పోలెండ్, జెకోస్లావేకియా, హంగరీ, బల్గేరియా, రుమేనియాల ప్రజలు తమ అభివృద్ధి క్రమంలో ఉన్నత సామాజిక నిర్మాణంగా సోషలిజాన్ని స్వీకరించారు. కాని, సోవియట్ యూనియను ఒత్తిడియూలంగానూ, ఆ యా దేశాలలోని కమ్యూనిస్టు పార్టీల తుత్రల మూలంగానూ మాత్రమే అది జరిగినట్లు పెట్టుబడిదారీవిధానాన్ని సమర్థించే వారంతా ప్రచారం చేస్తుంటారు. అమెరికన్ రాజకీయవేత్త జార్జి కెన్నాన్ 1960 జనవరి నెల "ఫారిన్ ఎఫెయిర్స్" (విదేశీవ్యవహారాలు) సంచికలో వ్రాసింది అదే. 1961 నవంబరులో "ఇన్వెస్టిగేటర్" పత్రికకు అధ్యక్షుడు కెన్నెడీ యిచ్చిన ఇంటర్వ్యూలోకూడ ఆయన అదే అన్నాడు.

దీనికి ఉదాహరణగా 1948 లో జెకోస్లావేకియాలో జరిగిన ఘటనలను ఉదహరించడం పరిపాటి. ఏమంటే అక్కడ ఘటనలన్నీ చాలచిత్రంగా పరిణామం పొందాయి. దేశంలోని విప్లవ వ్యతిరేకులమీద ప్రజానీకం సాగించిన పోరాటం కొద్దిరోజులలోనే తేలిపోయి విజయవంతమయింది. పైన పేర్కొన్న పాశ్చాత్య ప్రముఖులు ఈ ఘటనలను 'కమ్యూనిస్టుల తిరుగుబాటు'గా పేర్కొంటూంటాయి.

ఫిబ్రవరి ఘటనల అంతర్యం

ఫిబ్రవరి ఘటనల అంతర్యం గత 15 వేళ్ళలోనూ చాలా స్పష్టంగా బయటపడింది. ఫిబ్రవరి ఘటనల అనంతరం దేశం వదలి పారిపోయిన శాంతివేకులు ఎన్నో పుస్తకాలు వ్రాశాయి. జ్ఞాపకాలను, అనుభవాలను ప్రకటించారు. వారు ప్రజాతంత్రశక్తులుగా పేర్కొన్న అభివృద్ధి నిరోధక శక్తులు, విముక్తి పొందిన ఆదేశంలో కొనసాగుతున్న అంతస్సంఘర్షణను వెనుకకు నెట్టి, అధిక సంఖ్యాక ప్రజల అభీష్టానికి విరుద్ధంగా బూర్జువా స్వభావంగల ప్రభుత్వాన్ని నిర్మించదలచారని ఆ రాతలనుబట్టి గ్రహించగలం. ఉదాహరణకు మాజీ జెకోస్లావేకియా రాజకీయవేత్త జె. కోర్బెల్ 1959లో "జెకోస్లావేకియాలో కమ్యూనిస్టుల విద్రోహం" అని పుస్తకం వ్రాశాడు. గోట్వాల్డు ప్రభుత్వాన్ని కూలదోయాలనే పుద్దేశంతో 12 మంది మంత్రులు రాజీనామాల నిచ్చారనీ, ఆ విధంగా ఆ నాడు జరగవలసి వున్న ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీని బాగా జరిపాక పరదగలమను కొన్నారని ఆ పుస్తకాన్ని బట్టి గ్రహించవచ్చును.

దేశంలోని అభివృద్ధి నిరోధక శక్తులు ఆనాటి జెకోస్లావేకియా అధ్యక్షుడు క్లెమెంట్ గాట్వాల్డ్ యి. బెనెస్ సహకారంతో ఆపద్ధర్మప్రభుత్వాన్ని ఏర్పరచాదలచేరనీ, అటు తర్వాత ఏర్పడగల ప్రభుత్వంలో దేశంలోల్లా బలీయమైన కమ్యూనిస్టు పార్టీని లేకుండా చెయ్యాదలచారనీ జగద్విదితమైన విషయం.

యూరోపులోఅమెరికా అనుసరిస్తున్న దురాక్రమణ నీతికి ఆ పథకం అనుగుణంగా వుండాలని వారి ఆశయం. అతఃపూర్వం ఇటలీ, బెల్జియం, ఫ్రాన్సు లలోని ప్రభుత్వాలనుంచి కమ్యూనిస్టులను తొలగించినట్లే ఇక్కడా చెయ్యాలనుకొన్నారు. గ్రీసు, టర్కీలలో అమెరికా కోళ్ళం పెట్టుకోవడానికీ, జర్మని విషయంలో కాలుగుదాళ్ళాలా ఒకవిధానాన్ని అనుసరించే పద్ధతికి వ్యక్తి కెప్పడానికీ అనుకూలంగానే ఇదీ జరిగి వుండాలిసింది.

జెకోస్లావేకియాలోని ఈ 'విద్రోహ'కి ఎందుకు పూనుకొన్నారో చెప్పడం సులభమే. పాశ్చాత్య దేశాల్లో "ఎత్తిరుగుబాటు"గానే భావించడం అనవాయితీ. అది గానీ భావోద్రేకంగా అది పుచ్చిస్థానం పోలిసిటల్ మీద దాడికి అనువు కలిగించే ఒక మెట్టుగా వుపయోగపడుతుంది. విప్లవ వ్యతిరేక శక్తులు విజయమే పొందివుంటే తూర్పు యూరపులోని నూతన ప్రజాతంత్ర రాజ్యాలకు అది బ్రహ్మదయ కూలంగా తయారయి వుండేది.

1945 ఏప్రిల్ 80న జేకీన ట్రూమన్‌కు బర్నీల్ పంపించిన టెలిగ్రాం ఇక్కడగుర్తు చేసుకోవడం అవసరం. దానిలో ఆయన అమెరికన్ సేనలు ప్రాగ్‌నూ, జెకోస్లావేకియాలో హెచ్చుభాగాన్నీ ఆక్రమించుకోవలసిందిగా అభ్యర్థించాడు. ఆలాచేస్తే యుద్ధానంతరం జెకోస్లావేకియా పరిస్థితులలో పూర్తిమార్పు రాగలదనీ, దానితో పాటు ఇరుగు పొరుగు దేశాలమీద కూడా ఆప్రభావం వుండగలదనీ ఆయన అభిప్రాయం.

పోషలిస్టు రాజ్యాంగాన్ని నిర్మించాలనే తన అభిప్రాయాన్ని కమ్యూనిస్టు పార్టీ దాచుకోలేదు. 1947 జనవరిలో జెకోస్లావేకియా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ మీటింగులోస్టేట్‌మెంట్ గోట్వాల్డ్ ఇల్లా వుపన్యసించాడు: "సోషలిజం కిపు తీసుకుపోయే శాంతియుత పరివర్తనతో పంథాను ఎన్నుకోవడం చేపట్టాం. ఈ మార్గం చాలా కష్టతరమైనది. ఒక విధంగా కష్టతరం కూడానూ (బలప్రయోగంతో సాధించే దానికన్న) కాని, అది సరయిన పంథా. అనుకులయిన జాతీయ ప్రయోజనాల కొరకై సాగించే దైనందిన పోరాటాలలో దేశజనాభాలో అత్యధికభాగాన్ని చేరుకోవడం ఒక ముఖ్యాతి ముఖ్యమైన దశ, పోషలిజం వేపు ప్రయాణంలో ఒక ప్రధాన ఘట్టమూను." 1948 ఎన్నికల సన్నిహితం అయాయి. 1946 మే నెలలో జరిగిన ఎన్నికలలో కన్న అభివృద్ధి నిరోధక శక్తులు గట్టి పరాభవం పొందేలా వుంది పరిస్థితి. ఆపరిస్థితులలో మార్పు తీసుకురావడానికి అదే సమయమని వారు భావించారు.

ఆ తిరుగుబాటు ఓడిపోవడానికి కారణం డాక్టరు బెనెస్ ప్రదర్శించిన తటపటాయింపేనని అభివృద్ధి నిరోధక శాంతి శక్తి రచయితలు చెప్తూంటారు. అది కేవలం భ్రమ. ఫిబ్రవరి ఘటనల అనంతరం అభివృద్ధి నిరోధక రాజకీయ వేత్తలయిన జెంకిల్, స్టామెక్, లెట్రిచ్, లాస్కల్లు లాగే తనను కూడా పెట్టి వేస్తారని డాక్టరు బెనెస్ ఫిబ్రవరి ఘటనల అనంతరం గ్రహించాడు. అందుచేత కొన్ని మంత్రుల రాజీనామాలను ఆమోదించాడు. దేశంలోకెల్లా పెద్ద రాజకీయ పార్టీ అయిన కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధిగా నూతన ప్రభుత్వాన్ని నిర్మించే బాధ్యతను క్లెమెంట్ గోట్వాల్డుకు అప్పచెప్పాడు.

ఈ నూతన ప్రభుత్వం జాతీయ సంఘటన ప్రభుత్వం కూడా ఒక్కటుపాగుండు ప్రేచ్చకుండా, ఎట్టి హింసా కాండా లేకుండా అభివృద్ధి నిరోధక శక్తుల పరాజయాన్ని జెకోస్లావేకియా కార్మిక వర్గం సాధించగలిగాయి. ఈ ఐదురోజుల సంక్షోభంలో నిర్లక్ష్యత్మకమైన ఘటన ఫిబ్రవరి 22న జరిగిన కార్మిక ప్రతినిధి సంఘాల కాంగ్రెసు. ఆ నాడు ఒక గంట సేపు అసమ్మతిగా పాల్గొన్నారు. సమ్మె జరపాలని దాదాపు ఏకగ్రీవంగా ఆ కాంగ్రెసు తీర్మానించింది.

కాంగ్రెస్ చేసిన ఈ నిర్ణయానికి, ఫ్యాక్టరీల రక్షణకై ఏర్పడిన సాయుధ ప్రజా సైన్యం కల్గి, దృఢ మనస్కులైన కార్మిక వర్గపు పూర్తితో డ్రామాటువుంది. ఎట్టి రక్తపాతం లేకుండా, క్రమమైన పద్ధతి బద్ధమైన పరిణామం ద్వారా, రాజకీయ జీవితం నుండి

జెరోస్లావ్ డ్లాహా

అభివృద్ధి నిరోధకులను తొలగించారు (ఇతర యూరోపియన్ నూతన ప్రజాతంత్ర దేశాలలో కూడా ఇదే విధముగా జరిగింది. "రక్తపాత విప్లవాని బలియైనవారు" అనీ, "కమ్యూనిస్టుల హింసా కాండ" అనీ, "అంతర్యుద్ధం" అనీ బూచిని చూపి బెదరించే అవకాశం దీనితో లేకపోయింది. ఇక ఇప్పుడు వారు మరికొన్ని కొత్త పదాలు వల్లిస్తున్నారు. అవి: "మానవ వ్యక్తిత్వానికి సంకెళ్లు", "నైతిక ఆదర్శాలు కోల్పోవడం" వగైరా.

1948 ఫిబ్రవరిలోని జెకోస్లావేకియా అనుభవాన్ని – అంటే, సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 22వ కాంగ్రెసులో కృశ్చేవ్ చెప్పినట్టు, విప్లవ ప్రజాతంత్రదశ సోషలిస్టుదశకు శాంతియుతంగా పరివర్తన చెందుతుందనే విషయాన్ని – ఈ ప్రచార మేమి మార్చజాలదు.

కమ్యూనిజం వైపు పురోగతి

జెకోస్లావేకియాలోని ఫిబ్రవరి ఘటనల అనుభవానికి మరో ప్రాముఖ్యత కూడా వుంది. పారిశ్రామికంగా సాంస్కృతికంగా ఉన్నత ప్రమాణాలుగల దేశంలో, ఫిక్షను యూనిట్, అభివృద్ధి చెందిన సమృద్ధాంతర దేశాలతో పోలిన సామాజిక, వర్గ నిర్మాణంగల దేశంలో జెకోస్లావేకియాలో సోషలిజానికి ఈ పరివర్తన జరగడం ప్రముఖమైన విషయం.

1948 ఫిబ్రవరి తర్వాత ఈ పదిహేను ఏండ్లలోను, జెకోస్లావేకియా కమ్యూనిస్టు సమాజాభివృద్ధి పథంలో చాలా ముందుకు వెళ్ళింది.

శ్రామికవర్గ నియంతృత్వం యొక్క ఒక రూపమయిన నూతన ప్రజాతంత్రం (పీపుల్స్ డెమాక్రసీ) నుండి (బూర్జువా ప్రజాతంత్రాలంటే కూడా మరింత ఆకర్షణంగా) అది సర్వప్రజారాజ్యంగా రూపొందుతున్నది. ఈ సర్వప్రజా రాజ్యంలో ప్రజానీకంలోని విస్తృత భాగం ప్రభుత్వ నిర్వహణలోను, ప్రభుత్వ ఆర్థిక విధాన నిర్వాహణలోను పాల్గొంటున్నారు.

ఈ అభివృద్ధికి చిహ్నమే 1960 రాజ్యాంగం. ఈ రాజ్యాంగం కమ్యూనిజంవైపు మరింత అభివృద్ధిని సూచిస్తుంది. ఉదాహరణకు రాజ్యాధికార కర్తవ్యాలను చేతిలో తీసుకొంటున్న ప్రజా సంఘాల విస్తృత విధులను క్రమంగా ఇది నొక్కిచెబుతోంది. సోషలిస్టు ప్రజాతంత్రాన్ని మరింత గాఢంగా అమలు పరచటం ద్వారానూ, ఆయా వర్గాల, తరగతుల ప్రజల సన్నిహితంగా కాపాడడం ద్వారానూ, ప్రజల నైతిక రాజకీయ విశ్వాసం చాలవరకు స్థిరపరచబడింది. అంతర్జాతీయ రాజకీయ సంబంధాలలో కూడా జెకోస్లావేకియా స్థితికూడా బలపడింది. దాని స్వాతంత్ర్యానికి భద్రత ఇదివర కన్నదూ కార్మిక మేనేజిమెంటును అభివృద్ధి పరచడంవల్ల, ప్రజల పరిణతి పెరగడమను ఉపయోగించుకొనడం వల్ల ఈ కష్టాలను చాలా త్వరగా తొలగించుకోవచ్చు. 1961 లో సైతం ప్రభుత్వ ఆర్థిక అభివృద్ధి ఆగిపోలేదు. (పారిశ్రామిక ఉత్పత్తి 6 శాతం పెరిగింది.) అయితే కొన్ని శాఖలు, ముఖ్యంగా వ్యవసాయం వెనుకబడటంవల్ల ఈ అభివృద్ధి కుంటుపడుతున్నది.

ఆర్థిక విజయాలు, తమ జీవన సాంస్కృతిక స్థాయిని పెరగడంవల్ల జెకోస్లావేకియా సోషలిస్టు విజయం తమ జాతీయ భద్రతకు, రాజ్యాంగ భద్రతకు దోహదం చేసిందని, ఫిబ్రవరి ఘటనల వార్షికోత్సవం చేసుకుంటున్న జెకోస్లావేకియా ప్రజలు గుర్తించారు.

సోవియట్ యూనియన్, సోషలిస్టు దేశాల మైత్రి, ప్రధానంగా పశ్చిమ జర్మనీలోని పగసాధించాలనే వారినుండి జెకోస్లావేకియాను రక్షించుకుంది. పగసాధించాలనే వారి కోర్కెలను పశ్చిమ జర్మన్ ప్రభుత్వాధికారప్రతినిధులుకూడ తరచుగా వల్లించుకుంటున్నారు. జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్ (పశ్చిమ జర్మనీ)లోని పరిణామాలను గమనించినట్లయితే హిట్లర్ పరిపాలనా తత్వం మరీ మరీ ద్యోతకమౌతుంది.

స్పష్టమైన తేడా

తమ దేశంనుండి పశ్చిమదేశాల మాట మిలో ఒకటి అయిపుట్టినట్లయితే పశ్చిమ జర్మనీ ప్రతీకార తత్వాన్ని తామెంతవరకు తట్టుకోగల్గేది జెక్ ప్రజలకు తెలుసు. జెకోస్లావేకియాలో బూర్జువా ప్రభుత్వమే గనక వుంటే, 1938 లో వలెనే నేడు ఎక్కువగ తన హక్కులను నిలబెట్టుకోలేదని మనకు తెలుసు.

కొన్ని పాశ్చాత్య రాజ్యాల సైనిక యుద్ధానికి తర్గాలు, యావత్ప్రపంచ ప్రజానీకాన్ని మారణహోమంలోనుంచి అణ్వస్త్ర యుద్ధం కొనసాగించాలని అంటున్నాయి. జెక్ ప్రజలలో ఇది తీవ్రమైన, నిర్మాణాత్మకమైన అభ్యర్థనను రగుల్కొల్పింది. నేటి ప్రపంచంలో సహజీవనమూ, పోటీ, అంతర్జాతీయ సమస్యలను శాంతి యుతంగా పరిష్కరించాలనే సూత్రమూ, సార్వత్రిక నిరాయుధీకరణ (ప్రాతిపదికపై యుద్ధ ప్రమాదాన్ని తొలగించడానికి దారితీసేవిధానం – ఇదంతా కమ్యూనిస్టుపార్టీ అధికార రాజకీయ వైఖరి మాత్రమే గాదు; జెక్ ప్రజలందరూ చేతకుద్ధితో ప్రగాఢంగా విశ్వసించే విషయం కూడా.

1948 ఫిబ్రవరి ఈ విధంగా నిశ్చిత ప్రాముఖ్యం కల్గివుంది. ఎందువల్లనంటే, ఆ ఫిబ్రవరి ఘటనలు జెకోస్లావేకియాను శాంతిశిఖరంలో, యుద్ధానికి తత్వపుల శిఖరంలో, ప్రపంచంలో అభివృద్ధి, శాంతి, న్యాయం కోసం కృషిచేసే వారి శిఖరంలో భద్రతగా ఉంచాయి.

ధ్వని మానవుని శత్రువు

"కలరా, తెగుళ్ళకు వ్యతిరేకంగా నిర్విరామంగా ఎలా పోరాడాలో అలాగే ధ్వనికి వ్యతిరేకంగాకూడా మానవుడు పోరాడవలసివస్తుంది." అని 1910 లో క్షయవ్యాధి క్రిమిని కనిపెట్టిన రాబర్ట్ కోచ్ ఒకసారి అన్నారు. ఈ జోస్యం నిజమైంది. ధ్వనివల్ల దైహికంగా, మానసికంగా జరిగే నష్టం నానాటా ఎక్కువవుతోంది.

డాక్టర్ జి. లెహ్మాన్ అనే ఆయన చెప్పేదానిప్రకారం, పెద్ద ధ్వనివల్ల, నరాల నిర్మాణంలో శాశ్వతమైన మార్పులు వస్తాయి.

నరాలు ధ్వనికి గురియైనప్పుడు, మెదడు అవయవాలపై దాని ప్రభావం పడుతుంది. మామూలు పట్టణాల్లోని వీధుల్లో జరిగే రణగొణధ్వనివల్ల రక్త ప్రసారంలో గందరగోళం ఏర్పడుతుంది.

మంచి నిద్రలో ధ్వని విషయం తెలియక పోయినా, దానిప్రభావం తప్పదు. మాంసకండలకు రక్తం సప్లయి తగ్గిపోతుంది.

పెద్దరణగొణధ్వని జరిగే పట్టణ ప్రాంతాల్లో నివసించే పిల్లల్లో పెరుగుదలకు ఆటంకం కన్పడుతూ వచ్చింది. విమానాశ్రయాలవద్ద, బాయిలర్లను చేసే పాములవద్ద, రైల్వేస్టేషన్లవద్ద నివసించే వ్యాధిగ్రస్తులకు మానసికంగా చాల దెబ్బ తగుల్తున్నదని పరిశీలనవల్ల తేలింది.

చిత్ర జిగేట్లు

శాస్త్రజ్ఞానావశ్యకత

ప్రతివ్యక్తికీ ఈనాడు భౌతికవృత్తి, శాస్త్రజ్ఞానాలు ఉండి తీరాలి. ఈ ఆవశ్యకత ప్రతి దేశంలోనూ గుర్తించబడుతూనే ఉన్నది. కాని అనేక దేశాలలో సామాన్య ప్రజలూ, ప్రభుత్వాలుకూడా శాస్త్రీయ దృక్పథం లేకుండా ప్రవర్తించటంతనంయాస్తున్నాం. ఈ విషయంలో మన దేశం చాలా వెనుకబడి ఉన్నది. దీన్ని గురించి తెలిసినంత అందోళనకలేకపోవడం శోచనీయం. మనదేశంలో పాలక వర్గానికి శాస్త్రీయ దృక్పథం లేనందుకు ప్రొఫెసర్ హాల్డేన్ ఇటీవల విమర్శించాడు.

మనం నిన్న మొన్నటిదాకా ధార్మిక దృష్టితో బ్రతికినవాళ్ళం. అదంతేనా కాని ఇది పొరపాటు. శాస్త్రవిజ్ఞానం తప్పని నిరూపించిన విశ్వాసాలు పట్టుకుని వేళ్ళాడతాయి వారికి శాస్త్రం శత్రువే. ఎవడైనా తుమ్మితే ముక్కునుంచి ఒక కొడుకు ఊడి పడతాడని గాని, ఎవరెలోమాసి ఎవరికో నీర్యస్కలనమైతే దాన్ని కుండలో పెడితేనో, ఒక చేప మింగితేనో తత్ఫలితంగా పిల్లలు ఏర్పడతారని గాని, ఒక పిండాన్ని మూసు ముక్కలు చేస్తే మూడుమంది పిల్లలు పుడతారని గాని ఎంతటి సనాతన వాది అయినా నమ్ముతాడా? ఇది జనన శాస్త్రానికి విరుద్ధం. పురాణాలలో అబద్ధాలుంటాయనీ అని యీ కట్టు కథలు నమ్మే అమాయకులు జీవితమంతా అసత్యంగానే బతుకుతారు.

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

ఆదరించకపోయినా, పురాణ గ్రంథాలలో చెప్పివున్న ధర్మాలు తెలిసి ఉండటం విజ్ఞతలక్షణంగా ఉండేది. మత విశ్వాసాలూ, ఆకుమందిని పోకకు పొందని ఆదర్శాలూ జనాన్ని భూతాల్లాగా ఆవరించి ఉండేవి. ఆంధ్రలో ఈ విశ్వాసాలను చించి వెంకాడినవారు పురుషుడు వీరేశలింగంగారే తెలుగులో శాస్త్ర గ్రంథ రచనోద్యమాన్ని కూడా ఆయనకార్యక్షేత్రం చేశాడు. కాని ఆ కంకుస్థాపన రాయి, ఈనాడు మహా మంత్రుల వేస్తున్న రాళ్ళలాగానే, కాలప్రవాహంలో కొట్టుకుపోయింది.

శాస్త్రవిజ్ఞానం కావాలనే వాళ్ళను "ధర్మవాదులు" శత్రువులుగా చూస్తారు. అటువంటివాళ్ళచేత అపరగిరీశంగాకు ఏదైనా సమ్మంధాలు. ("గట్టు పంచిణీ మీదే తెల్లవాడు స్టీయుయుంత్రం వగైరా కనిపెట్టాడు.")

"ఏమీ శాస్త్రజ్ఞానం లేకుండా జీవనం – డబ్బుంటే! – కార్లలోనూ, విమానాలలోనూ తిరగవచ్చుగదా, రేడియో మోగించవచ్చుగదా" అన్న ధోరణి ఒకటి ఉన్నది. ఇది పూర్తిగా తప్పు ధోరణి.

శాస్త్రజ్ఞానమంటే రేడియో లూ, విమానాలూ తయారు చెయ్యటం మాత్రమే కాదు. ఒక్క ముక్కలో

(మిగతా 6వ పేజీలో)

రెండు గుండెలకుక్క "గ్రిష్కా"

మామూలు గుండెగాక మరో గుండెను అతికించి పని చేయిస్తున్న సోవియట్ శాస్త్రజ్ఞుని అద్భుత పరిశోధన

వెయ్యేళ్ల మీద నుంచి మూడైపు పడ్డున్న పెద్ద నల్ల కుక్కను "ఇలారా, గ్రిష్కా" అంటూ డాక్టర్ డెమిఖావ్ ఆజ్ఞాపించాడు.

గ్రిష్కా వినయంగా వచ్చింది. తిరిగి గదిలో ప్రవేశించి మంచంపై పడుకొంది. డాక్టర్ డెమిఖావ్ కాకు వైద్యస్కోప్ ఇచ్చి దాని గుండె కొట్టుకోవడం గమనించమన్నాడు. తర్వాత మరో చోటకు స్టెతస్కోప్ మార్చి, గుండెకొట్టుకోవడం గమనించవలసిందిగా కోరాడు. నేనేమీ ఆశ్చర్యపడలేదు. గ్రిష్కాకు రెండు గుండెలున్నవిషయం నాకు అంతకుముందే తెలుసు.

వ్లాడిమిర్ డెమిఖావ్ పరిశోధన గుండె కాయను ఒక దానిపుండి మరో కాయంలోనికి పెట్టి పరిశోధనల్ని జరిపేటప్పుడు చచ్చిపుడుంతకాలే పాగించాడు. వైద్య శాస్త్రంలో అదివరకన్నదూ తక్కువ అంటేనంటున్న ఇందుకు తగినంతమంది కాకి కృషిచేయబడినట్లనిపించింది. మొదటి పరిశోధనలు చేసినప్పుడు ఒక కుక్క కూడా కొన్ని నిముషాలపాటైనా బ్రతకలేదు.

"శరీరశాస్త్ర పరిశోధనల్లో మానవ బుద్ధిబలం అంతటినీ చివరిదాకా ఉపయోగించి, అనేక పరిశోధనలు చేయడం మొదటి నిబంధన" అన్న ఇవాన్ పావ్లావ్ వాక్యాలను ఆయన ఎన్నడూ మరచిపోలేదు.

డాక్టరు డెమిఖావ్ అధ్యయనమాస్కోలోని స్లోన్ ఫోరెన్సిక్ సంస్థ పరిశోధనాగారంలో శరీరభాగాలను అతికడంపై అనేకప్రముఖ పరిశోధనలు జరిగాయి. రెండు తలలకుక్క ఇక్కడే తయారయింది. పెద్దకుక్కకు మరో చిన్న కుక్క పిల్లతల అతికబడింది. రెండు తలలూ పనిచేయ సాగాయి. పెద్దకుక్క రక్తనాళాల్లోంచే ఈ రెండు తలలకు అవసరమైన ఆహారం, ప్రాణవాయువు లభించింది. ఈ రెండు తలలూ కూడా పాలుతాగేవి, మూసంతినేవి, మొరిగేవి

డాక్టర్ వ్లాడిమిర్ డెమిఖావ్

లకు, ఊపిరితిత్తులకు తిరిగి జీవంపోసే పరిశోధనలను ఇటీవల డెమిఖావ్ కొనసాగించుకున్నారు. అనేక దేశాల్లో ఇప్పుడు వాడుతున్న గుండె, ఊపిరితిత్తుల యంత్రాలకంటే వాటిని ఉపయోగించుకోవచ్చునని డెమిఖావ్ అభిప్రాయం. ఈ గుండెలను, ఊపిరితిత్తులను బయటికి కన్పడే గాజులాంటి ప్లాస్టిక్ పెట్టెలలోపెట్టి, వీటిని కాలి రక్తనాళంలాంటి పెద్ద రక్తనాళాలకు తగిలించవచ్చు. ఇప్పుడు వాడేయంత్రాలు కొన్నిగంటలే పనిచేస్తాయి. కాని ప్రయోగాల్లో చనిపోయిన వారి గుండెలను, ఊపిరితిత్తులను రోజులు, వారాలు పెలలు ఉపయోగించవచ్చు. ఆపరేషన్ జరిగిన తర్వాత రోగి గుండె ఒత్తిడి తగ్గించడానికి కూడా ఇది ఉపయోగపడతాయి.

"తిరిగి జీవంపోసిన గుండెలను, ఊపిరితిత్తులను మామూలుగా పనిచేయించగల్గినట్లయితే, అప్పుడు పూర్తిగా వాటిని మరో కాయంలో అతికించడం సాధ్యమే. అయితే అది సుదూర భవిష్యత్తులో జరిగేపని" అని డాక్టర్ డెమిఖావ్ అన్నారు.

(సోవియట్ యూనియన్ పత్రికనుండి)



గ్రిష్కా ఉల్లాసంగా గెంతుతున్నదృశ్యం

విశాలాంధ్ర

రష్యన్ కథ

అత్తగారు

చిన్న ఆకారం, అందమైనజుట్టు గల అమ్మాయి తనకు ముందుండేలా ప్రక్కకు తప్పుకొని అలెక్సీ, గది లోపలికి ప్రవేశించిన పద్దతే ఆతని తల్లికి వారి జీవితంలో పెద్దతనం రాబోతున్నదన్న విషయాన్ని చెప్పింది.

ఆమె చాలాకాలంగా ఈ సమయం కోసం సిద్ధపడుతూ వచ్చిన మాటనిజం. అయినప్పటికీ తన జీవితంలో అలెక్సీతో బాటు సమాన స్థానాన్ని ఆక్రమించుకొనవున్న అమ్మాయిని ఎదురుగుండా చూసేసరికి ఆమె చకితురాలయ్యింది.

"ఆ అమ్మా! మేం వచ్చాం" అని ఆపిల్లను ముందుకు నెట్టి, లిడియంతో అలెక్సీ గొణిగాడు.

అతని తల్లికి కళ్ళద్దాలు సరిగా కనపడడంలేదు. అవి ఆకస్మాత్తుగా తుబ్బు వేసి పోయాయి. ఆమె కళ్ళద్దాలు తీసింది. తలకాయి వూపింది. కళ్ళద్దాలు తుడుచుకుందామనుకున్నది. కాని చేతి రుమాలు కనపడలేదు

"ఓహో! అదన్నమాట" అన్నది. ఆమె తన స్వరంధ్వనం గాపుండేలా ప్రయత్నించింది.

చేతిలో కళ్ళద్దాలతో ఆమె అనిశ్చితంగా నిలబడ్డది. అసమ్మతికరం, అసంబద్ధమూ చూడకలనీ వస్తుందేమోనన్న భయంతో అక్షాలు ధరించడానికి వెనుకాడింది తన కళ్ళు మసకమసకగా వుండటంవలన తన కొడుకుమీగాని, అతని జీవితంలో ఇప్పుడు భాగం పంచుకొనవున్న పిల్లమీగాని ఆమె సరిగా చూడలేకపోయింది.

ఆమె విధించే శిక్షకు ఎదురు చూస్తున్నారా అన్నట్లు వారామెముందు నిలబడ్డారు.

తన కొడుకుకు కాబోయే భార్యను చూసుకొనే ఆ సమయంకొరకు ఆమె ఎన్నోసార్లు కలలుకన్నది. వారు ఆనందంగా ఎంతో సంతోషపడాలనుకున్నది. అటువంటి ఆనందం తన జీవితంలోనుంచి చాల త్వరలోనే మటుమాయమయిపోయింది. అలెక్సీ విదుకార్యాలయంలో కలసి పనిచేస్తున్నాడు. ల్యాల్యాను ఆమె ఎప్పుడు కలుసుకున్నా ఆమె మాటలోను, మాటలోను తన అసమాంతాల కేమన్నా ఆస్కారం దొరకకుండుండేమోనని ప్రయత్నించేది.

కాని ఆమె పొరపాటు పడ్డది. ఆ అమ్మాయి ల్యాల్యా కాదు.

తేనె కళ్లు, వెడుకుతూ, తడబడుతూ వున్నాయి. చక్కగా, సొగసుగా దువ్వుకున్న అందమైన జుట్టు, సన్నని పడుచుమీద బిగించిన తెలుపు నీలిచారలుగల నూలుగౌను, నీలి-తెలుపురంగు పరికిణీ ఫ్యాషను కాండిల్సు.

"జాపేకులాగానే, ఆమెపేరు నూజా ఇరా" అన్నాడు అలెక్సీ, సగం ఒప్పుకోవాలన్నట్లు, సగం ఏదోతప్పుచేశానన్నట్లు.

"ఆ హాఁ" అన్నది ఇరినా మైకోలోవ్నా. ఏమనాలో, ఏం చెయ్యాలో అర్థంకాని తన నిస్సహాయ స్థితి గందరగోళపడి, ఇంకా మోహంగానే వున్నదామె. చివరకు, కాసంతకరకు చదువుకున్న పుస్తకాన్ని యానీ, పుస్తకాన్నీ, కళ్ళద్దాలనూ టేబులుమీదపెట్టేసింది. ఆమె పనిచేసేవి జాప్యంగా వున్నది. కాని ఎప్పుడూచేసే పని అలవాటు ఆమెను ఆదుకున్నది.

"మనం భోజనానికి రేద్దాం" అన్నదామె.

"నేను నీకుసహాయంచేస్తా"నన్నాడు వెంటనే అలెక్సీ. అన్ని స్వకుంగానే వున్నందుకు అతనికి సంతోషం వేసింది. తల్లి అతనిని వారించింది.

"కాదు. నాతో వచ్చిన మనిషితో నువు కూర్చో"

"ఆమె ఏదో వచ్చిన మనిషికాదుకో అతను నవ్వాడు. 'ఇకనుండి ఆమె మన మనిషి అమ్మానీకూ, నాకూ కాబలికి నామె.

ఇరినా మైకోలోవ్నాకు అప్పటికే తెలిసింది ఏమి చెయ్యాలో. ముందు ఇరానను, తరవాత అలెక్సీని ఇద్దరినీ ముద్దుపెట్టుకున్నది. వెంటనే వెనక్కు తిరిగింది, కళ్లనీళ్ళు బలవంతంగా ఆపుకుంటూ, వంటింట్లోకి వెళ్ళిపోయింది.

"నాకూ, నీకు కావలసింది... నాకూ నీకూ కావలసింది..." ఈ మాటలు ఆమె మనస్సులో సమ్మెటలా కొట్టినట్లనిపించింది. "పంచదార ఎక్కడున్నదో కనుడలేదు. తొలచ, గందరగోళపడి, సామాన్లు బీరువాను తెరచి నిలబడ్డది.

"అమ్మా...ఏమయిందమ్మా?" అడిగాడు అలెక్సీ వంటింట్లోకి వస్తూ.

ఇరినామైకోలోవ్నా ఏదో చెప్పి తప్పించుకుందామను కున్నది.

"నేను ఇక్కడ జ్ఞాపకం తెచ్చుకోవాలని చూస్తున్నాను. నువ్వెప్పుడు పెద్దవాడివయ్యావా అని చెప్పి?"

అలెక్సీ, ఆమె చెంపలపైన చెయిపెట్టాడు.

"ఇప్పుడు నీపని తేలిపోతుందమ్మా. ఇంత చలమంచిది. జాలిగలది. అంతా నీలాగే!"

భోజనాలదగ్గర ఇరినామైకోలోవ్నా ఇరాపట్ల ఉత్సాహంగావుండ ప్రయత్నించింది. ఆ అమ్మాయి ఏమీ మాట్లాడలేదు. ఆమె చాల సామాన్యరాలుగా, అణకువగలదిగా కనపడ్డది. ఇరినామైకోలోవ్నా శ్రద్ధగా, ఆందోళనతో చూసే మాటలకు సిగ్గుతో కూడిన చిరునవ్వుతో ఆమె ధాటిమిచ్చింది. తధ్యతధ్య అలెక్సీను విచారంగా చూసేది. అలెక్సీమాత్రం మామూలుగా సహజంగా వున్నట్లు కనిపించాడు.

తన కోడలిని గురించి ఇరినామైకోలోవ్నా కొంత అడిగి తెలుసుకోవాలనుకున్నది.

"మీరిద్దరు ఒకే చోట పనిచేస్తున్నారా?" ఆమె అడిగింది.

"లేదు!" అన్నాడు అలెక్సీ. కూర్చోకుండ నున్నట్లు ఇరానవైపుచూశాడు. ఇరానా కెమిటేయాలెక్కో అర్థంచేసుకున్నది. తనగురించి చెప్పుకున్నది. ఆమె ఒక అనాథ. దూరపుబంధువులామెను పెంచారు. ఆమె ఇంతకుపూర్వం టైపిస్టు ఆఫీసులోను, ట్రాంకండక్టరుగానూ. ఇప్పుడు ఒక దుకాణంలో అమ్మకం దారుగానూ పనిచేస్తున్నది.

చెప్పుకూ చెబుకూ మధ్య ఆగి, మాటలు దొరకక కొంతసేపు ఆలోచించేది. ఇరినా మైకోలోవ్నా వాటన్నింటిని పూర్తిగా అర్థం చేసుకోగలిగింది. అయినా ఆమె ఏదో చాల ముఖ్యమయిన విషయాన్ని దాస్తున్నట్లుగా అనిపించింది. తన సన్నని చేతులను ఆమె కదిలించే విధంలోను, స్త్రీసహజానికీ, చిన్నతనపు మొండితనానికీ మధ్యస్థమయిన భావాన్ని మొహంలో కనపరుస్తూ ఆమె కనబడుతుంటే మధ్య ఏర్పడే చాలలో అతి దాగివున్నట్లున్నది.

ఇరినామైకోలోవ్నా ప్రతి మాటను శ్రద్ధగా విన్నది. కాని తాము ముగ్గురు కలసి కుటుంబ జీవితం సరిగా గడవగలుగుతారో లేదో, ఆమె తమలో కలవలే

హిమాలయ ప్రాంతాల్లోని ఆదిమ జాతులు

వారి ఆచార వ్యవహారాలు: వేష భాషలు

నేపాలులోని ఆదిమజాతులలో, నైసర్గిక దురాక్రమణవల్ల ఎక్కువగా కష్ట నష్టాలకు గురైంది మోన్పాలు.

తరతరాలుగా నివసిస్తున్న తమ యిళ్ళను, ఆస్తులను వదలిపెట్టి అస్సాంలోని మైదాన ప్రాంతాలకు తల దాచుకునే నిమిత్తం యీ మోన్పాలు పలాయనం చేయవలసి వచ్చింది. ఈ అవస్థలను సహజ సిద్ధమైన స్థైర్యంతో భరించి, జాతి యిప్పుడు తిరిగి తమ యిళ్ళకు, వాకిళ్ళకు మెల్లమెల్లగా చేరుతుంటున్నారు.

బుద్ధుని అపార కరుణాజాలిని ఏ దేశ ప్రజలైనా ప్రభావితంచేసి వుంటే, అందులో మోన్పాలు ప్రథమ గణ్యులని చెప్పవచ్చును. మోన్పాలలో, కారుణ్యం, దయ అనేకవిధాలుగా వ్యక్తమవుతుంది. వారికి పసిపాపలన్నా, నోరులేని మూగజీవాలన్నా అంతులేని ప్రేమ. వారు శిశువులు, పశువుల విషయంలో చూపే అనురాగం, శ్రద్ధా సాటిలేనిది.

కళాదృష్టి

మోన్పాల కళాదృష్టికి సౌందర్య పిపాసకూ, వారి దారిద్ర్యం కొంతవరకు ప్రతిబంధకంగా నిలిచినప్పటికీ వారికి సహజసిద్ధంగా వున్న యీ సౌందర్యదృష్టి పలువిధాలుగా వారి జీవితంలో వ్యక్తమవుతూ వుంటుంది. మోన్పాల కళాదృష్టి ముఖ్యంగా వారు దేవాలయాలను, గృహాలను, తమ శరీరాలను పుష్పాలతో అలంకరించుకోవడంలో ద్యోతకమవుతుంది. వారి కళాప్రియత్వం రంగు రంగుల నడికట్టు, దట్టీలు, కోటేపట్టాలు, కనుల విందుగా రంగులతో అలంకరించిన వారి పింగాణీ, కొయ్య పాత్రలలో పరాకాష్ఠ నందుకుంది. ఈ ఆదిమజాతి వస్త్రచిత్రణలో వున్న నైపుణి వారి అరాయాల శుద్ధాలమీద పాంపుక్రతిక శేంద్రాలలోను కెళ్లి చిత్రికి కనిపిస్తుంది.

నేపాలులోని కామెంగ్ డివిజన్ ఉత్తర ప్రాంతం యీ మోన్పాలకు నివాస భూమి. అక్కడి వాతావరణం అతిశీతలంగా, ఒక్కొక్కప్పుడు మిక్కిలి దుర్భరంగా ఉంటుంది.

వారి గ్రామాలు 5000 అడుగుల ఎత్తుమీదలు 12000 అడుగుల దాకా కొనసాగుతూ వుంటాయి. ఈ డివిజన్ ప్రధాన కార్యస్థానమైన బోండిలా, ఇండియాలోని పరిపాలనా కేంద్రాలలో కెల్లా ఎక్కువ ఎత్తువుంది. ఇది సముద్ర మట్టానికి 9000 అడుగుల పైగా ఉంటుంది. అంతఎత్తులో,అలాంటివాతావరణంలో జీవితం గడపడం కష్టసాధ్యమైన విషయమే. అందువల్ల మోన్పాలు కొయ్యతోను, రాళ్ళతోను ఇళ్ళను పెట్టెలవలె కట్టి యిప్పు కట్టుకుంటారు. వాకిళ్ళకు, తలుపులను రంగు రంగుల డిజైన్లతో చక్కగా అలంకరించుకొని వాటిని వీధివెంట రమణీయంగా రూపొందించుకుంటారు. ఇక మోన్పాల దుస్తులుకూడా అక్కడి జీవితావరణానికి అనుకూలమైనవిగానే వుంటాయి. పదికాలాలపాటును క్నీ గట్టి కెడుటి దుస్తులను వారు ధరిస్తారు. ఈ దుస్తులు వెచ్చగా వుండటమే కాకుండా పొందుగా కంటికి ఇంపుగొలుపుతూ వుంటాయి.

మోన్పాలకు సంగీత, నృత్య కళలలో గొప్ప అభినివేశం వుంది. వారు సహజసిద్ధమైన వారి నృత్యకళ ప్రాణం. రకరకాల మాళాటాలు వారు వేస్తూవుంటారు. కర్రతెడితే రంగులతో నడుమగా వుండే దుస్తులు వేసుకొని సున్నితంగా చక్కని రంగురంగుల బుట్టబొమ్మలవేషాలుధరించి వీరు యీ ఆటకాలు ఆడుతూంటారు. నుద్దెలలు, బాకాలు, తాళాలు వాయిస్తూ వుంటే ఉద్వేగంగా జనం చేటిని చూస్తూ వుంటారు. మధ్యమధ్య హాస్యగాళ్లువచ్చి ప్రేక్షకుల్ని తమ చమత్కారాలతో అలరిస్తూ వుంటారు. ఏదోఒక నీతి లేదా కథ యీ ఆటకాలకు ఆధారంగా వుంటుంది.

తవాంగ్ ఆరామం

తవాంగ్ వద్దవున్న ఆరామం యీ మోన్పాల జీవితానికి, సంస్కృతికి కేంద్రం వంటిది. పర్వతపార్శ్వాన కట్టిన యీ గొప్ప ఆశ్రమం మోన్పాలజాతి అభిమాన పాత్రమైంది. యిక్కడ మత గ్రంథాలు, నృత్య, ఆటకాల నిమిత్తం శాలలనీ వేద భూములు నిలవచేయబడి వున్నాయి.

మోన్పాలు నివసించే ప్రాంతానికి దక్షిణంగా మర్డుక్ పెన్లు అనే మరోజాతి నివసిస్తోంది. వీరి సంఖ్య సుమారు 1300 వుంటుంది. వీరి ముఖ్యపట్టణం రూప. ఈ రూపకూడా ఇదివరలో పరిపాలనా కేంద్రంగా వుండేది.

మర్డుక్ పెన్లుకూడా మోన్పాలవలెనే శాంతస్వభావులే కాక ఎప్పుడూ ఆనందంతో, అనురాగంతో తొణికిసలాడుతూ వుంటారు. మర్యాద, మన్ననలు తెలిసిన వారు. కొత్తవారికి మొదట యీ మర్డుక్ పెన్లు సంకోచంతో జంకుతూ వున్నట్లు కనిపిస్తారు. నోరువిప్పి మాటాడరు. కాని ప్రథమ పరిచయం అయినాక ఎదుటివారితో మనసువిప్పి మాట్లాడడమే కాకుండా, తమ హృదయాలను కూడా అర్పిస్తారు. వీరు సర్వసాధారణంగా అతివిశ్వాసవంతులు. చిత్తశుద్ధి, ఋజుత్వం వీరిలో రూఢి కట్టాయి. కాని మైదానాలలో నివసించే ప్రజలతో వీరికి కొంతవరకూ సంపర్కం వుండేటంవల్లకూడా యీ మర్డుక్ పెన్లుకు వ్యాపార వినిమయాలలోను, లోకవ్యవహారాలలోను కొంత తెలివితేటలు అబ్బాయి.

వడ్రంగంలో వీరు చాలా నేర్పరులు. పెట్టెలు, మేజాలు, కుర్చీలు, జీనులు కొయ్యతో అతిసుకుమారంగా వీరుతయారు చేస్తారు. భోజనపాత్రలను, ఇతరపాత్రలను వీరువెదిలులెక్కా అందం ఉట్టిపడేటట్లు తీర్చి దిద్దుతారు. బోండిలాలోని కుటీర పరిశ్రమల శిక్షణ ఉత్పత్తి కేంద్రంలో యీ జాతికి చెందిన కుర్రవాళ్లు వడ్రంగం నేర్చుకుని, ఆధునిక పరికరాలతో వివిధ రకాల వస్తువులు తయారు చేస్తున్నారు. సంప్రదాయ సిద్ధమైన తమ వృత్తి పద్ధతులను మెరుగుపరిచి అభివృద్ధి చేసుకుంటున్నారు.

మర్డుక్ పెన్లు పాటించే కొన్ని ప్రథలను, ఉత్సవాలను ఇండియాలో అనుసరించే వాటికి చాలా దగ్గర పోలిక వుంది. క్రొత్తగా పుట్టిన శిశువును మూడోనాడు మర్డుక్ పెన్లు తల్లి దండ్రులు జాతకరణ మహోత్సవం జరుపుతారు. ఆ సందర్భంలో గ్రామపురోహితుని చేత శిశువుకు పేరుపెట్టిస్తారు. శిశువుకు ఒక యేడాది నిండగానే మేనమామ స్వయంగా జుట్టు కత్తిరిస్తాడు. ఆ శిశువులకు నేకరించి కృతాంతంలో జాగ్రత్తగా భద్రపరుస్తారు. ఈ క్రతువు ఇండియాలో మనం జరుపుకునే శిశోమండన క్రతువుకు తుల్యమైనదని చెప్పవచ్చు.

కామెంగ్ డివిజన్‌లోని మరో ముఖ్యమైన ఆదిమజాతి-ఆకాలు. నేపాల దిక్కులో వీరు ప్రసిద్ధికెక్కారు. తాము "మనరాజు" వంశీకులమని వీరు చెప్పుకుంటూ వుంటారు. లేక్ పూర్ వద్ద శ్రీకృష్ణునితో ఈ మనరాజు కత్తియుద్ధం చేశారని ఇతిహాసం.

పడమట ప్రాంతంలో నివసించే ఈ పాశ్చాత్యభాగులైన సంస్కారంగల ఆదిమజాతులకూ,యీ డివిజనులో తూర్పు ప్రాంతంలో నివసించే ఆకాగరక జాతులు బంగ్లీ, దాఫ్లాలకుపోలికేలేదు. బంగ్లీలు, దాఫ్లాలు మొదటినుంచి అల్లి లకు, తిరుగుబాట్లకు పేరుపడ్డవారు. వీరి సంఖ్య సుమారుగా 80,000. ఈ ఆదిమజాతుల గ్రామాలు తూర్పుదిక్కున సుబాన్ నదిలో చాలాదూరం వ్యాపించి వున్నాయి వీరి ఇళ్ళు విడివిడిగా పొరకాసుల్లా వుంటాయి. టిలో వారు, వారి బంధువులు,బంధువులకుటుంబాలు, వారి పశువులు, సేనకులు,అంతాలిసి నివసిస్తూవుంటారు పక్కపక్క గ్రామంలోనుంచి యిలాంటి యిళ్లు అనేకం వున్నప్పటికీ వాయకలిసి కట్టుగా గ్రామజీవనం గడపడంవుండదు. పూర్వకాలంలో ఒకఇంటికీ, ఇంకో ఇంటికీమధ్య పన గడ్డివేస్తే భద్రమయంటూ చిరకాలంలోలా రాజుతూ వుండేవి. తరువు యీ కలహాలతో యీ అగుపాయగు కూడా కోల్పోయి,మంచుతో నివాసిస్తారు. ఈ ఆకన్నవైరాలతో పడలేక కొన్ని కుటుంబాలు ఇతర గ్రామాలకు తరలిపోతూ వుండేవి.

ఇతర జాతులకు బంగ్లీలకు, ఈ విషయంలో చాలా భేదావుంది. ఇతర ఆదిమ జాతులవారు తమ గ్రామాలలో శాశ్వతంగా అనేక తరాలపాటు ఒకే చోట పాతుకొని వుంటారు. కాని బంగ్లీలు మాత్రం తమ నివాసాలను అడపాదడపా మారుస్తూనే వుంటారు.

కామెంగ్, సుబాన్ నీరిలలో నివసించే బంగ్లీలు, దాఫ్లాలు ఇతర జాతులకంటే పేదరికం అనుభవిస్తూ వెనకబడివున్నారు వారికి, కవులకు సరిమొక్క. వృత్తులలో నైపుణ్యం శూన్యం. చెట్టు చేదులనుంచి తీసినపార దారాలతో కొంత అల్లిక పని చేయగలిగినా,వారిలో చాలామందికి వేరపని కూడా తెలియదు. కొద్దిగా కమ్మరం, కుమ్మరం వారికి వచ్చును. కాని, ఎక్కువగా వారు పేము పనిలో నిష్ణాతులు. మగవారు పడు మూకు పైకుంచి కిందదాకా అనేక దట్టీలు కట్టుకొని కవచంలాగ ధరిస్తారు.

ఇతరులను ఎప్పుడూ అనుమానంతో చూస్తూ, కపటంగా, దుమనుగా ప్రవర్తిస్తూ తిరతరాలుగా వారు తమలో తాము కలహించుకుంటూ వస్తున్నారు ఆను వంశికంగా వస్తున్న యీ కలహాలలో తరచూ రక్తపాతాలు జరుగుతూ ఉంటాయి. అనేకమంది యీ కలహాలకు బలిఅయ్యారు. పశుగ్రహణం, దొంగతనం వీరిలో సర్వసామాన్యం. అయితే యిప్పుడిప్పుడే వీరిలో కూడా కొన్ని మార్పులు వస్తున్నాయి. వీరు బాగా సంస్కార వంతులైతే వీరి బలాఢ్యత, ధైర్యస్థైర్యాలు వీరికి గొప్ప వస్తువులు తెచ్చి, ఆదర్శప్రాయులైన పౌరులుగా రూపొందుతారనడంలో సందేహం లేదు.

మూపున తనబిడ్డతో మోన్పా స్త్రీ

శ్రీ ప్రహరి

పిల్లలకు ఎరుపు, ఊదా రంగులు ఇష్టం

రంగుల విషయంలో పిల్లల అభిరుచి తెలుసుకోడానికి పరిశోధనాకేంద్రం

రంగులు కళ్ళకు విందుగ ఉంటే మనుష్యులు రంగులమీద పడుతుంటే గాక ఫ్యాక్టరీలలో ఉత్పత్తిని కూడ పెంపొందిస్తాయి. ఇటీవల జరిపించిన ఒకపరిశీలనలో ఊదా, ఎరుపు, నారింజ, నీలం, పసుపు రంగులు అంటే పిల్లలు ఎగబడతారని తేలింది. ఈ విధ ఫలితాలు ఉత్పత్తి రంగాన్ని పెంపొందించడానికే గాక పిల్లలకు సరిపడు ఆట వస్తువులు తయారు చేయడానికి కూడ ఉపయోగపడతాయి.

పశ్చిమజర్మనీలోని ఎస్సెన్ నగరంలో రంగులను గూర్చిన మానస తత్త్వ పరిశోధనా కేంద్రం ఒకటి వెలుగొందేది. ఈ కేంద్రంలో జరిపిన పరిశోధనలను బట్టి పిల్లల్ని ఆకర్షించేరంగులు ఊదా, ఎరుపు, నారింజ, నీలం, పసుపు అని తేలింది. అయితే - ఏడు సంవత్సరాల మధ్య వున్న మూడువందల మందిపిల్లలకు అనేక రంగులు ఉన్న బోర్డును చూపిస్తారు. ఆ పిల్లలు వారికి నచ్చిన రంగును ఎంచి చెప్పాలి. తెలుపు, బూడిదరంగు, బ్రౌన్, నలుపు అంటే పిల్లలకు ఏవగింపు. పరిశోధనలో పాల్గొన్న పిల్లల్లో సూటికి ఏడు మంది ఆకుపచ్చ అంటే వారికి ఇష్టమని చెప్పారు. ఆట వస్తువులను రూపొందించడంలో ఈ ఫలితాలు బాగా ఉపయోగపడతాయి. చిన్న పిల్లలు బడులలో రంగుల ఉపయోగించాలన్నాకూడా ఈ ఫలితాన్ని ఉపయోగించవచ్చును. జర్మనీలో ఒక చిన్న పిల్లల బడిలో ఒక విధ సంఘటన జరిగింది. పంతు మ్మ బ్రౌన్ రంగు దుస్తులు ధరించిన రోజు ఆమె దగ్గరకు పిల్లలెవరూ చేరేవారు కాదు. అంటే పిల్లలకు బ్రౌన్ అంటే తగిన ఏవగింపు అన్న మాట. మళ్ళీ ఆ పంతులమ్మ జాజాకు గా ఆకుపచ్చ రంగుబట్టలు వేసుకున్నప్పుడు పిల్లల ఆమెచుట్టూ యాగబాయి.

వయోవృద్ధుల్లో రంగులు మోజు మారుతుంది. వాజాకు రంగులంటే పెద్దలు ఏవగించుకుంటారు. పైగా మనుషులు ఏవగించుకునే సలుపు, బూడిద రంగు అంటే వంద వయస్సు దుర్భిణవాం ఇవ్వడం ఒక విద్రూపంగా కనబడుతుంది. ఇంతకీ పెద్దవయస్సులో ఉన్నవారికి మచ్చర రంగులు అంటే మహా ఇష్టం.

రంగుల్ని గుర్తించేది కళ్లే కాదు వాడీ మండలం కూడ పాలు పంచుకుంటుందని రంగుల తత్త్వ పరిశోధనా కేంద్రంవారు పరిశోధించి తేల్చి చెప్పేరు. ఇందుకుగాను అనేక రంగులు పూత పెట్టిన గదిలోనికి దృష్టిపూర్తిగా లోపించిన అంధుల్ని తీసుకు వెళ్ళితే వారికి ఏది ఇష్టమో, ఏది అయిష్టమో చెప్పేరు. వారు స్పర్శజ్ఞానం వల్లనే గుర్తించి రంగుతేల్చి చెప్పగల్గేరట. మానవాళిపై రంగులకున్న ప్రబలమైన ప్రభావం ఇటీవలనే గుర్తింపబడినది. గృహ నిర్మాణంలో సంహారం సుఖప్రదంగా గడపటానికి అనువుగాను, ఉత్పత్తి రంగంలో ఫ్యాక్టరీలను రూపొందించేటప్పుడు మనోరంజకమైన రంగులు వాడితే కార్మికులు వస్తూత్పత్తిని ఇతోధికంగా పెంపొందింపజేయడానికి రంగుల విషయంలో తేలిన ఫలితాన్ని వినియోగిస్తున్నారు. కార్ఖానాలలో పనిచేసే ప్రజేశానికి, యంత్ర పరికరాలకు కూడా రంగులు వేస్తే పనివారు మరింత పుత్రాహంతో పనిచేసి రక్షత నూటికి ఇరవై పాళ్ళు పెరగడానికి అవకాశముందని తేలింది. పశ్చిమజర్మనీలో బస్సుల ఉత్పత్తి చేసే ఒక ఫ్యాక్టరీ అధికారులు ఈ ఫలితాన్ని పాటించి మూడు నెలల్లో ఉత్పత్తి పెంపొందిస్తూ వచ్చారు.

క్రిష్టా అబెర్

మృత్యువుపై విజయం

గోర్కీనగరంలోని ఏడవ శస్త్రచికిత్స వైద్యశాలకు చెందిన ప్రొఫెసర్ వాలెంటిన్ కుఖోవ్‌కు అలెగ్జాండర్ బొగ్డానోవ్ అనే ఒకరోగి దగ్గిపోయాడని తెలిసింది. అతడు పెద్దపేగులో పుండుతో బాధపడుతూ వచ్చాడు. దగ్గిపోయిన రోగిని వెంటనే ఆపరేషన్ థియేటరుకు తీసుకొని రక్తనిమ్ముకుఖోవ్ కబురుపంపాడు. ఆయనవుండే ఉచ్ఛాపనిశ్వాస వ్యవస్థపనులను ప్రయత్నించే యంత్రాలను ఉపయోగించి రోగికి తిరిగి ప్రాణం తెప్పించాడు.

క్లినికల్ మరణస్థితిలో వున్నవారిని మళ్ళీ బ్రతికించటంలో సోవియట్ వైద్య విజ్ఞాన శాస్త్రవేత్తలు ఘన విజయాలను సాధించారు. ఇందుకు మాస్కో విజ్ఞాన శాస్త్రవేత్త విగోట్స్కీ రూపొందించినపద్ధతి ముఖ్యమైనదిగా బహుళ వ్యాప్తిలో నున్నది. క్లినికల్ మరణమేగాక, మరణస్థితి యింకా దూరం పోయినవానిని బ్రతికించటానికి కూడా సోవియట్ విజ్ఞాన శాస్త్రవేత్తలిప్పుడు కృషి చేస్తున్నారు.

అజ్ఞాత మేరకు భూకంపం

పంతధూతాలను రారణాసురుడు కాసించాడని పురాణాల గాథ. కాని నేడు పోలియట్ శాస్త్రజ్ఞులు అనేక విషయాలలో ప్రకృతిని కాసిస్తున్నారు.

కాస్మోట్ పరిసరాలలోగల్గి కాలంలో, కృత్రిమంగా భూకంపాలు కల్గించబోతున్నారు. ఈ భూకంపాలకు నిశ్చయంగా నిర్మించిన ఇళ్లు గురి అవుతాయి.

ఈ భూకంపాలు కల్గించడంలో ఉద్దేశం, భూకంపాలకు వివిధ రకాల ఇళ్లు ఎలాతట్టుకోగలవో పరీక్షించడమే.

మామూలు ఇటిక రాతితోకట్టే ఇళ్లు, ప్రిఫాబ్రికేటెడ్ (ముందుగా నిర్మించిన భాగాలను సమకూర్చుటతో కట్టే, ఇళ్లుకూడా, ఈ పరీక్షలకు గురి అవుతాయి.

జాగ్రత్తగా వేసుకొన్న పథకం ప్రకారం ఈ "భూకంపాలను" కలుగచేస్తాయి. 112 టన్నులనుండి 200 టన్నులదాకా ప్రేలుడు పదార్థాలు ఉపయోగించి ఈ భూకంపాలు కల్గిస్తారు.

ఈ ప్రయోగాలన్నిటికి పూర్తిగా ఫిలిమ్‌తీస్తారు.

భారతదేశంలో గుత్త పత్రికల ప్రభావం

జాతీయత, దేశభక్తిలో పుట్టిపెరిగిన పత్రిక

పరిశ్రమ గొలుసుపత్రిక యజమానుల కైవసం

మన జాతీయ పత్రికారంగం గుత్తవ్యాపారి సంస్థల ధృతరాష్ట్ర కౌగిలికి క్రమంగా లోనౌతూ, జాతీయ ప్రయోజనాలకు, భిన్నమైన మార్గంలో యిలా సాగుతూవుందో ప్రముఖ పాత్రికేయులు శ్రీ హెచ్. డి. మాలవ్యా సోషలిస్టు కాంగ్రెస్‌మన్ అనే పత్రికలో వ్రాసిన ఒక వ్యాసాన్ని విశాలాంధ్ర పాఠకులకు సంక్షిప్తంగా అందిస్తున్నాం.

మన దేశంలోని గుత్త పెట్టుబడిదారీ పత్రికారంగం పెద్దగాబలపడి, తనపంతు చిత్ర స్వారస్యరీతి నైజాన్ని యిటీవలి కాలంలో బాగా బట్టబయలుచేసుకుంది. స్వతంత్ర భారతావతరణకు, పేటి మన ప్రధాని నెహ్రూ, ఇంకా అనేకమంది దేశభక్తులు, 'జాతీయ పుట్టుక కాలంలోనూ, అటు తదుపరి దశలోనూ మూడా పెంపొందించిన జాతీయ సుసంప్రదాయాలన్నింటినీ యిటీవలి కాలంలో యీ గుత్తవ్యాపారులు పత్రికలు నశింప జేస్తున్నవి. మన జాతీయ జీవనాని కెదురవుతున్న యీ సవాలును రెండిందిన కర్ణిలే మన సంస్థతంత్రులంగా, స్వేచ్ఛాప్రియ పురుషులంగా మనగలం

గత కొద్ది సంవత్సరాల్లోనూ మన ప్రజల్లో పత్రికల పట్ల ఆసక్తి చాలా పెరిగింది."

1947 కు పూర్వం మన దేశంలో పత్రికలు చాలా తక్కువగానే వుండేవి. అక్షరాస్యత, హెచ్చుభాగం, విదేశీ పాలకులకు, వారి విధానాలకు అనుకూలుర మధ్యనులూ తేలిగానే వుంటూ వుండేవి. రాజకీయ రంగంలో చురుకుగా పనిచేసే కార్యకర్తలంతా జాతీయ అంతర్జాతీయ వార్తలన్నింటికోసం వాటి పైనే ఆధారపడక తప్పేదికాదు.

ఈ దుస్థితిని తొలగించేటందుకు, మన జాతీయోద్యమంపట్ల, మన ప్రయోజనాలపట్ల బద్ధవిరుద్ధంగా వున్న యీ పత్రికల ప్రచారాన్ని యెదిరించేటందుకు మన జాతీయ జీవనంలోని ప్రముఖులు తమ స్వంత పత్రికలు కొన్నింటిని ప్రారంభించారు. జాతీయవిత మహాత్మాగాంధీ ప్రారంభించిన యంగ్-ఇండియా, తీవ్ర జాతీయ వాదాన్ని ప్రచారం చేసిన తిలక్ మహాశయుని కేసరి, లాలాలజపత్ రాయ్ ఇండిపెండెంట్ యిండియా, పండిట్ మదన్ మోహన్ మాళవీయ ప్రారంభించిన హిందుస్థాన్ టైమ్స్ మొదలయిన పత్రికలన్నీ యీ కోవకు చెందినవే. ఈ ప్రముఖులకు తమ పత్రికల నిర్వహణలోనూ ఆరయిన చిరకాల లక్ష్యం జాతీయ ప్రయోజనాలపట్లఅచంచలమైనవారిదీక్ష, ప్రజాస్వామ్య ప్రోగమనం లాంటి మహోన్నత ఆశయాలే వీరికి పూర్తిగా వుండేవి. అంతకుమించి వారి పత్రికలకు తమలాంటి లాభాపేక్షగాని, పెద్ద పెట్టుబడుల బంధాలుగా వుండేవి కావు.

జాతీయ పత్రికారంగంలో ప్రముఖులుగా పేరొందిన అబ్దుల్లా బ్రెల్వీ (బాంబాయి క్రానికల్), స్వర్గీయ శ్రీ పటవాండ్ (ఫ్రీప్రెస్ జర్నల్స్) లాంటి వారంతా యీ తరానికు చెందిన వారే!

ఈ దశలోనే శ్రీ జవహర్ లాల్ నెహ్రూ ప్రోత్సాహంతో ప్రారంభించబడి, కోటంరాజు రామారావు, యం. చలపతిరావు గార్లవంటి ప్రముఖుల సంపాదకత్వాన నేషనల్ హెరాల్డ్ పత్రిక జాతీయోద్యమ ప్రచారాని కెంత గానో తోడ్పడింది.

దానిలో యేఒక్క పత్రికకూడా పెట్టుబడి దగ్గ ఆర్థిక పుష్టమంగానీ, అధికాదాయ ప్రాపుగాని లేకపోయినా, దక్కగానే అభివృద్ధి అయినవి. 1967-లో వివిధ రాష్ట్రాలలో కాంగ్రెసు మంత్రి వర్గాలేర్పడిన దశనుండి రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైన 1939సంవత్సరం వరకు దశలో యీపత్రికలు కొంతపుంజుకున్నవి.

ఈ దశలోనుండే ప్రజల్లో అక్షరాస్యత పెరుగుదల, పట్టణ జనాభా పెరగడం, ఆదినుండి జాతీయోద్యమానికి పట్టుగొమ్మలుగా వున్న కులక్షత్రియ, బొంబాయిలవంటి పెద్దపెద్ద పట్టణాలు పెరుగొందడం, అచుపనిలో అభివృద్ధికరమైనపరిణామాలు జరిగి రూపొందటం, యివన్నీ మన పత్రికా పరిశ్రమ అభివృద్ధి కంతకానో తోడ్పడ్డాయి. జాతీయ చైతన్యం పెరగడంతో మనదేశం అంతర్జాతీయ రాజకీయ రంగంలోనూ కొంత పేరు ప్రతిష్ఠలగల స్థానాన్ని సంపాదించుకోగల్గడంతో ఎప్పటికప్పుడు దేశ విదేశ వార్తల తెలుసుకోవాలనే మన ప్రజల జిజ్ఞాస, పెంపొంద జొచ్చింది. ఈ పరిణామాల్లో కూడా మన పత్రికల ప్రోగమనానికి బాగా తోడ్పడినవి.

రెండవ ప్రపంచయుద్ధం సమాప్తి చెందేవరకు ఈ విషయం యెంతో స్పష్టంగా వెల్లడయింది. పాఠకుల సంఖ్య బాగా పెరిగింది. విశ్వవిద్యాలయ విద్యార్థులు వెందలు, రాజకీయ కార్యకర్తల నుండి సాధారణ మధ్యతరగతి కుటుంబాల వరకూ పత్రిక నిత్య జీవితావసరంగా పోయాలు ఒప్పుకొనవి. ఉత్పత్తి ఖర్చులు తగ్గడం, హెచ్చు వ్యాపార ప్రకటనలను చౌకగా ప్రకటించగల్గడం వీరికి సాధ్యపడింది. బహుళ ప్రచురణలు గల పత్రికలు గ్రూపులు, గొలుసుకట్టు పత్రికలు ఈ దశలోనే ఆవిర్భవించాయి.

ఈ విధంగా ఒకటో రెండో పత్రికలను, యే జాతీయాభిమానియో తన స్వంత బాధ్యతపైనో లేదా కొందరు అభిమానుల సహకారంతోనో నిర్వహించే దశను దాటి పత్రికా పరిశ్రమ అత్యంత లాభకరమైన వ్యాపారంగా రూపొందనారంభించింది.

యుద్ధ కాలంలో కోట్ల లాభాలు ఆర్జించిన పరిశ్రమాధిపతులు, వ్యాపారులు ఈ పరిశ్రమ లాభదాయకమని తమ పత్రికా పరిశ్రమవైపు ఆకర్షించబడ్డారు.

బహుళ ప్రచురణలు

ఒకే భాషలో వేర్వేరు ప్రాంతాల నుండి వెలువడే బహుళ ప్రచురణలు ప్రతుల సంఖ్య 1958 లో కేవలం 2 లక్షలుండగా 1960 కల్లా 12.85 లక్షల ప్రతులకు పెరిగింది. ఇండియన్ ఎక్స్‌ప్రెస్, దినమణి, ఆంధ్రప్రభ, సండేస్టాండర్డ్, స్క్రీన్ మొదలయిన గోయంకా పత్రికలు, టైమ్స్ ఆఫ్ ఇండియా, నవభారత్ టైమ్స్ లాంటి దాల్మియా పత్రికలు, స్టేట్స్‌మన్ వంటివి యీ తరగతికి చెందినవే.

1960 సంవత్సరాని కల్లా, ఈ తరగతి చెందిన కొబహుళ ప్రచురణలు దేశంలోని కేవలం మూడు పారిశ్రామిక కుటుంబాల పరమైనాయి. విడువలయ్యే మొత్తం ప్రతుల సంఖ్యలోనూ 10 లక్షలకు పైగా అంటే యీ తరగతి పత్రికల ప్రతులలో 73 శాతం వారికి దత్తమయినవి. మిగిలిన 25 శాతం మాత్రం 15 మాత్రం బహుళ ప్రచురణా సంస్థలకు మిగిలింది. పెద్ద పరిశ్రమదాయల కాగలిగి చిక్కకుండా దూరంగా వుండి పోయిన వారిలో విశ్వమిత్ర (హిందీదైనిక) తంతి (తమిళం) 'మరాఠా' లాంటి జాతీయ పత్రికలకు వీరి పోటీ చాలా తీవ్రమైంది.

గ్రూపు పత్రికలు

ఒకే ఒక వ్యక్తిగాని, సంస్థగాని యాజమాన్యం వహిస్తున్న, ఒకటికిమించిన పత్రికలన్న యీ తరగతి హిందూ (మద్రాసు), ఫ్రీప్రెస్ (బాంబే) వంటి స్వతంత్ర అభిప్రాయాలు గల్గిన పత్రికల పేరు | ప్రారంభించిన సంవత్సరం | 1939 ప్రతుల సంఖ్య | 1960 ప్రతుల సంఖ్య

ఇంగ్లీషు:			
టెమ్స్ ఆఫ్ ఇండియా	1838	51,481	1,58,954
స్టేట్స్‌మన్	1875	51,443	1,09749
హిందూ	1878	65,496	1,20,866
భాషా పత్రికలు:			
ఆంధ్రపత్రిక	1914	8,635	47,072
స్వదేశ మిత్రన్	1880	13,100	44,503
హిందుస్తాన్	1936	8,144	60,899

1956-60 సంవత్సరాల మధ్య ఇంగ్లీషు, యితర భాషా పత్రికల సంఖ్య 8,050 నుండి 4,671 కి వాటి మొత్తం ప్రతులసంఖ్య 10 952 లక్షల నుండి 14,992 లక్షలకు పెరిగింది.

అభివృద్ధిపొందిన పాశ్చాత్యదేశాలలో పోల్చినప్పటికి ప్రతి కాలం జనాభాకు పత్రికల ప్రతులసంఖ్య చాలా స్వల్పంగా కన్పించినా, యీ దశలో యింగ్లీషు పత్రికల ప్రతుల సంఖ్య లెట్టింపయ్యింది. ఇతర భాషా పత్రికల ప్రతుల సంఖ్య కూడా గణనీయంగానే పెరిగింది.

యుద్ధకాలంలో న్యూస్ ప్రింటు కొరత లాంటి ఆటంకాలవల్ల కొంత కుంటుబడిన పత్రికల ప్రచారం యుద్ధానంతర దశలో బాగా పెరిగింది.

ఈ కాలంలోనే ఒకే పత్రికను వివిధ ప్రదేశాలనుండి వెలువరించడం, బహుభాషల్లో ఒకే పత్రికను ప్రచురించడం, కొత్తపత్రికల శకం ప్రారంభించడం కూడా మొదలయింది.

ఒకే ఒక పత్రికను నిర్వహించే యజమానులు, పత్రికాధిపతులు పోటీ హెచ్చింది. హెచ్చు పత్రికలకు యాజమాన్యం కల్గిన వారికన్నా పదు రం. ఆ పనిచేయగల వారు పత్రికారంగాన్ని గుత్తగొన తలపుకల్గి అందుకు కృషి చేసే పెద్ద పెద్ద పారిశ్రామికులు మారడమే.

ఆనుండి పత్రికారంగంలో పరిచయమున్న వివిధ ప్రముఖులు, సంస్థలు ఈ పరిణామం మన జాతీయ ప్రయోజనాల కెంత విఘాతంగా వుంటుందో కొన్ని చెబుతూ ఆందోళన చేస్తున్నారు. యిది నిరాఘాటంగా సాగిపోతూనే వుండటం ఆందోళనకరం.

1956 - 1960 సంవత్సరాల మధ్య కేవలం అర్థ దశాబ్దం కాలంలోనే, మన దేశంలో గొలుసు పత్రికల నిర్వహించే సంస్థలు 9 నుండి 17 కు పెరిగినవి. ఇవి ప్రచురించే పత్రికలసంఖ్య 62 నుండి 103 కు, ప్రతులసంఖ్య పదమూడున్నర లక్షలకు కొంత పైగానూ పెరిగింది.

వాటి ప్రతుల సంఖ్యనుబట్టి చూస్తే, కేవలం 8 గొలుసుసంస్థలే మొత్తం 41 పత్రికలను అదుపులోనికి తెచ్చుకున్నట్లు 16.78 లక్షల ప్రతులను గుత్తగొన్నట్లు వున్నదనుకుంటాం.

ఈ తెలుపు చెందిన 8 గొలుసు సంస్థల పత్రికలు, వాటి ప్రతులసంఖ్య యీ మూసులు దేశంపై మొత్తం పత్రికారంగాన్ని తమఆధీనం పంచిపీడించేసుకున్నాయి. ఆ యా ప్రాంతాలలో తమలోతాము పోటీ పడకుండా కట్టుపాటు తెరకూ, ఎక్స్‌ప్రెస్ గొలుసు పత్రికల పెరుగుదల నిల్చిపోయినట్లు భావించరాదు. వాస్తవానికి హెచ్చు పత్రికలను తమ చేతిలో పెట్టుకోగల్గినది కూడా యీ సంస్థమేనని మరచిపోకూడదు.

దేశంలోని కొన్ని ప్రముఖ దినపత్రికలపై ఆధిపత్యం వహిస్తున్న బెన్నెట్ కోల్మన్ కంపెనీ 1957-60 మధ్యలో 62 శాతం ప్రతులను హెచ్చించుకున్నది.

ఇక మూడవ సంస్థ కెక్కిన మన దేశపు ఆర్థిక రంగంలోని గుత్తాధిపత్య కుటుంబాలు, బిర్లాలబ్బాయికి విషయం జగద్విదితం.

ఈ పెద్ద గొలుసు పత్రికల యజమానులు దేశంపై మొత్తం పత్రికారంగాన్ని తమఆధీనం పంచిపీడించేసుకున్నారు. ఆ యా ప్రాంతాలలో తమలోతాము పోటీ పడకుండా కట్టుపాటు తెరకూ, ఎక్స్‌ప్రెస్ గొలుసు పత్రికల పెరుగుదల నిల్చిపోయినట్లు భావించరాదు. వాస్తవానికి హెచ్చు పత్రికలను తమ చేతిలో పెట్టుకోగల్గినది కూడా యీ సంస్థమేనని మరచిపోకూడదు.

దేశంలోని కొన్ని ప్రముఖ దినపత్రికలపై ఆధిపత్యం వహిస్తున్న బెన్నెట్ కోల్మన్ కంపెనీ 1957-60 మధ్యలో 62 శాతం ప్రతులను హెచ్చించుకున్నది.

ఇక మూడవ సంస్థ కెక్కిన మన దేశపు ఆర్థిక రంగంలోని గుత్తాధిపత్య కుటుంబాలు, బిర్లాలబ్బాయికి విషయం జగద్విదితం.

ఈ

కథానిక

అంతరం

'కరుణ'

"లేయ్ రిక్షా"

"అయ్యా...వత్తున్నానండి"

రిక్షా అక్కడివరకూ లాక్కొస్తేగాడు పత్తిగాడు. ఉదయంనుంచీ కడుపులో ఏం పడలేదు. ఆకలిగావుంది వాడికి.

"పొద్దుట్నుంచీ గెంజిలేదు"

"త్వరగా రారా..."

"దీన్లల్లి సిగ్గోరి ... యింకా యీబాబ్నాప్పి అట్టాగే వుండది ...అయ్యా... అయ్యా...ఎక్కండిబాబూ"

"కోర్టుదగ్గర కేం కావాలి?"

'తమకి తెలియన్దేనుంది బాబయ్యా!'

'అర్నీ తుదరన్. కరక్టుగా ఓమాట కిష్టు!'

'పన్నెండణా లిప్పించండి.'

'హూర్నీ ?!'

'అవునండీ...మార్కెట్ కాడ్నుంచి కూప్పావలా యివ్వకపోతే ఎట్టాగండీ?'

'ఇక్కడ్నుంచీ ... కోర్టు కూ పన్నెండ్నాలివ్వాలా!' నిర్లక్ష్యంగా అన్నాడా పెద్దమనిషి.

"సర్రండిబాబూ...హూకోండి,పదవాలిప్పించండి."

"ఉహుఁ...మాట్లాడిస్తాను. ఇష్టమైతేరా. లేకపోతే మా పేయ్!" అదియా నీకుగనుక యిస్తున్నాను అన్నధోరణిలో అన్నాడా వ్యక్తి ప్రక్కనున్న మనిషి వైపు చూస్తూ.

'అంతే....యింకేంరా నీకూ! కూడ్నాలి చాలదూ!" అన్నాడు ప్రక్కనున్న పొట్టిపొట్టెటూరి మనిషి. పెండట లేకమాడిన ఆయన్ని పమర్థిస్తో.

'రాంపు బాబూ'

'సర్లే కుబ్బన్నా...మరొక్క నిముషంలో పిటీబస్సొస్తూంది వుండు. అందులోకి పోదాం.' పొట్టిపొట్టెటూరు మనిషిని సముదాయించి, పత్తిగాడికి ఓ నిర్లక్ష్యపు చూపు విసిరేడాయన్ని.

పత్తిగాడు గుండె చివుక్కుమంది.

దీన్లల్లి సిగ్గోరి...తమ చిటీబస్సులోటి. కంపేత్తన్నయి...

యీ చేరంకూడా పోతే ఎట్టా! అనుకుని రాజీయత్నంలో పడ్డాడు.

పిటీబస్ ఎక్కుడామనుకున్న పెద్దమనిషికి తెలుసు. పిటీబస్ ఇంకొంతసేపటికి వచ్చేదీ, వచ్చినా అందులో ఎంత స్థలం వుండేదీను.

'పలే... ఆకరిమాట... అర్నాలిప్పించండి...' యివ్వకపోతే వెళిపోతాన్నన్న ధోరణి కనబరుస్తూ, రిక్షా వెనక్కి తిప్పుతూ అడిగేడు పత్తిగాడు-గతిలేక.

'అయిదణాలిస్తానబ్బీ..' యింకా చేర కూడుకున్నాడు. కిస్సుమన్నాడు పత్తిగాడు-సహనం చచ్చి కడుపులు కాల్చేసే ఆకలి, వాడి ఆడదానికి జ్వరం అన్న జ్ఞాపకం, కాలునొప్పి, వాడి సహనాన్ని కంపేశాయి.

'పల్లండీ అచిటీ బస్కెక్కిద్దురూ..'

రిక్షా పూర్తిగా వెనక్కి తిప్పేడు.

చేరకూడిన పెద్దమనిషి రిక్షావాళ్ళం కర్నీ కలిపి మనసులో తిట్టుకున్నాడు. పత్తిగాడు వెళిపోతున్నాడు.

"అలేయ్ ఆగరా...ఆగు...ఈ పెద్ద పూళ్ళోరిక్షావాళ్ళతో మాట్లాడలేం ... తిప్పు తిప్పు..'

యిద్దరూ రిక్షా యెక్కి-పల్లెటూరి పొట్టిపొట్టెటు మనిషికి దిగులుగా వుంది. 'యెంత డబ్బూ, కోర్టులకీ, ప్లీడర్లకీ, ఎగ్జామినర్కీ ప్లీడర్లకీ చాలడంలేదు. ఇంకా ప్లీడరు గుమాస్తాల అల్లుళ్ళకూడ ఎక్కడ మేపేది...యీ కాస్తదూరం నడవలేదూ? వెధవ పోయీకాలం. యిక్కడ్నుంచి యిక్కడికి రిక్షా...రిక్షా కావాలి..." అనుకుంటున్నాడు. అతడికి మంటగా వుంది.

పత్తిగాడికి కోపంగా వుంది.

ఒళ్ళుకి పోతోంది.

కడుపు కాలిపోతోంది.

పొద్దుట్నుంచీ గెంజిలేదు.

నిన్నట్నుంచీ చేరంలేదు.

'పేగంతా పోసిరా బాయిరా కోట్టకు పేరుయిపోతోంది.

'ఆఁ...అర్నాలిత్తాను - అరిజెంట్ గా వెల్లాలి-' గొణుక్కున్నాడు పత్తిగాడు కొప్పెడుతున్న కాలిని లెక్కచేయకుండా వుండాలని ప్రయత్నిస్తూ.

రిక్షా తాపీగానే పోతోంది.

'ఓరి తండ్రీ నిన్నేగ్రా బాబూ. కాస్తంత త్వరగా పద. సమయానికి హాజరుకపోతే కొంపలంటుకుంటాయ్.' లబోదిబో మన్నాడు పల్లెటూరి పొట్టిపొట్టెటు మనిషి.

ఓ రిక్షా పత్తిగాడి రిక్షా ప్రక్కనుండి రయ్యని దూసుకుపోయింది. 'అలా పోనివ్వరా' మొదట చేరకూడిన పెద్దమనిషి జ్ఞాపించాడు.

పొత్తిమీద ఎండ చుర్రుమనిపిస్తోంది.

'ఆఁ' నిర్లక్ష్యంగా అన్నాడు పత్తిగాడు.

కాలు నొప్పి.

"యేదో బాస్పత్రి. కూసీవంగు నీల్లేసి దిగేత్తారంతే ... ఘూత్తి ..." గొణుక్కున్నాడు పత్తిగాడు.

కాల్లెక్కు పెట్రోలు బంకుదగ్గరకు చింది రిక్షా.

రిక్షా తొక్కటం ఆపి దిగేడు పత్తిగాడు.

"ఉఁ...యేంకవ్వింది?" పొట్టిపొట్టెటు మనిషి అడిగేడు.

"యిదంతా అప్పండి ... లాగాల" నుకున్నాడు. "ఇదో ఆలస్యం" విసుక్కున్నాడు పల్లెటూరు పొట్టిపొట్టెటు మనిషి.

'ఆఁ...అర్నాలిత్తా నగానీ...' గట్టి దాహం, ఆకలి, కాలునొప్పి, అన్నీ మరిచిపోయాడు పత్తిగాడు.

'రండి బాబూ' సంతోషంగా ఆహ్వానించేడు.

రాజుబాబు రిక్షా ఎక్కేడు.

పత్తిగాడికి తెలుసు - పెద్దవారికీ, అంటే డబ్బులున్నవారికి ఎక్కడికీ అని అడక్కూడదని.

రిక్షాపలుపుగా త్రొక్కుతున్నాడు కాలు నొప్పెడుతోంది.

తలవేయడానికి ప్రయత్నిస్తున్నాడు.

రిక్షా సర్రున జారుతూ పెట్రోలు బంక్ దగ్గరకు వచ్చింది. రాజుబాబు యివ్వబోయే డబ్బుల్ని గురించి యోచిస్తున్నాడు పత్తిగాడు.

'నిన్నేరా...'

'బాబు...'

'ఇటు. కె. జి. హెచ్. కి పోనీ'

చెక్ పడింది - రిక్షాకి, పత్తిగాడి ఆలోచనలకీను - రిక్షా ఎడమవైపుకు తిప్పేడు పత్తిగాడు.

ఎదురుగా గుండె కారత్రించే ఆప్.

పత్తిగాడిలాంటి కాళ్ళ బ్రతుకుల్లో రేపు లాంటి ఆప్.

'ఆరి దీన్లల్లి పిరదరగా ... యకడకు కట్టేద్రా ఈ రోడ్డు?' మనసులో తిట్టుకున్నాడు పత్తిగాడు అమాయకంగా.

పీటు మీదనుంచి దిగేడు.

లాగడం ప్రారంభించాడు రిక్షాని.

తూలిపోయాడు ఆకల్తో. ఆపుకుని రెండుచేతుల్లోకి బలాన్ని పుంజుకుని లాగడం ప్రారంభించేడు.

కళ్ళు చీకట్లుకమ్ముకున్నాయి.

కళ్ళు విపరీతంగా వేడెక్కిపోయింది.

ఆవిర్లు చిమ్ముతోంది.

లాగుతున్నాడు.

విశ్వేశ్వరా కాఫీబర్క్స్ దగ్గరకు వచ్చేడు.

చెమట కళ్ళల్లోకి దిగి మండుతున్నాయి.

ఆకిన పెదవులకు ఉప్పుగా తగుల్తోంది చెమట.

ఎదురుగా నోరు తెరిచిన భూతం లాంటి నల్లని తారోడ్డు.

కరిగిన తారలోపడే కాళ్ళు పూడిరావడంలేదు.

మంట...

మంట...

ఆకలి మంట.

ఎదురుగా కాళ్లు వస్తున్నాయి.

అందులోంచి నమస్కారాలు వస్తున్నాయి.

రాజుబాబు అందుకుంటున్నాడు వాటిని ఒంటి చేత్తో.

కొడిగట్టుక పోతున్న జీవాన్ని అరిచేతుల్లోకి లాక్కొని రిక్షా లాగుతున్నాడు పత్తిగాడు.

అంతబాధలోనూ వాడికి గర్వంగా వుంది.

'రాజుబాబు లాంటోడు కూ బాబు డెక్కడు' అదీ వాడి గర్వకారణం!

తుప్పున పుమ్మేశాడు పెదవుల్లోకి జారుతున్న చెమటని.

రెండోవ్యక్తి ఏదో అన్నంటు పనున్నట్లు వెనక్కి తిరగకుండా లోనికి పోయాడు గబగబా.

"మరెంత యివ్వాలి? అపలెంతకు మాట్లాడుకున్నాం?

"మాటాడు కున్నాంలెండి...ఎంత కష్టమో, ఎంత దూరమో నూకాలుగా."

పత్తిగాడికేసి చూడేసరికి ఎందుకో జాలివేసిందాయనకు. ఇంకో అణాకలిపి, ఏణ్ణాలా రిక్షాసీటు మీదపెట్టి 'తీసుకో' అనేసి ఆయన లోనికి నడవడం ప్రారంభించాడు.

ఆ డబ్బులు తీసుకుని ఒక్కసారి నిట్టూర్చేడు పత్తిగాడు. వెనక్కితిప్పేడు రిక్షా.

కళ్ళు తిరుగుతున్నాయి.

టీ త్రాగాలనుకున్నాడు.

ఏడు అణాలు...

టీ తాగేస్తే...ఇంకా అరణాలే మిగిలేది...

ఆలోచిస్తున్నాడు టీ త్రాగాలా వద్దా అని.

'ఒలేయ్' ఎవరో పిలుస్తున్నారు.

ప్రక్కకి తిరిగేడు.

రాజుబాబు!

'సక్కతోక తొక్కేవ్రా పత్తిగా' తనని తానే అభినందించుకున్నాడు పత్తిగాడు.

వాడికి బలే గర్వంగా వుంది. అవునుమరి...ఎప్పుడూ తిగబిగలాడే కాళ్లలో తిరిగే రాజుబాబు యీరోజు పత్తిగాడి ఎక్కబోతున్నాడు.

పత్తిగాడు ఇహంలో వున్నాడు.

చేతిలోని డబ్బులకేసి చూచేడు.

ఎన్నో పూహల్తో...

ఎన్నెన్నో ఆశల్తో...

మూడు అయిదు నయాపైసల కాసులని!

పరికొత్తవి!!.....

—శ్రీ కడాల్ల వేమయ్య

బావినుండి

ఎటుపోతున్నాడు మనిషి

—"కౌముది"

దొంగరాళ్ళతో బ్రతుకులు
తూస్తున్నది నాగరికత!
ఇత్తడినే పుత్తడిగా, చూ
పిస్తున్నది సభ్యత!
మ్రింగ మెతుకులేక కృంగి
కృశిస్తుంది సౌజన్యం!
మతమదాంధ్య కులుముకున్న
మనోగహ్వరాలలోన
పట్టుపగలు తిరుగుతుంది
పక్షపాత హర్యక్షం!
మాటకు జీవం పోసిన
మహాకవికి విలువలేదు
ఉన్నత సాహిత్య శిఖ
రాధిష్ఠాత! అగస్త్యభ్రాత!
మాటలు కాకట్టుపట్టి
తప్పించుకు తిరగడం
రెప్పలతో దీపమార్చి
తెలియనట్లు నటించడం
రెండే! ఉన్నత విద్యలు!
ఉన్నతి కాంక్షించువాడు
అనుసరింపదగు రథ్యలు!
పూతమెరుగులేని నాతి
రాతియుగం నాటి కోతి
భజంత్రీలు లేనినేత
భత్యఖర్చు లేని 'పేజ'
దొంగరాళ్ళతో బ్రతుకులు, తూ
స్తుంది నాగరికత!
ఇత్తడినే పుత్తడిగా, చూ
పిస్తుంది సభ్యత!

గ్రంథసమీక్ష:

వాస్తవాలు - ఆదర్శాలు

యూరోపులో తాత్విక చింతకు గ్రీసు కేంద్రం. గ్రీకు తాత్వికులలో ప్లేటో ప్రముఖుడు.

ప్లేటో సోక్రటీసు శిష్యుడు. ప్లేటో భావాలేవో, సోక్రటీస్ భావాలేవో విడదీయటంకూడా కష్టం.

సోక్రటీసు వ్రాసిన గ్రంథాలేవీ లేవు. ప్లేటో గ్రంథాలన్నిటా సోక్రటీస్ మనకు కనిపిస్తాడు,

జ్ఞాసులవారు గీతను శ్రీకృష్ణుని పరంగా చెప్పినట్లు, ప్లేటో తన గ్రంథాలన్నింటి, ముఖ్యంగా ఆదర్శరాజ్యాన్ని సోక్రటీసు పరంగా రచించాడు.

గ్రీకుల దృష్టిలో రాజ్యమే మానవ సర్వస్వం. వ్యక్తిజీవితం, వివాహం, కుటుంబవ్యవస్థ సాంఘిక, ఆర్థిక రాజకీయ సైనిక విషయాలు; కళలు, కవిత్వం, తత్వశాస్త్రం, మతం మొదలైనవన్నీ ఈ గ్రంథంలో చర్చించబడినాయి. ఈ అంశాలన్నీ సర్వసమగ్రంగా, ఆదర్శంగా ఉండే ఆదర్శరాజ్యాన్ని గురించిన గ్రీకు భావనకు ప్లేటో ఊహలకు ఈ గ్రంథం ప్రత్యక్ష తార్కాణం.

ప్లేటో క్రీ. పూ 427-347 వాడి వాడు. తన గురువైన సోక్రటీసు, పాలకవర్గ నిరంకుశత్వ ఫలితంగా విషపానం చేసి చనిపోయిన దుర్ఘటనకు ప్రత్యక్ష సాక్షి. అలాంటి గ్రీకు దేశంలో ఉండి నిష్టంలేక పిసిలీ పారిపోయి, అక్కడి రాజుకు ఆదర్శరాజ్య సిద్ధాంతాలు బోధించి, అవమానాలపాలై, బానిసగా విక్రయించబడి, చివరకు అతికష్టంమీద స్వదేశం చేరుకున్న తాత్వికుడు. తనజీవితంలో ఎలాగూ ఆదర్శరాజ్యాన్ని చూడలేనని నిర్ణయించుకుని, తనసిద్ధాంతాలను వ్యాప్తి చేయటానికే జీవితమంతా వెచ్చించినగురువు.

ప్లేటోది ఒకరకమైన సమిష్టి దృక్పథం. ఈ సమిష్టి సమాజం పై పెత్తనం మాత్రం ఆదర్శవంతులైన వ్యక్తులది. వారే తత్వవేత్తలు.

బాలబాలికలను కనటమే తలిదండ్రుల విధి. వెన్నెంటి వారి పోషణ బాధ్యతంతా ప్రభుత్వమే వహించాలి. 30 వ ఏట ఒకసారి, 50వ ఏట, 40వ ఏట మరొకసారి వారివారి శక్తిసామర్థ్యాలను పరిశీలించి ప్రజలందరినీ శ్రామికులుగా సైనికులుగా, తాత్వికులుగా విభజించాలి. ఆ పురుషులను, రూప, గుణ, సంపదలో సమానులైన స్త్రీలతో కలపాలి. ఆ వ్యక్తుల ఇష్టా ఇష్టాలకు ఇందులో ప్రమేయం లేదు. అలా కలిసిన వంతా వాన్ని తిరిగి ప్రభుత్వమే వశం చేసుకుని తర్ఫీదు ఇవ్వాలి.

ఆదర్శ రాజ్యంలో కుటుంబవ్యవస్థకు, స్వంత ఆస్తికి స్థానం లేదు. వ్యక్తిపై సర్వాధికారాలు సమాజానివి.

పిలిలో తాత్వికులు ఉత్తమ శ్రేణికి చెందినవారు. రాజ్యాధికారం వారిది.

"తత్వవేత్తలు పరిపాలకులైతేనో, లేక పరిపాలకులు తత్వశాస్త్రం అధ్యయనం చేస్తేనో తప్ప మానవులకష్టాలు గట్టెక్కవు" అని ప్లేటో సిద్ధాంతం.

జ్ఞానార్జనం, సంగీతం అందరూ అనివార్యంగా నేర్చుకోవాలి. శరీరదార్ఢ్యానికి వ్యాయామం, మానసిక వికాసానికి సంగీతం అవసరం.

శిశువులను శిక్షించరాదు. బాలి తలచిన వారి స్వభావాన్ని మార్చాలి.

వ్యాపారస్తులు-నిజాయితీ ఈ రెండూ పరస్పరం పొసగని విషయాలు.

సౌందర్యం, న్యాయం, ప్రేమ ఈ మూడూ అవిభాజ్యాలు.

కవిత్వాన్ని గురించి, సాహిత్యాన్ని గురించిప్లేటోభావాలుతురింతవిచిత్రంగా ఉంటాయి.

మానవులలోని మంచిని మాత్రమే సాహిత్యం చిత్రించాలి. చెడును ప్రదర్శించ కూడదు. దుర్మార్గులు సుఖపడుతున్నట్లు, సజ్జనులు కష్టాలుపడించినట్లు వ్రాయరాదు. అలా వ్రాసిన హోమర్ వంటి ప్రాచీన కవుల గ్రంథాలలో అవాంఛనీయాలన్నిటి తొలగించాలి.

ప్రకృతిలోని ప్రతివస్తువును దేవునిగా ఆరాధించే మతం హీనమైంది. అలాంటి మతాన్ని బోధించే గ్రంథాలను నిషేధించాలి. ఏకేశ్వరోపాసనను ఆశ్రయించాలి. నిత్యత్వాన్ని బోధించే గ్రంథాలనే రచించాలి.

ఇలా సాగిపోతాయి ప్లేటో ఊహలు.

ఈ ఊహలలో ఏ ఒక్క భావిని ఆధునికులు ఆమోదించలేదు.

ఆదర్శ వ్యక్తుల పెత్తనం క్రింద సమిష్టి సమాజం అనే దృక్పథం నిరంకుశ శక్తుల పరిపాలనకు తాత్విక సమర్థన మాత్రమే, వ్యష్టి-సమిష్టి ప్రయోజనాల సమన్వయాని కిదిమార్గం కాదు.

కుటుంబ వ్యవస్థకు ఎట్టి ప్రాముఖ్య మివ్వని ప్లేటో దృక్పథానికి పురాణులు నాటి గ్రీకు సమాజంలోనే ఉన్నదని పిస్తుంది.

ప్రతిఒక్క గ్రీకు పౌరునికి పదిమంది బానిసల చొప్పున ఉన్న సమాజంలో ప్లేటో నివసించాడు. బానిస వ్యవస్థపై ప్లేటో భావాలు తెలియవు. కాని అతని శిష్యుడైన అరిస్టాటిల్ ఆ వ్యవస్థను సమర్థించాడు. ప్లేటో ఆదర్శరాజ్యంలో స్వతంత్రులైన గ్రీకు పౌరులకే తప్ప బానిసలకు కాదు.

గ్రీకులలో ప్రతి పౌరుడూ అనాడు సైనికుడే. ఏండ్ల తరబడి ఆయుధాలు చేత ధరించి దూరప్రాంతాలలో యుద్ధాలలో గడిపేవాడే.

సమాజంగా నాటి కుటుంబ వ్యవస్థలో స్త్రీ పాత్ర సైనికులను కనటం. అదేవారి పవిత్ర కర్తవ్యం.

ఈ వాస్తవంలో నుంచి ప్లేటో ఒక ఆదర్శాన్ని ఊహించాడు. తాత్వికులకు సైనికులకంటే ఉన్నత స్థానమివ్వడం, కుటుంబ వ్యవస్థనూడదనటం ఆ ఆదర్శం.

ఇదిఎంతో విడ్డూరంగానే ఉంటుంది. అందుకు కూడా ప్లేటోను నిందించ నక్కరలేదు. నాటి సమాజ స్థితిగతులే అలాంటివి.

సౌందర్యం, ప్రేమ, న్యాయం అని భాజ్యాలని ప్లేటోభావన.

సుందరమైన వస్తువును ప్రతివాడూ ప్రేమిస్తాడు. అందులో అన్యాయంలేదు. అది న్యాయమే.

ప్రేమ కేవలం శారీరకం కాదు. మానసికం కూడా. మానసిక ప్రేమ శారీరక ప్రేమ కంటే ఉన్నతమైంది. శరీర సంబంధం లేకుండానే మానసిక ప్రేమ ఏర్పడవచ్చు. ఈ భావమే 'ప్లేటానిక్ లవ్' పేరుతో వ్యాప్తి చెందింది.

సాహిత్యాన్ని సూర్యిప్లేటో భావాలు ఆయన మూల సిద్ధాంతానికి అనుగుణమైనవే. బలహీనతలను కలిగించే ఏ భావమూ, మానవుని చెవిలో దూరరాదు. అతడు వినరాదు, కనరాదు.

తలపులు కిటికీలు మూసిన వాతావరణంలో వ్యక్తులు ఆదర్శపురుషులు కాలేరు. యంత్రాలుగా మాత్రమే మారతారు. మానవీయ భావాలు కక్షులన్నిటికీ పరిపూర్ణ స్వేచ్ఛావికాసాలు కలిగించే సమాజంలో వ్యక్తులు ఔన్నత్య శిఖరాలందుకోగలరు. ఇది నేటి భావన. కాని ప్లేటో భావాలు వేరు.

ఇలా పరిశీలిస్తూ పోతే ప్లేటో భావాలలో చాలా కొద్ది మాత్రమే నిలుస్తాయి. ప్లేటో ఆదర్శాలు నేటికీ ఆదర్శాలు కావని చెప్పెందుకే ఈ సరిశీలన.

ఒకటి నిజం. ప్రాచీన తాత్వికులు వేసిన పునాదులపై నేటి తత్వశాస్త్రం రూపొందింది. పునాదులు లేనిది సౌధంలేదు. అటి పునాదులలో అతి ప్రధానమైనది ప్లేటో తత్వశాస్త్రం.

ఈ గ్రంథం ఒక ప్రాచీన గ్రీకు విజ్ఞాన సర్వస్వం. చదువుతుంటే కావ్యంవలె, నాటకంవలె, తాత్విక గ్రంథంవలె, చరిత్రవలె ఒక్కొక్క పట్టున ఒక్కొక్క విధంగా పడుస్తుంది.

ఇట్టి ఉత్తమ గ్రంథాన్ని సరళమైన తెనుగులో అనువదించి రచయిత మన భామకు గొప్ప సేవ చేశాయి.

—బిలరామమూర్తి.

పిల్లల కథ:

ప్రగల్భాలు

ఎన్. నోసఫ్

ఒక చిన్న పొట్టి బెంచీ మీద కూచుని మిషూత్కా, స్తాసిక్ మాట్లాడుకుంటున్నారు. వాళ్ళు కేవలం మాట్లాడుకోవటంలేదు. ఒకరితో ఒకరు పరదాగా కట్టుకథలు చెప్పుకుంటున్నారు; ప్రగల్భాలలో ఒకరినొకరు మించాలని యత్నిస్తున్నారు.

"నేను సముద్రమంతటా!"అని మిషూత్కా అడిగాడు.

"తొంబై అయిదు. నీకో?"

"నాకు నూటనలభైతే. మొదట్లో నేను చాలా చాలా పెద్దవాణ్ణి తెలుసా? బోర్యామామలాగ. తరవాత చిన్నవాణ్ణయాను అన్నాడు మిషూత్కా.

"మరి నేను మొదట చిన్నవాణ్ణే, పెద్దగా పెరిగిపెరిగి, మళ్ళీ చిన్నవాణ్ణయిపోయాను. మళ్ళీ పెరుగుతాలే," అన్నాడు స్తాసిక్.

"మరి నేను పెద్దవాణ్ణిగా ఉన్నప్పుడు నడుంనిన్ను తీడిపారేసేవాణ్ణి," అన్నాడు మిషూత్కా.

"నేను సముద్రమే తీడేవాణ్ణి!"

"ఇంతేనా? — సముద్రంట! నేను మహాసముద్రమే తీడేసేవాణ్ణి!"

"నాకు ముందు ఎగరటం కూడా చాతనవు."

"ఏదీ? ఎగురు!"

"ఇప్పుడు కాదు మరిచిపోయాను."

"నేనే ఒకసారి సముద్రంలో ప్పానం చేస్తుంటే సొరచేప పట్టేసింది. పిడికిలి పెట్టి దాన్ని ఒకగుద్దు గుద్దాను. అది కాస్తా కాళ్ళకాయపట్టేసి కోరేసింది!" అన్నాడు మిషూత్కా.

"అబద్ధం!"

"కాదు, నిజం!"

"అయితే నువెందుకు చావలేదుమరి?"

"నేనెందుకు చావటం? ఒడ్డుకు తీసి ఇంటికి కొట్టేశాను."

"తలకాయ లేకుండా నే!

"తప్పకుండా, తలకాయ లేకుండానే. నాకు తలకాయెందుకూ?"

"తలకాయ లేకుండా ఎట్లా నడిచావేం?"

"అట్లాగే నడిచాను! తలకాయ లేకుండా ఎందుకు నడవకూడదూ?"

"మళ్ళీ నీకు తలకాయెట్లా వచ్చింది?"

"ఇంకోటి మొలిచింది!

"భలేకోత!" అని స్తాసిక్ అనూయపడ్డాడు. మిషూత్కాన్ను పెద్ద కోతకొయ్యాలని వాడికి అనిపించింది.

"ఒకసారి నేను ఆఫీసులో ఉండగా నన్ను మొపలి మింగేసింది.

"భలేకోత!" అన్నాడు మిషూత్కా.

"ఏమీ కాదు."

"మరి నువ్వు మళ్ళీ ఎట్లాబతికావు?"

"అది మళ్ళీ నన్ను కక్కేసింది."

మిషూత్కా ఆలోచనలో పడ్డాడు. ఎట్లాగైనా స్తాసిక్‌ను మించిన కల్పన చెయ్యాలి. ఆలోచించి, ఆలోచించి చివరకు వాడు, "ఒకసారి నేను వీధిలో నడుస్తున్నాను. ఎటుచూసినా ట్రాము లూ, కార్లు, లారీలూనూ అన్నాడు.

"తెలుసు, తెలుసు. ట్రాము నీమీద గా పోయిందంటావు. ఈ అబద్ధం యితరులకే చెప్పావు."

"అదంతా ఏంకాదు. నేనీకథ చెప్పలేదు."

"అయితే కానీ, కొనియ్యి!"

"అలా వెళుతున్నాను, ఏదీ తగల్లేదు. అంతలోనే ఎదురుగా బస్సు. నేను దాన్ని గమనించక, దానిమీద కాలు వేసి పగలగొట్టేశాను.

"హా-హా-హా! ఏం కోతరా!"

"ఇది కోత కాదేకాదు."

"బస్సును ఎట్లా పగలగొట్టగలిగావురా!"

"అది చాలా బుల్లిది. బొమ్మబస్సు. దాన్ని ఎవరో బుల్లాడు దారంకట్టి ఈడ్చుకుపోతున్నాడు."

కాళ్ళపొదుగున ఉంచే ఇగోర్ అక్కడికి వచ్చి చెంచిమీద కాళ్ళ పక్కన కూచున్నాడు. మిషూత్కా, స్తాసిల్ చెప్పుకునే కబుర్లు విని, విని, "ఏమిటా దిక్కుమాలిన కోతలు! మీకు సిగ్గులేదూ?" అన్నాడు.

"మేమెవర్నీ మోసపుచ్చటం లేదే

(మిగతా 6వ పేజీలో)

దురభ్యాసాలకులోనై, ధాతుపుష్టంచెంది దాంపత్య సౌఖ్యము అనుభవించలేక, శుక్రనష్టము, అత్యుష్ణము, ధాతుదౌర్బల్యము, నరములు బలహీనత, శరీర శిథిలత్వము, గలిగి అంగవరములు బలహీనత చెంది సన్నగిల్లినచో

అశ్వగంధాది తైలం

వాడండి: వీర్యవృద్ధి కలిగించు రసాయనం. సీసా రు 5/- పోను అర్పుణ రు 1-25 అదనం

చరకాశ్రమంఫార్మసీ(ఫోన్: 2248)
గిడీవీధి - సత్యనారాయణపురం
విజయవాడ-3.

నాకాస్

చేటినుండి ఉబ్బసపు వ్యాధితో బాధపడనవసరంలేదు. ఈ వ్యాధి నిర్మూలనకుగాను 30 సంల పరిశోధనా ఫలితంగా లభ్యపరచుకొనబడి, పరమ హంస క్రియలను మూలికలతో తయారైన ఆయుర్వేదౌషధం. ఎంత మొండి వ్యాధికైనను తక్షణమే బాధ నివారింతకేయుటయేగాక కొంతకాలము వేసిన తిరిగి దూపెట్టదు.

కి ఓ: రు. 3-75, పోస్టేజి ప్రత్యేకం

ఇండియన్ మెడిసన్ హౌస్,
విజయవాడ-3.

జర్మన్ కథలు

అనువాదం:
డాక్టరు. వి. ఎన్. శర్మ

ప్రకాశకులు:
కెంచం పురుషోత్తమరావు,
కార్యదర్శి, భారత-జర్మనీ మిత్రమండలి.
14/41 ఆచారి వీధి, నెల్లూరు.

సుప్రసిద్ధ జర్మన్ రచయితలు ప్రాచీన కాలపు కథలను ప్రకటించి భారత-జర్మనీ మిత్రమండలివారు జర్మన్ కథా సాహిత్యాన్ని తెలుగు పాఠకులకు పరిచయం చేశారు.

ఇందులోని "బాలసేన," "బ్లెస్క్ బాలుడు," "జర్మన్ అబ్బాయి," అను కథలు ప్రపంచయుద్ధం జర్మన్ ప్రజా జీవితాన్ని, కుటుంబాలను ఎలావిచ్ఛిన్నం చేసిందో, తత్ఫలితంగా కలిదండ్రులను కోల్పోయిన దిక్కులేని అనాథబాలురు ఎన్ని అగచాట్లకు లోనయ్యారో చిత్రించుకొన్నారు. మూడో కథ అనాథ జర్మన్ బాలునికి రక్షణనిచ్చి, వాడి ముక్కుపుటలనుండి కారుటానికి పారిస్ నగరవాసియైన ప్రెంచి తల్లిగారి ఆవేదనను, ఆసక్తిని, దీక్షను నిరూపించుతుంది. బాలురవి కథలుగా దివాలా తీసిన తుకూరును "రోజా" విదేశం వల్లపడే బాధలను తెలుపుతుంది.

మొత్తంపై ఈ కథలన్నీ చిన్నపిల్లల జీవితంలో ఎదుర్కొన్న సంఘటనలను హృదయానికి హత్తుకునే విధంగా కళాత్మకంగా చిత్రించుతాయి.

డాక్టర్ వి. ఎన్. శర్మగారి తెలుగు

(మిగతా 6వ పేజీలో)

ప్రముఖ రచయిత శ్రీ జి.వి. కృష్ణారావుగారు ఈ గ్రంథాన్ని తెనిగించారు.

సాహిత్య అకాడమీ ప్రచురించిన ఈ గ్రంథం వెల రు. 10-0-0 లు.

దొరకుచోటు:

సాహితీకేంద్రం, తెనాలి.

ఆరోగ్యాభివృద్ధికై తీసుకోవలసిన తక్షణ కర్తవ్యము

పనిలో మీరు అలసిపోవటం...పనిచేయటానికి తగినశక్తిని పొందలేక పోవటం లేక జబుబులతో బాధపడటం...లేక ఒకవేళ ఆహారంమీద ఇష్టంలేక పోవటం లేక మీరు తీసుకున్న ఆహారాన్ని సక్రమంగా జీర్ణంచేసుకోలేక పోవటం.

ఈపరిస్థితులలో మీరుగనుక రెండు చెంచాల మృతసంజీవనితో వాటుగా చెంచాల మహాద్రాక్షారిష్ట (6 సంవత్సరాల నాటిది) తంపు పేరించిన మొదట మీ ఆరోగ్యం అతిత్వరితంగా అభివృద్ధి చెందును.

సాధనా ఔషధాలయ - ఢక్కా
38, సాధనా ఔషధాలయ రోడ్
సాధనానగర్, కలకత్తా - 48

అధ్యక్ష: డా: కోగేశ్ చంద్రమోహన్
ఎమ్. ఎ ఆయుర్వేదశాస్త్ర,
ఎఫ్. సి. యస్. (లండన్)
ఎమ్. సి. యస్ (అమెరికా) భాగల్పూర్ కాలేజి మాజీ రసాయన శాస్త్రజ్ఞులు.

మృత సంజీవని
మహా ద్రాక్షారిష్ట
(6 సంవత్సరముల నాటిది)

కలకత్తాకేంద్రము: డా: నరేశ్ చంద్రమోహన్
ఎం. బి. బి. యస్.(కాలిఫోర్నియా) ఆయుర్వేదాచార్య.

సినిమా లోకం



మార్చి మొదటివారంలో శ్రీ ఫిలింస్ విడుదలచేయనున్న ఎల్ వి ఫిలిమ్సు "అస్లీ - నక్లీ"లో దేవానంద్, సాధన

సినిమా పనివారి కనీస వేతనాలను ఖచ్చితంగా అమలుజరిపించాలి

ప్రభుత్వానికి ఆంధ్రరాష్ట్ర సినిమా ఉద్యోగుల సంఘ కార్యవర్గం విజ్ఞప్తి

సినిమా పనివారల కనీస వేతనాల చట్టాన్ని ప్రభుత్వం కట్టుదిట్టంగా అమలుజరుగునట్లు చూడాలని, దీనిని అమలుజరుపుటలో జరుగుతున్న లోటుపాటులను సవరించాలని కోరుతూ ఆంధ్రరాష్ట్ర సినీ ఎంప్లాయీస్ అసోసియేషన్ (విజయవాడ) ఒక తీర్మానం చేసింది.

తీర్మానంలో యిలా వుంది.

"ఏడో ఒక సారుతో సాధ్యమైనంత ఎక్కువకాలం యీ కనీస వేతనాల చట్టాన్ని అమలుజరుపకుండా తప్పించుకోవాలని కొంద యజమానులు ప్రయత్నిస్తున్నారు. 6-10-1948 నాడు జీవో నెం. 1 ప్రకటన జరిగినప్పటినుండి యీ చట్టం అమలుగూర్చి పనివారికి అవగాహన కలిగించుటకు

విల్సన్ ఎన్నికపట్ల అమెరికా పాలక వర్గాల అసంతృప్తి

వాషింగ్టన్, ఫిబ్రవరి 14

బ్రిటిష్ పార్లమెంటు లేబరు పార్టీ నాయకత్వ ఎన్నికలో, జార్జి బ్రౌన్ ఓడిపోయి, హెరాల్డ్ విల్సన్ గెలవడం, అమెరికా ప్రభుత్వానికి ఏమంత సంతృప్తికరంగా లేదని ఇక్కడి రాజకీయ పరిశీలకులు తెలుపుతున్నారు. అందులోనూ, పశ్చిమ యూరప్, అమెరికా భాగస్వామ్యానికి సంబంధించిన సమస్యపై అమెరికా పాలకవర్గం తలమునకలవుతున్న ప్రస్తుతపరిస్థితిలో విల్సన్ ఎన్నిక కావడం, అమెరికావారికి మరింత అసంతృప్తికరంగా ఉంది.

బ్రిటిష్ లేబరుపార్టీలో విల్సన్ వామపక్షానికి చెందినవాడని లెక్క. 1960లో అణ్వాయుధధారణపట్ల గైట్ స్కెల్ అవలంబించిన అనుకూలవైఖరిని తీయన వ్యతిరేకించి, ఆ సమస్యపై ఆయనతో పోటీచేసి ఓడిపోయారుకూడా. తీయన ఇంతవరకు పశ్చిమ యూరప్ కామన్ మార్కెట్టుకికూడా వ్యతిరేకి.

కెన్నెడీ సూచించిన "యూరప్ బహ్యశాఖ పథకానికి" విల్సన్ తన వ్యతిరేకతను ఇదివరకే వ్యక్తం చేశారు. ఇటువంటి తీయన బ్రిటిష్ పార్లమెంటులేబరు పార్టీ నాయకుడుగా ఎన్నిక కావడమూ, కమ్యూనిస్టులకు బద్ధ వ్యతిరేకిగా పేరుపొందిన జార్జి బ్రౌన్ ఓడిపోవడమూ, యూరప్‌లో అమెరికా పలుకుబడి బలపడడానికి ఎంతమాత్రమూ తోడ్పడదని ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు. అందులోనూ, ఈసారి ఎన్నికలలో లేబరుపార్టీ గెలవడంఖాయమనిపర్యవసానమనుకుంటున్నారు.

విల్సన్ పత్రికా గోష్ఠి

పార్లమెంటు లేబరుపార్టీ నాయకుడుగా ఎన్నికయిన తరువాత హెరాల్డు విల్సన్ జరపిన పత్రికా గోష్ఠిలో యూరప్ ఉమ్మడి మార్కెట్ చర్చలను గురించి విలేకరులు అడిగారని లండన్ వార్త.

బ్రస్సెల్ చర్చలలో ఏమి జరిగింది, అందుకు బాధ్యులు ఎవరు? ప్రధానంగా వాదనే, తిరిగి 'ఒక ప్రముఖ దేశంగా పునర్నిర్మాణంకావడానికి బ్రిటన్ ఏమి చేయదలచుకున్నది' అనే దే ఇప్పటి ప్రధాన సమస్య అని విల్సన్ జవాబు చెప్పారు.

"బ్రిటన్‌లో అపారమైన శక్తి ఉంది. కన్సర్వేటివ్ పార్టీ పాలన క్రింద ఇది వినియోగంలోకి రాలేదు" అని ఆయన అన్నారు.

పోవియట్ ప్రభుత్వంలోగడ గైట్ స్కెల్‌కి అందజేసిన ఆహ్వానాన్ని ఇప్పుడు తనకు అందజేసినట్లయితే, తాను మాస్కో వెళ్ళగలనని ఆయన మరొక ప్రశ్నకు జవాబు చెబుతూ అన్నారు.

హ్యూగైట్ స్కెల్ అప్పుడు పోయిన పార్టీ వ్యక్తిని తాపాడడం తన ప్రధానకర్తవ్యమనీ, ఈ కర్తవ్యం, పార్టీ విధానాలు రూపొందించాలని, ఆయన తన పత్రికాగోష్ఠి ఆరంభంలో అన్నారు. పార్టీ అంతా ఏకంగా ఆమోదించే విధానాలు మారవన్నారు.

రాబోయే ఎన్నికల్లో లేబరుపార్టీ విజయం చేహార్చడం మరొక కర్తవ్యమన్నారు.

అట్లాంటిక్ కూటమికి తమ పార్టీ గట్టిగా కట్టుబడి ఉంటుందని ఆయన అన్నారు. ప్రస్తుత ప్రభుత్వ పాయాలో బ్రిటన్ ఈ కూటమికి తగినంత మేలు కలిగించడం లేదన్నారు.

గందరగోళంగా ఉన్న ప్రస్తుత ప్రపంచ పరిస్థితులలో తమపార్టీ కామన్వెల్తు దేశాలతో అత్యంత సన్నిహిత సంబంధాలను కొనసాగించదలచుకున్నదన్నారు.

మధ్యధరా ప్రాంతంలో అమెరికా అణు జలాంతర్గాములు

ఏప్రియల్ 1 నుండి

వాషింగ్టన్, ఫిబ్రవరి 15

1963 ఏప్రియల్ 1 నుండి మధ్యధరా ప్రాంతంలో పోలారిస్ రాకెట్లు అమర్చిన అమెరికా అణుజలాంతర్గాములు మూడింటిని ఉంచబోతున్నట్టు అమెరికా రక్షణశాఖ ఉపమంత్రి గిల్ పాట్రిక్ నేడిక్కడ తెలియచేశారు.

ఈ అణు జలాంతర్గాములు నాటో అధికారం క్రింద ఉంచబడతాయని కూడ ఆయన అన్నారు.

లావోస్ పరిస్థితిపై అమెరికా రష్యా సంభాషణలు

వాషింగ్టన్, ఫిబ్రవరి 14

అమెరికాలోని సోవియట్ రాయబారి అనాటోలీ డోబ్రినిన్ మూడ్రోజుల్ప్రాధ్యమ్యగమనాలనుమాదే అమెరికా ప్రభుత్వ సహాయకార్యదర్శి ఆవరల్ హారిమన్‌తో యీరోజుమధ్యాహ్నపూర్వంకుపైగా సంభాషించారు.

హారిమన్ కోర్కెపైనే యీ సమావేశం జరిగిందనీ, లావోస్‌లోని పరిస్థితిని యీ సందర్భంలో చర్చించారనీ, అమెరికన్ రాజ్యాంగశాఖ ప్రతినిధి ఒక ప్రకటన చేశారు.

విదేశ అనుబంధ రిపబ్లిక్ రాజధానిమంత్రి యుస్తాథా ఖలీల్ ఆదివారంనాడు భారత రాజధాని చేరుకుంటున్నారు.

కొలంబోలో అమెరికా వ్యతిరేక ప్రదర్శనలు

కొలంబో, ఫిబ్రవరి 15

సింహళ దేశానికి ఇచ్చే సహాయాన్ని అమెరికా ఆపివేసినందుకు నిరసనగా కొలంబోలో రేపు ప్రదర్శన, బహిరంగ సభ జరుపుటకు పోలీసులు అనుమతి ఇచ్చారు.

ఈ ప్రదర్శనలను, బహిరంగ సభను మూడు వామపక్షాలు - ట్రాట్‌స్కీలంక సమసమాజపార్టీ, కమ్యూనిస్టుపార్టీ, మహాజన ఏక్‌సాత్ పెరమునా - కలసి సంయుక్తంగా నిర్వహిస్తాయి.

అమెరికా సహాయం నిలిపివేయబడినందున ఆపివేయబడిన ప్రాజెక్టుల పనిని కొనసాగించవలసిందిగా సింహళ ప్రభుత్వం ఆదేశించింది.

అమెరికా సహాయంస్థానే ఇతర దేశాలనుండి సహాయం పొందటానికి సింహళప్రభుత్వం ప్రయత్నిస్తుందని తెలుస్తోంది.

పూర్తిచేయవలసిన ప్రాజెక్టులలో కటునాయకే అంతర్జాతీయ విమానాశ్రయం ఒకటి.

అమెరికా సహాయం నిలిపివేయటం వల్ల ఏర్పడిన కొరతను తీర్చేందుకు ప్రత్యేక నిధులను ఏర్పరచుటపై సింహళ ప్రభుత్వం ఆలోచిస్తోంది.

ట్రేడ్‌యూనియన్ ప్రజాసంస్థలు, వ్యక్తులు ఆర్థికసహాయం చేయుటకు ముందుకు వచ్చారని, తనకు విశ్వాసం చేశారని ఆర్థికమంత్రి కాలంగల్ల పత్రికల వారితో చెప్పారు.

ఇరాక్ జైళ్ళలో 2,500 మంది కమ్యూనిస్టులు

బాగ్దాద్, ఫిబ్రవరి 15

ఇరాక్ కమ్యూనిస్టుపార్టీ సభ్యులు 7 వేల మందిలోను 2500 మంది జైళ్లలో ఉన్నారని అందజా వేయబడింది.

సైన్యం, వైమానిక దళానికి చెందిన అనేక పెద్ద స్థానాలలో చాలమంది కమ్యూనిస్టులు ఉన్నట్లు కూడ ఇక్కడ అనుకొంటున్నారు.

పెట్టుబడిదారీ విధానం స్వస్తికి రష్యా చైనాల మైత్రి

మాస్కోలో లావోస్‌రాజు గౌరవార్థం జరిగిన విందులో ప్రధాని కృశ్చేవ్

మాస్కో, ఫిబ్రవరి 15

"పెట్టుబడిదారీ విధానానికి అంత్యక్రియలు జరిపేటప్పుడు చైనాతో కలిసి ఆ పని నిర్వర్తిస్తాము" అని ప్రధాని కృశ్చేవ్ నేడిక్కడ లావోస్ రాజు గౌరవార్థం జరిగిన విందులో అన్నారు.

మాస్కోలోని చైనా రాయబారి పాన్-జి-లీని ఈ విందులో ప్రధాని కృశ్చేవ్ ఆప్యాయంగా కౌగలించుకొని పత్రికా విలేకరులకేసి తిరిగి "ఈయన చైనా రాయబారి, ఆప్తమిత్రుడు" అన్నారు.

"అయితే, ఇది మైత్రికి ప్రారంభమన్నమాట" అని విలేకరులన్నారు.

దానికి కృశ్చేవ్ నవ్వుతూ "అవును! ఇది మైత్రికి ప్రారంభం కాదు. అది ప్రారంభమై చాలా కాలమైంది. మా పార్టీలు సహకరించుకుంటూ వస్తున్నాయి. ఇకముందు కూడా సహకరించుకుంటాయి. పెట్టుబడిదారీ విధానానికి అంత్యక్రియలు జరిపేటప్పుడు చైనాతో కలిసే ఆ పని చేస్తాము" అని అన్నారు.

చైనా రాయబారి సోవియట్ విదేశాంగ మంత్రి గ్రోమికో, కృశ్చేవ్ వద్దకు తోడ్కెచ్చారు.

ప్రభుత్వ స్థాయిలో ఆసియా దేశాల చర్చలు

సిహనౌక్ సూచన

పెకింగ్, ఫిబ్రవరి 14

ఆసియా దేశాల ప్రభుత్వాధిపతులు గాని లేక ప్రభుత్వాలుగాని తమ సమస్యలను, అభిప్రాయాలను పరస్పరం చర్చించుకోవడానికి నిర్దిష్ట కాల వ్యవధిలో క్రమపద్ధతిలో సమావేశ మవ్వాలని కాంబోడియా రాజ్యాధిపతి సిహనౌక్ నేటిరాత్రి సూచించారు.

చైనా ప్రభుత్వ నాయకులకు ఆయన విందు చేసిన సందర్భంలో ఈ సూచన చేశారు.

ఆసియా ఖండంలో సహకారాన్ని పెంచడానికీ, ఆర్థిక కూటమిగా ఏర్పడడానికీ, మార్గాలను అన్వేషించేందుకు ఈ విధమయిన ఆసియాదేశాల సమావేశం అవకాశం కలిగించగలదు.

మరొక బాండుంగ్ సమావేశం జరపాలన్న ఇండోనేషియా ప్రతిపాదనను కొన్ని దేశాల బలపరచినప్పటికీ, దురదృష్టవశాత్తు అవసరమయిన ఏకగ్రీవాభిప్రాయం పొందలేదని ఆయన అన్నారు.

అయినప్పటికీకూడా, ఆసియా దేశాల నాయకులు తమ సమావేశాలు జరపడానికి తగిన మార్గం ఆలోచించాలని ఆయన అన్నారు.

ఆసియావారుకాని వారికోసం ఏమీ లేకుండా, పనికిరాని ప్రచారమూ, వాగాడంబరమూ, లేకుండా, జటిలంగా, ఇటువంటి సమావేశాలు జరిగితే, అవి కరంగాల్లో, ముఖ్యంగా శాంతి పరిరక్షణ విషయంలో సత్ఫలితాలు చేకూరగలవని నేనే తన దృఢవిశ్వాసమని సిహనౌక్ అన్నారు.

ప్రభుత్వాధిపతుల మధ్య ఇలా ప్రత్యక్ష సంబంధాలు కొనసాగడంవల్ల సిద్ధాంత విభేదాలు కూడా తగ్గగలవన్నారు. ఇటువంటి విభేదాలను అరికాళ్లగా తిరుగుకోవడానికి సామ్రాజ్యవాదులు ఎల్లప్పుడూ ప్రయత్నిస్తారని ఆయన హెచ్చరించారు.

ఆసియా జాతులకు సాంప్రదాయ సిద్ధమయిన సహనాన్ని ఈ సమావేశాలు పునరుద్ధరింపగలవనికూడా ఆయన తెలిపారు.

సింహళానికి సహాయం నిలిపినందుకు అమెరికాపై ఖండన

చైనా ప్రధాని చౌ ఎన్ లై ప్రసంగిస్తూ, సింహళానికి సహాయాన్ని నిలిపివేసినందుకు అమెరికాను ఖండించారు.

తమ దేశ సామ్యవాదాభివృద్ధికాలనూ, జాతీయ ప్రయోజనాలనూ కాపాడుకోడానికి సింహళ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను చైనా పూర్తిగా బలపరుస్తున్నదన్నారు.

దేశాలమధ్య ఆర్థిక సంబంధాలు సరిసమానత, పరస్పరం లాభకరం అనే ప్రాతిపదికలపై ఆధారపడాలన్నదే మొదటి నుండీ చైనా ప్రభుత్వ దృక్పథమనీ, ఆర్థిక సంబంధాల విషయంలో రాజకీయ షరతులూ, డిమాండులూ ఎంత మాత్రమూ ఉండకూడదనేదే మొదటి నుండీ చైనా ప్రభుత్వ కాదన అని ఆయన తెలిపారు.

కొలంబో ప్రతిపాదనలు

చైనా వైఖరిపై సింహళ పత్రిక విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

ఆరు కొలంబో సమావేశ దేశాలు అందజేసిన వివరణలనుతిరస్కరించడంద్వారా కొలంబోప్రతిపాదనల మూలవిధానాన్నే చైనా వ్యతిరేకిస్తున్నదని సింహళ వార్తాపత్రిక అబ్జర్వర్ విమర్శించింది.

వివరణలలో సహా ప్రతిపాదనలను మొత్తంగా భారత ప్రధాని నెహ్రూ అంగీకరించినందువల్ల చైనా ఇరుకులో పడిందని ఆ వార్తాపత్రిక రాజకీయ వ్యాఖ్యాత ఒక వ్యాసంలో వ్రాశాడు.

డిగోల్ పై హత్యా ప్రయత్నం: అనేకమంది అరెస్టు

పారిస్, ఫిబ్రవరి 15

ఫ్రాన్సు అధ్యక్షుడు డిగోల్‌ను హత్య చేయటానికి పన్నిన కుట్రను పైనికులు నేడు భగ్నపరచారు.

ఈ సందర్భంలో అనేకమందిని అరెస్టు చేశారు. వారిలో నలుగురు ఉన్నత అధికారులు కూడ ఉన్నారు.

పారిస్‌లోని పైనిక కళాశాలను చుట్టి ఉదయం సందర్శించబోయినప్పుడు డిగోల్‌ను చంపటానికి కుట్రపన్నారని వార్తలు వచ్చిన తరువాతనే ఈ అరెస్టు వార్తలు వచ్చినవి.

అరెస్టుల వివరాలు వెంటనే తెలియచేయలేదు. అరెస్టుల వార్తలను ప్రభుత్వ వర్గాలవారే తెలియచేశారు.

పట్టుబడిన వారిలో ఒకని చేతులో పెలిస్కోప్ రైఫిల్ ఉన్నది. కళాశాల కిటికీ నుండి డిగోల్‌ను ఈ రైఫిల్‌తో చంపటానికి పథకం చేయబడింది.

ఈ కుట్రదారులకు, ప్రస్తుతం విచారణలోవున్న 15 మందిలో ఒకనికి సంబంధమున్నట్టు ప్రథమ పరిశీలనలు తెలుపుతున్నది.

డిగోల్‌పై హత్యాప్రయత్నాలు జరిగిన వాటిలో ఇది చివరది.

ఏలూరు పట్టణంలో పెద్ద అగ్నిప్రమాదం

కార్మిక నివాస ప్రాంతాల్లో 300 ఇళ్లు దగ్ధం

ఏలూరు, ఫిబ్రవరి 15

ఏలూరులో ఈరోజు సాయంత్రం నాలుగు గంటలకు గాంధీ నగరంలోని 23 వ వార్డులో ఘోరమైన అగ్నిప్రమాదం సంభవించి దాదాపు 300 ఇళ్ళు ఆహుతి అయిపోయాయి.

దేశేత, మున్సిపల్, ప్రెస్ తదితర కార్మికుల 800 కుటుంబాలకు నిలువనీడ లేకుండా అయిపోయింది. కార్మికులు పనిపాటలలో ఉన్న సమయంలో ఈ అగ్నిప్రమాదం సంభవించడం వలన తమ సర్వస్వం కోల్పోయారు. పైప్ ఇంజన్లు వచ్చినప్పటికీ నీటిలేక పోవడం వలన సకాలంలో అగ్నిని అదుపులో పెట్టలేకపోయారు.

స్థానిక శాసనసభ్యులు శ్రీ అత్తలూరి సర్వేశ్వరరావు, కార్మిక నాయకులు శ్రీ పూడి అప్పలస్వామిగార్లు జిల్లా కలెక్టరును కలుసుకొని అగ్నిప్రమాదం జరిగిన ప్రాంతాలను పరిశీలించవలసిందనీ, రక్షణసహాయం అందజేయాలనీ కోరారు.

జిల్లాకలెక్టర్ శ్రీ జి. ఆర్. నాయర్, తహశీల్దారు శ్రీ ఎ. మాధవరావుగార్లు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు.

అగ్నిమాపకదళంవారు రాత్రి పది గంటలవరకు మంటలను ఆర్పుకూడే ఉన్నారు. (వి.వి)

రోజు ఒకటికి 1800 టన్నుల క్రూడాయిల్

అంకాలేశ్వర్ గనులలో సాధించినట్లు వెల్లడి

బరోడా, ఫిబ్రవరి 14

అంకాలేశ్వర్ నూనె గనులలో క్రూడాయిలు ఉత్పత్తి ఈరోజు 1800 టన్నుల మేరకు పెరిగింది.

దీనితో, ఈ గనులలో నూనె తీయడం ప్రారంభించిన ఒక సంవత్సరంలోగానే ఉత్పత్తి మూడురెట్లు పెరిగింది.

1958-59 అంకాలేశ్వర్‌లో గనుల త్రవ్వకం ఎత్తాట్లు మొదలయ్యాయి.

మొదటిబాచి 1960 ఫిబ్రవరిలో తయారయింది. మే 18 వ తేదీన నూనె బయట పడింది.

కైరోలో ఆర్. కె. నెహ్రూ

కైరో, ఫిబ్రవరి 15

భారతవిదేశాంగశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ నేడు విమానంలో లెబనాన్ నుండి కైరో వచ్చారు. ఆయన ఇక్కడ రెండురోజులుంటారు. భారత-చైనా సరిహద్దు సమస్యను గురించి బిన్న అరబ్బు రిపబ్లిక్ అధికారులతో చర్చలు జరుపుతారు. భారత - చైనా సరిహద్దు సమస్యను గురించి లెబనాన్ నాయకులతోనూ చర్చించనున్నారు.

బిన్నఅరబ్బు రిపబ్లిక్ అధ్యక్షులు నాసర్‌కి భారత ప్రధాని నెహ్రూ పంపిన వ్యక్తిగత సందేశాన్ని తాను తీసుకు వచ్చానని ఆయన విలేకరులతో ప్రసంగిస్తూ అన్నారు.

భారత - చైనా సరిహద్దు తగాదా పరిష్కార ప్రయత్నాల విషయమై బిన్న అరబ్బు రిపబ్లిక్ నిర్వహించిన పాత్రనూ, అధ్యక్షులు నాసర్ కనబరచిన ఆదరాభిమానమూ, భారతప్రభుత్వం హర్షించిందని ఆయన తెలిపారు.

ఆర్. కె. నెహ్రూ ఆదివారంనాడు ఇక్కడనుండి బెల్‌గ్రేడ్ వెళతారు.

సంప్రతింపులకు అనుకూల పరిస్థితి

కొలంబో ప్రతిపాదనలు కల్గించాయని చైనాప్రధాని చౌ-ఎన్-లై వ్యాఖ్య

పెకింగ్, ఫిబ్రవరి 15

భారత - చైనాదేశాలు కలసి కూర్చుని ప్రత్యక్ష సంప్రదింపులు జరుపుకోవడానికి కొలంబో దేశాలు తయారు చేసిన పథకం అనుకూల వాతావరణాన్ని కల్గించిందని చైనా ప్రధాని చౌఎన్‌లై అన్నట్లు పెకింగ్ రేడియో ప్రసారం చేసింది.

"ఆదరణయోగ్యమైన చర్యలను తీసుకోవలసిందిగా" భారత ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. ఆ విధానం ఆరు కొలంబో దేశాల పథకానికి సుముఖంగా ఉంటుందని అన్నారు.

"కొలంబో దేశాలతోను, వారి పథకాలతోను మనకున్న నిర్మాణాత్మక సహకారం, భారత-చైనా దేశాలు కలసి కూర్చుని ప్రత్యక్ష సంప్రదింపులు జరుపుకోటానికి అనుకూల వాతావరణాన్ని సృష్టించాయి."

భారత-చైనాలమధ్య స్నేహాన్ని కొనసాగించాలని, ఆఫ్రో-ఆసియా దేశాల మధ్య సంఘీభావం ఉండాలని, ఆసియాలో శాంతి నెలకొనాలని మేం వాస్తవంగా కోరుకున్నాం."

"భారత - చైనాలమధ్య సరిహద్దు, వివాదంమీద ప్రత్యక్ష సంప్రదింపులు జరిగే విధంగా స్నేహపూర్వకమైన ఆసియా-ఆఫ్రికా దేశాలు తమ ప్రయత్నాలను కొనసాగించాలి" అని చైనా ప్రధాని చౌఎన్‌లై తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

కేంద్ర హోంశాఖ సలహా సంఘం దళాలు వారిగా మధ్యనిషేధ కార్యక్రమాన్ని రాష్ట్రాలు అనుసరిస్తాయి.

'లేబర్ మంత్రి'పై నిషేధం

భారత ప్రభుత్వం చర్య

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

భారత పరిహద్దులను గురించి భారత ప్రభుత్వం చెబుతున్న దానికి విరుద్ధంగా వున్నందువలన కేంద్ర ప్రభుత్వం రెండు పత్రికలను, ఒక దేశపత్రాన్ని నిషేధించడం జరిగింది.

నిషేధింపబడ్డ ప్రచురణలు:

లేబర్ మంత్లీ: 1962 డిసెంబరు సంచిక.

వర్ల్డు న్యూస్: 1962 నవంబరు 24 వ తేదీ సంచిక.

లేటెస్ట్ న్యూస్ ఆఫ్ వర్ల్డు ఆర్ మెర్క్యుటోర్సు ప్రొడక్షన్.

లండన్‌లో ఇరాక్ కార్యాలయంపై దాడి

లండన్, ఫిబ్రవరి 13

కొత్తప్రభుత్వం క్రింద తమ స్వదేశంలో జరుగుతున్న హింసాకాండకు వ్యతిరేకంగా లండన్‌లోని 500 మందికి పైగా ఇరాక్ విద్యార్థులు ఇరాక్ దౌత్య కార్యాలయం మీద దాడిచేశారు.

విద్యార్థులు దౌత్య కార్యాలయంవద్ద చేరినపుడు అధికారులు తమ కార్యాలయం లోపలఉండి తలుపులు వేసికొన్నారు.

ముఖ్యాధికారిని, తదితర అధికారులను కలుసుకోవ నిమిత్తం వల్లనుతో కూడిన ప్రతినిధివర్గం ఒకటి కార్యాలయం లోపలికి వెళ్ళింది. మిగిలిన విద్యార్థులు జోరు భక్తి గీతాన్ని ఆలాపించారు.

ప్రదర్శన నాయకుడు అధికారులకు అనుమతి పత్రాన్ని సమర్పించారు.

"ఆరిఫ్, అతని మంత్రులకు చెందిన నియంతృత్వపు ప్రభుత్వం సాగిస్తున్న ఘోర హత్యాకాండకు బ్రిటన్‌లోని ఇరాక్ విద్యార్థులం తీవ్రంగా గర్హిస్తున్నాం" అని అనుమతిపత్రంలో ఉంది.

అమెరికాలో భూకంపం

న్యూయార్క్, ఫిబ్రవరి 13

నేటి ఉదయం పెద్ద భూకంపం సంభవించినట్లు అనేకచోట్ల పరిశోధనా కేంద్రాలలో గమనించబడింది. అయితే అది ఎక్కడ జరిగిందో తెలుసుకోలేకపోయారు.

ప్రాంతీయ అసమానత

అభివృద్ధిలో ప్రాంతీయఅసమానతలను తొలగించడమే ప్రణాళికాబద్ధమైన ఆర్థిక విధానలక్ష్యమనీ, అయితే ప్రస్తుతం అభివృద్ధి పొందిన ప్రాంతాలలో నే మరికొన్ని పరిశ్రమలను పెట్టడం జరుగుతూందనీ అన్నారు ఈ పద్ధతిని అరికట్టడానికి ప్రణాళికాబద్ధమైన ఆర్థిక విధానం తలపెట్టబడిందని అన్నారు. ఇప్పటికే కొంత పరిశ్రమలున్నచోట కొత్త పరిశ్రమలు నెలకొల్పడానికి పారిశ్రామిక యజమానులు ప్రయత్నిస్తుంటే అటువంటి ప్రయత్నాలను నిరుత్సాహ పరుస్తున్నామని అన్నారు. పారిశ్రామికంగా వెనుకబడిన ప్రాంతాలకు వెళ్ళి అక్కడ పరిశ్రమలు నెలకొల్పాలని వారికి చెబుతున్నామని సుబ్రహ్మణ్యం అన్నారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టువ్యయాన్ని జట్టి ఒప్పందం జరగకలేదనీ, త్వరలో అది ఎయిగుతుందనీ అన్నారు.

మూడు సిమెంటు ఫ్యాక్టరీలకు లైసెన్సులు

ఆంధ్రప్రదేశ్‌లో మరి మూడు సిమెంటు ఫ్యాక్టరీలను నెలకొల్పడానికి లైసెన్సులు యిచ్చినట్లు శ్రీ సుబ్రహ్మణ్యం తెలిపారు.

బోనకల్లు, తాండూరు, ఎర్రగుంట్ల (కర్నూలుజిల్లా)లలో ఇవి నెలకొల్పుతారు. బోనకల్లు ఫ్యాక్టరీ నిర్మాణాన్ని ఆంధ్రప్రదేశ్ మైనింగ్ కార్పొరేషన్‌కు యిచ్చారు. మిగిలిన రెండు ప్రైవేటు రంగంలో నిర్మిస్తాయి. ప్రస్తుతం సిమెంటు సరఫరా 25 శాతం కోతి త్వరలో సరఫరా అవుతుందన్నారు.

నాల్గవ ప్రణాళికలో ఆంధ్రకు ఉక్కు ఫ్యాక్టరీ

విశాఖపట్నంలో నిర్మించే యోచన ఉన్నదని శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 15

సంవత్సరానికి మూడునుండి అయిదు లక్షల టన్నుల ఉక్కు ఉత్పత్తిచేసే కర్మాగారాన్ని నాల్గవ ప్రణాళికలో విశాఖపట్నంలో నిర్మించే విషయమై భారత ప్రభుత్వం ఆలోచిస్తూందని కేంద్ర ఉక్కు, భారీపరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ పత్రికా గోష్ఠిలో వెల్లడి చేసారు.

ఉక్కు పరిశ్రమ అభివృద్ధిలో తీరప్రాంత ఉక్కుకర్మాగారాలకు ప్రముఖ పాత్ర ఉందని ప్రభుత్వం అభిప్రాయపడుతూందని ఆయన తెలియచేసారు. అందుకే ఒకటి విశాఖపట్నంలో, రెండవది గోవాలో నిర్మించాలని భారత ప్రభుత్వం యోచిస్తున్నదని ఆయన అన్నారు.

ప్రాథమిక రిపోర్టు ప్రభుత్వానికి అందిందనీ, ఇంకా పరిశీలనలు జరుగుతున్నాయని కూడా తెలియచేశారు.

'విదేశాలతో కలసి ఈ రెండు కర్మాగారాలను నిర్మిస్తారా' అన్న ప్రశ్నకు బాలన్స్ ప్రణాళికలో విదేశాలతో కలసి కాకుండా స్వంతంగా నే నిర్మిస్తామని సమాధానం చెప్పారు.

బస్తారీలో ఒక ఉక్కుకర్మాగారాన్ని నిర్మించే విషయమై కూడ భారత ప్రభుత్వం ఆలోచిస్తూందనీ, బస్తారీ - సాంబార్ ప్రాంతాలలోనున్న మాడీ యినుము ఆపరిశ్రమ ఉపయోగించుకొంటుందని శ్రీసుబ్రహ్మణ్యం తెలియచేశారు. విశాఖపట్నంలోని ఉక్కుకర్మాగారం విశాఖపట్నం - బలిదెళ్ళ ప్రాంతంలోని ఇనుపరాయిని ఉపయోగించు కుంటుందని కూడ ఆయన తెలియచేశారు.

కొత్తగూడెంలో దుక్కియినుము ఫ్యాక్టరీ

కొత్తగూడెంలో దుక్కియినుము యంత్రాగారాన్ని నిర్మించుటకై ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్‌కు భారత ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని మరొక ప్రశ్నకు సమాధానంగా శ్రీ సుబ్రహ్మణ్యం తెలియచేశారు.

భిలాయ్, దుర్గాపూర్, రూర్కెలాలలోని మూడు ఉక్కుకర్మాగారాల అభివృద్ధి కార్యక్రమం త్వరితంగా సాగుతూనే ఉన్నదనీ, మూడవ పంచవర్ష ప్రణాళిక అంతానికి సంవత్సరానికి 59 లక్షల టన్నుల ఉక్కుఉత్పత్తి లక్ష్యానికి చేరుకోవచ్చునని శ్రీ సి. సుబ్రహ్మణ్యం తెలియచేశారు.

ప్రస్తుతంభిలాయ్ ఉక్కుకర్మాగారం ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోటమే గాక దానినిమించిందనికూడ ఆయనఅన్నారు.

ఇదిగాక తాతాఉక్కుకర్మాగారం 20 లక్షల టన్నుల ఉక్కును, భద్రావతిపురం భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ ఉక్కుకర్మాగారం 1 లక్ష టన్నుల ఉక్కును ఉత్పత్తి చేస్తాయని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. ఇవి ప్రయివేటు రంగంలోఉన్న ఉక్కుకర్మాగారాలను పెంచటానికి అనుమతి ఇవ్వబడుతుంది. అయితే ఇవి భారీ ఉక్కు, ఇనుము పరిశ్రమలకు మాత్రమే చెందుతుంది.

భారీవిద్యుత్ పరికరాల ఫ్యాక్టరీని కుదించడం జరగదని హామీ

హైదరాబాద్, ఫిబ్రవరి 15

భారీవిద్యుత్పరికరాల ఫ్యాక్టరీలోని పార్టిపాండి భాగాన్ని, ఫీడర్-పంపు విభాగాన్ని యితర చోట్లకు తరలించడం జరగదని, ఈ ఫ్యాక్టరీ నిర్మాణంలో ఇక ఆలస్యం జరగడానికి ఎట్టి కారణం తనబడదని కేంద్ర భారీపరిశ్రమల మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

అయితే ఫ్యాక్టరీలో 12 మెగావాట్లు, 100 మెగావాట్లు ప్రమాణం గల టర్బైన్లు తయారు చేయడం జరుగుతుందని 25 మెగావాట్ల టర్బైన్లు తయారుచేయరని అన్నారు. అయితేఇందువలన ఉద్యోగావకాశాలు తగ్గిపోతాయా? అని అడిగిన ప్రశ్నకు ఈ భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీ ఉద్యోగకరకాలు కొనసాగించే దృష్ట్యా తలపెట్టింది కాదనీ, పరిశ్రమలు అభివృద్ధి కావడానికి, తద్వారా ఉద్యోగావకాశాలు హెచ్చించడానికి ఉద్దేశించబడిందని అన్నారు. ఫోర్జింగ్ విభాగం, ఫీడర్ పంపు విభాగాల్ని ఈ ఫ్యాక్టరీ నుండి విడగొట్టి వేరే చోటికి తరలించుతామనే భయం అవసరంలేదన్నారు. రామచంద్రపురం భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ అనుకున్న ప్రకారం నిర్మించడంలో ఎట్టి ఆలస్యము ఉండదన్నారు. ఈ ఫ్యాక్టరీకి అవసరమైన విద్యుచ్ఛక్తి సంతృప్తికరమైన సరఫరా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందనీ, అన్నివిధాలా ఫ్యాక్టరీ నిర్మాణానికి అవసరమైన సహకారాన్ని ఇస్తున్నదనీ అన్నారు.

ఈ ఫ్యాక్టరీకి అనుబంధ పరిశ్రమలు ఏవేని నిర్మించబడతాయని అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానంయిస్తూ చిన్నపోరపని, పరికరాల తయారీ, వైరింగ్ సామాగ్రి, ఎక్సైటర్లు, బాన్ ఫైరన్ పాట్లు తయారవుతాయని అన్నారు.

టర్బైన్లు ప్రమాణం హెచ్చించడంవలన ఫ్యాక్టరీ నిర్మాణ వ్యయంకూడా పెరుగుతుందని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. ఇంతవరకు జర్మన్ కేపియాతో జరిగిన ఒప్పందం జరగకలేదనీ, త్వరలో అది ఎయిగుతుందనీ అన్నారు.

శ్రీ విజయవాడ ప్రిన్సిపల్ సబ్ కోర్టులో

P. O. P. 409/1962

పిటీషనరు: నర్రా వెంకటనారాయణ

రెస్పాండెంటు: నర్రా చేబిపరోజని

పై నెంబరులో పిటీషనరు విడాకులు యిప్పించమని దాఖలు చేసిన పిటీషనుపై శ్రీ కోట్టువారు రెస్పాండెంటు కు F. N. By Publication నిమిత్తం ది 18-2-63 తేదీకి వాయిదా వేసినారు. వాయిదారోజున 11 గంటలకు పై కోర్టువారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించెదము.

వి. శ్రీనివాసమూర్తి,

పిటీషనరు తరి అడ్వకేటు,

2-2-1963.

చేనేతవస్త్రప్రదర్శనము

17 ఫిబ్రవరినుండి 23 వ తేదీ వరకు

విజయవాడ జింఖానాక్లబ్ గ్రౌండ్సులోజరుగును

వస్త్ర ప్రదర్శన శాలలతోను, ఆంధ్రదేశ మంతావున్న మా వస్త్రవిక్రయ శాలలలోను, ప్రాథమిక చేనేత సహకార సంఘములలోను

రూపాయి 1 కి 10 నయాపైసల రిబేటు యివ్వబడును.

వస్త్ర ప్రదర్శన ఆవరణలో 17 వ తేదీ నుండి ప్రతిరోజు సాయంత్రం 6.30 గంటలకు వినోద కార్యక్రమములు జరుపబడును.

17—2—63 తేది కార్యక్రమం

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు:

శ్రీ గొట్టిపాటి బ

రేడియో

సోమవారం, ఫిబ్రవరి 18
శక 1884, మాఘ 28

విజయవాడ

357.1 మీ (840 కిలోసై.)

ఉదయం: 6-30 సుభోదయం; 6-35 ప్రసార వివరాలు; 6-45 భక్తి రంజని (హైం.); 6-55 మా భక్తి మంజరి; 7-0 తె. వా; 7-15 లేటి విశేషం; 7-30 దేశభక్తి పాటలు; 7-50 ద్వారం భావనారాయణరావు. 8-0ఆం.

వా; 8-15 హైం. బరె; 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-30రాష్ట్ర గానం; 11-40 మా పాఠశాలలకు; 12-10 భారతదేశం-చైనా భాషాతాత్త్వికం (రూపకం); 12-30 కార్మికులకు; 1-00 ద్వారం భావనారాయణరావు; 1-30 ఫిల్మ్ సంగీతం; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-0 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ఆం. వా; 6-20 గ్రామస్థులకు; 7-0 తె వా; 7-15 గ్రామస్థులకు; 7-30 హైం. బరె, 8-30 ఫి. బరె; 8-40 హైం. బరె; 8-55 ప్రస్తుతాంశము, 9-00 ఆం. వా; 9-15 ఆంగ్లమున; 9-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై.)

ఉదయం: 6-30 సుప్రభాత్; 6-35 కార్యక్రమ వివరణ; 6-45 భక్తి రంజని; 6-55 మా భక్తి మంజరి; 7-0 తె. వా; 7-15 ప్రస్తుతాంశం; 7-20 ఇండియన్ మార్కెట్ న్యూస్; 7-30 శాస్త్రీయ సంగీత్; 8-0 ఆం వా; 8-15 దేశభక్తి పాటలు; 8-30 ఖయాల్; 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-40 వి. బరె; 12-10 మా పాఠశాలలకు (ఉర్దూ); 12-30 వి. బరె; 1-00 వి. భువనేశ్వర్; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 హై. వి. బరె; 2-10 ఉ వా; 2-20 హై వి. బరె; 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ఆం. వా; 6-20 కదంబం (హిందీ); 7-0 తె. వా; 7-15 రూపకం (ఉర్దూ); 7-20 దేశభక్తి పాటలు; 7-30 ఉ వా; 7-45 హై వి. బరె; 8-30 ఫి. బరె; 8-40 హైం. వి. బరె; 8-55 ప్రస్తుతాంశం, 9-0 ఆం. వా; 9-15 ఆంగ్లమున; 9-30 వి. బరె; 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి

39.42 మీ (8355 కిలోసై.)

ఉదయం: 6-30 హైం. ఎ. బరె; 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ 6120 కిలోసై)

8-00 హైం. ఎ. బరె; 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నం: 11-40 హైం. ఎ. బరె; 12-10 వాద్యసంగీతం; 12-30 హైం. ఎ. 2-00 వాతావరణ సూచన, వి. భువనేశ్వర్; 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై.)

సాయంత్రం: 6-0 హైం. ఎ. బరె; 6-20 గ్రామస్థుల కార్యక్రమం; 7-00 తె. వా; 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 శ్రీ రామభక్తుడు; 8-30 హైం ఎ. బరె; 8-40 శ్రీ రామభక్తుడు; 8-55 హైం. ఎ. బరె; 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి

211.8 మీ (1420 కిలోసై.)
60.98 మీ (4920 కిలోసై.)

ఉదయం 6-45 సంగీత గానం; 7-00 తె. వా; 7-15 వాద్యగోష్ఠి; 7-30 శ్రీముతి కుప్పుస్వామి, 8-00 ఆం. వా; 8-15 ప్రసార సమాప్తి.

49.80 మీ (6030 కిలోసై)

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు; 12-30 మ. ఎ. బరె; 1-00 కదంబం; 1-30 ఆం. వా; 1-40 గీత సంగీత; 1-50 తె. వా; 2-0 మధురగీతం; 2-10 మ. ఎ. బరె; 2-40 ప్రసార సమాప్తి.

సాయంత్రం 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 ఆంగ్లమున వార్తలు, 6-05 ప్రాంతీయ శ్రీముదిగళ్; 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు; వాణిజ్యవార్తలు (ఆంగ్లం); 6-30 కార్యక్రమవివరణ (తమిళం); 6-35 కథానిక తమిళం); 6-50 కదంబం; 7-00 తె. వా; 7-15 ఉద్యానందభారతి కథలు; 7-50 సమయ తీపాల్ పెట్టె; 8-00 శ్రోతలు కోరిన పాటలు; 8-30 పద్మా సౌమ్య నారాయణన్; 8-55 ప్రస్తుతాంశం; 9-0 ఆం వా; 9-15 ఆంగ్లమున; 9-30 వి. బరె; 10-35 ప్రసార సమాప్తి.

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, ఫిబ్రవరి 16

విజయవాడ రీజనల్ అసిస్టెంట్ మార్కెటింగ్ ఆఫీసర్ వీరు అందజేసిన ఉత్పత్తిదారుల నుండి కొనుగోలు చేసుకుంటోన్న ధరలు (ఒక క్వింటాల్) 100 కిలోగ్రాములు, లేక 220½ పౌండులు:

ధాన్యం

నంబర్లు విజయవాడ	రు. 44-00	86-00
,, కాకినాడ		84-53
అమ్మకాలు: విజయవాడ	86-00	81-25
,, కాకిపల్లిగూడెం	87-12	29-61
,, కాకినాడ	86-84	80-98
,, ఆముదాలవలస		80-66
పన్నుకు కొటాలు:		
కాకిపల్లిగూడెం		82-89
పన్నాలు, ఆముదాలవలస		82-00
మొలకొలంకులు: కెల్లూరు		40-00

మిలుకియ్యం

నంబర్లు. విజయవాడ	రు.	74-00
పన్నాలు: ఆముదాలవలస:	68-18	8-40
అమ్మకాలు: విజయవాడ	57-00	48 00
,, కాకిపల్లిగూడెం	43-25	41-65
,, కాకినాడ	54-26	47-56
,, ఆముదాలవలస	63-68	51-10
పన్నుకు కొటాలు:		
,, కాకిపల్లిగూడెం		54-05
నంబర్లు కాకినాడ		58-94
,, చిత్తూరు		61-11
మొలకొలంకులు. కెల్లూరు	53-50	56-00

వేరుశనగ

కాయలు. విజయవాడ	రు.	58-00
,, నంద్యాల		57-50
,, ఆదోని		56-12
,, విజయనగరం		58-49
పప్పు విజయవాడ		85-00
,, నంద్యాల		71-50
,, ఆదోని		74-00
,, విజయనగరం		78-67
నూనె విజయవాడ		160-00
,, నంద్యాల		152-00
,, ఆదోని		150-00
,, విజయనగరం		157-78

అపరాలు

కందులు విజయవాడ	రు.	87-50
,, గుంటూరు		40-00
,, ఆముదాలవలస		42-00
పెసలు: విజయవాడ		65-00
,, గుంటూరు		62-00
,, ఆముదాలవలస		52-67
పెసలు విజయవాడ		81-00
,, గుంటూరు పప్పు		45-00
,, ఆముదాలవలస		40-82
శనగలు: విజయవాడ		47-00

బాగ్దాద్ వీధుల్లో కమ్యూనిస్టుల హత్య

బాగ్దాద్, ఫిబ్రవరి 15

ఇరాక్ కొత్త ప్రభుత్వపు సైనికదళాలూ, పోలీసులూ కలిసి నిన్న బాగ్దాద్ వీధుల్లో కమ్యూనిస్టులపై దారుణ హత్యాకాండ సాగించారు.

కమ్యూనిస్టులకు బాగా బలమున్న ప్రాంతమని అనుకున్న జానిని దుష్టుడూ ఇల్లిల్లూ సోదాచేశారు. పారిపోతానికి ప్రయత్నించినవారిని వీధుల్లో వేటాడి కాల్చివేశారు.

ఈ పోదాల సందర్భంలో రహస్య ఆయుధాలు చాలా పట్టుబడ్డాయనీ దేనినిబట్టిచూస్తే కాకిస్ ప్రభుత్వంపై తిరుగుబాటుకు కమ్యూనిస్టులే సన్నద్ధమయినట్టు కనబడుతున్నదనీ, కాని ఆరిఫ్ వర్గం సైనిక తిరుగుబాటు అంతకన్న ముందుగా జరిగిపోయిందనీ, ఎక్కడికక్కడ కమ్యూనిస్టులకు చెందిన దౌర్జన్యదళాలు ప్రచారం చేస్తున్నాయి.

ఈ పోదాలు జరుగుతున్నంతసేపూ, బుధవారం రాత్రి మొదలుకొని గురువారం తెల్లవారు జామువరకూ బాగ్దాద్ నగరంలో చెదురు చుదురుగా కాల్పులు వినబడుతూనే వచ్చాయి.

కాకిస్ హయాంలో చాలమంది కమ్యూనిస్టులు సైనిక, సివిలు కార్యాలయాల్లో ఉన్నతపదవులలో "క్రాంతిదళాల"వారి పైన, ప్రస్తుతం జైలులో ఉన్న ఇతర కాకిస్ అనుకూలురుపైనా విచారణలు జరుగుతాయి, బహుశా తురణక్షిప్తులూ జరగవచ్చునని, అనుకుంటున్నారు.

బాగ్దాద్‌లో ప్రజల నిత్యజీవితం మామూలుగా సాగిపోతోంది. ప్రజా ప్రదర్శనాలపైనీ, ఇతరత్రా నిరాటంకత్వం పైనీ ప్రభుత్వం నిషేధం ఇంకా కొనసాగుతూనే ఉంది.

తిరుగుబాటు జరుగుతున్న చిత్రపటాలేవీ ప్రచారంలోలేవు. ప్రస్తుతం ప్రముఖులుగా పరిగణన పొందిన ఆరిఫ్ మొదలయినవారు అసలు జరుగుతున్నదేమిటి, ఎవరిది పై చేయి అనేవి తెలుసుకోవడానికి, ఎవరికి తెలుసుకోవడానికి విప్లవ సమితిలో ఉన్నారని, దీనినిబట్టి పరిశీలకులు భావిస్తున్నారు.

రాజధాని బాగ్దాద్ బజారుల్లో పని పాటలు మామూలుగా సాగిపోతున్నా, ప్రతి వీధి మలుపులోనూ టాంకులూ, సాయుధశకటాలూ కాపలాఉన్నాయి. నగరం అక్షరాలా ఫిరంగులు నీడల్లో ఉన్నది.

కుర్దు వారితో రాయబారాలు

లండన్ కాకిస్ సాగించిన సైనిక దాడులకు వ్యతిరేకంగా ప్రతిఘటనకు పూనుకున్న కుర్దు జాతులతో కొత్త ప్రభుత్వానికి, అంటే జాతులకాలు ప్రారంభించకూడదని పరిశీలన జరిగిన దౌర్జన్యదళాల వారంటున్నారు. కుర్దు తెగల జాతులలో ముఖ్యుడయిన ముల్లా ముస్తాఫా బర్జానితో విప్లవసమితి ఉత్తర ప్రత్యుత్తరాలు ప్రారంభించిందని ఈ వర్గాలవారంటున్నారు.

సిరియా - లెబనాన్ సరిహద్దు తిరిగి తెరిచారు

బీరూట్, ఫిబ్రవరి 15

సిరియా - లెబనాన్ సరిహద్దు సిరియా ప్రభుత్వం నేడు తిరిగి తెరిచింది. ఇరాక్‌లో మొన్న ఎనిమిదవ తేదీన సైనికతిరుగుబాటు జరిగినప్పుడు సిరియా ప్రభుత్వం ఈ సరిహద్దును మూసివేసింది. ఈ సరిహద్దు నిన్నటి నుండి తెరిచినప్పటికీ, లెబనాన్, ఈజిప్టు, అల్జీరియా పౌరులు సిరియాలో ప్రవేశించవలసిన నిషేధం ఇంకా అమలుజరుగుతూంది.

కొన్నలు

అనంతపురం తెల్లని		88-00
నంద్యాల పసుపు		88 00

బెల్లం

మొదటిరకం, అనకాపల్లి	రు.	54-00
మూడవరకం అనకాపల్లి		48 00
మొదటిరకం, చిత్తూరు		64-80
మూడవరకం ,,		56-49

జీడిపప్పు

బేటపాలెంలో		
అమ్మకాలు రకం	రు.	477-27
,, దేవరాలి		421-27
,, బద్దలు		872-78
,, ముక్కలు		295-45

మిర్చి

దేవరాలి గుంటూరు	రు.	280-00
జి. రెండవ రకం గుంటూరు		210-00
వర్ల జి. రకం ,,		220-00

వెయ్యి

	పల్నాడు	దేవరాలి
గుంటూరులో	520-00	580-00

కొబ్బరికాయలు

వెయ్యింటికి ధరలు

	కొత్తవి	పాతవి
విజయవాడ:	రు. 205-00	240-00
పాలకొల్లు	170-00	220-00
రాజమండ్రి:	170-00	220-00

పసుపు

దుగ్గిరాలలో: కొమ్ములు	రు	146-67
కాస్తూరు	రు	151-12
కడపలో: కొమ్ములు	రు	118-00
దుంపలు		90-00

జనపనార

విజయనగరం మొదటిరకం		64-80
రెండవరకం		58-95
మూడవరకం		58-59
ఆముదాలవలసలో మొదటిరకం		—
రెండవరకం		54-82
మూడవరకం		50-66

ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

(1 వ పేజీ తరువాయి)

కాని రాజీ సంప్రతింపులు జరుగుట సంతోషకరమైన విషయం. ఈ రాజకీయ వాతావరణాన్ని భారతదేశంలోని ప్రజాస్వామిక వాదులు, శాంతివాదులు లెనిన్ ప్రజలు అంతా బలపరుస్తున్నారు. భారత కమ్యూనిస్టుపార్టీ కూడా ఈ సమస్యను సంప్రదింపుల ద్వారా రాజీ పరిష్కరించుటలో వారి పాలనిస్తోందని వచ్చింది. మూడవ ఆయుధాలతో కూడిన చేటే ప్రదర్శనంలో శాంతియుత సంప్రదింపులకు ప్రత్యేక ప్రాముఖ్యమున్నది.

ఈ తగాదా ప్రారంభంలో ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ కమ్యూనిస్టులనూ అరెస్టు చేశారు. గుంటూరు జిల్లా నుండి శ్రీ కొల్లా వెంకయ్య (ఎం. పి) శ్రీ కొరటాల సత్యనారాయణ (ఎం. ఎల్. ఏ.) శ్రీ లావు బాలగంగాధరరావు (జిల్లా సమితి కార్యదర్శి) గార్లను అరెస్టు చేశారు.

అయితే వాటికి చేటికి పరిస్థితులలో యేలాంటి మార్పున్నది. త్రిపురలో పార్టీ మెంటు, కానీపభ పరిశీలనలు జరుగుతున్నవి కానీపభల్లోనూ, బయటా ఆంధ్రప్రదేశ్ ప్రజల న్యాయమైనహక్కులు ముఖ్య ప్రాజెక్టులు, పరిశ్రమలు మున్నగు విషయాలలో ప్రధాన పక్షానికి చెందిన కమ్యూనిస్టు నాయకులుకూడా ప్రజలకుపైన వుండే పనిచేయవలసిన అవసరం మొత్తానికలదు.

ఈ దృష్టితో నిర్బంధింపబడిన ఆంధ్రప్రదేశ్‌లోని కమ్యూనిస్టు నాయకులందరినీ, యెట్టి విచారణ చూపకుండా వెంటనే విడుదల చేయాలని మీకు మనవిచేస్తున్నాం."

శ్రీ కొల్లా వెంకయ్యగారి సతీమణి విజ్ఞప్తి

పార్లమెంటు సభ్యులు శ్రీ కొల్లా వెంకయ్యగారిని పెరోల్ మీద విడుదల చేయవలసిందిగా శ్రీమతి వెంకయ్య గారి భార్య వీరమ్మగారి తరపున ముఖ్యమంత్రికి టెలిగ్రామ్ ఇచ్చి ఇడింది. శ్రీ వెంకయ్యగారి అత్తగారు మరణించారనీ, ఆయనగారి తల్లి ప్రమాదకరమైన జబ్బుతో బాధపడ్డారనీ ఆ టెలిగ్రామ్‌లో వివరించబడింది.

దీనిని హేతుబద్ధతతో ఆలోచిస్తానని ముఖ్యమంత్రి సమాధానం చెప్పారు.

బేటపాలెం బ్లాక్ కమ్యూనిస్టుల విజ్ఞప్తి

గుంటూరుజిల్లా బేటపాలెం బ్లాకు కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన బేటపాలెంలో 8 వ తేదీన కమ్యూనిస్టుపార్టీ సభ్యుల, హితుభూతిపరుల సమావేశం జరిగింది. జిల్లా సమితి కార్యదర్శి శ్రీ పి. శ్రీనివాసులు, జిల్లాకమిటీ సభ్యులు శ్రీ దోనెపాటి, బ్లాకు సమితి కార్యదర్శి శ్రీ బి కనకయ్య గార్లు హాజరయ్యారు. రాష్ట్రపార్టీ కార్యవర్గం చేసిన తీర్మానాన్ని శ్రీ రామలింగయ్య వివరించాడు. తోటబారిపాలెం స్కీం, రాజు బంగారపుకాల్వ, ఎమిలేరు ఛానల్. ఇంకా పూర్తి కానందున రైతాంగం పడుతున్న యిబ్బందులను చర్చించారు. కమ్యూనిస్టు డిటెన్యూలను విడుదల చేయవలసిందిగా కోరుతూ తీర్మానం చేశారు.

ఆ రాత్రికి గడియార స్తంభంవద్ద శ్రీ పింజల జాగేంద్రరావుగారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. సభలో పి. శ్రీనివాసులు, దోనెపాటి, కనకయ్య గార్లు ప్రసంగించారు.

మద్రాసులో నిర్బంధంలోయే పొరాడుట ఫ్యాక్టరీలో మద్రాసులో ఇప్పటికి వాళ్లు సైనిక సామగ్రి తయారు చేసే ఫ్యాక్టరీలు అయాయి.

కాశ్మీరు సమస్యమీద భారత-పాకిస్తాన్ మంత్రివర్గ స్థాయిలో జరిగిన చర్చల ధపా సంభాషణలు మార్చి 3 కు బదులుగా మార్చి 12 న కలకత్తాలో జరుగుతాయి.

ప్రధాన మంత్రికి చీరాల పేరాల ప్రముఖుల విజ్ఞప్తి

చీరాల పేరాల, ఫిబ్రవరి 15

డిటెన్యూలుగావున్న కమ్యూనిస్టు, తదితర ప్రజా సంఘాల నాయకులను వెంటనే విడుదల చేయాలనికోరుతూ గుంటూరుజిల్లా చీరాల పేరాల నుండి యీ క్రింది వారు ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూకు, హైదరాబాదు ముఖ్యమంత్రికి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి ఒక మెమోరాండం యిచ్చారు.

మెమోరాండం పంపిన ప్రముఖులు.

శ్రీ యం కుటుంబరావు, కొండపల్లి వెంకటేశ్వరు (సెక్రటరీ, చీరాల పేరాల ప్రాంతీయ కమ్యూనిస్టు కమిటీ), అంబటి ఆంజనేయులు (సెక్రటరీ చీరాల పేరాల పురపాలక కార్మిక సంఘం), బర్రెల మునయ్య (అధ్యక్షులు సర్వజనవిద్య కాలేజీ వ్యవసాయ కార్మిక సంఘం), పఠాన్ అజీజ్ (ప్రెసిడెంటు చీరాల పేరాల హోటల్ వర్కర్సుయూనియన్), సి హెచ్. రామలింగస్వామి (సంయుక్త కార్యదర్శి జిల్లా యువజన సంఘం), జి రాధాకృష్ణమూర్తి (సెక్రటరీ చీరాల పేరాల ప్రాంతీయ వర్కర్సు యూనియన్) ఆరెట్ల శ్రీరాములు (ప్రెసిడెంటు సందెపూడి పంచాయితీ), కిరణం రంగారావు (ప్రెసిడెంటు (పేలూరు పంచాయితీ) పోలూరి వెంకట్రావు (ప్రెసిడెంటు యద్దనపూడి కోఆపరేటివ్ సొసైటీ), మేనపోతుల పిచయ్య మెంబరు చీరాల పేరాల పంచాయితీ, గాత్రం కాళయ్య (ప్రెసిడెంటు చీరాల పేరాల కార్మిక సంఘం).

గణపవరం సభ తీర్మానం

కర్నాలపాలెం కాలాగా గణపవరంలో ఫిబ్రవరి 10 వ తేదీన శ్రీ కనకకోటయ్యగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. సభలో శ్రీ కొంత్రగుంట వెంకటేశ్వర్లుగారు ఉపన్యసించారు. కమ్యూనిస్టు డిటెన్యూలను వెంటనే విడుదల చేయవలసిందిగా సభలో తీర్మానం చేశారు. గ్రామ యువకులకు 'డోపిడీ' నాటకం ప్రదర్శించబడింది.

కమ్యూనిస్టు కాఖుల టెలిగ్రాములు

హుజూర్ నగర్, ఫిబ్రవరి 15

కమ్యూనిస్టు నాయకుల విడుదలకు ఆందోళన చేయవలసిందిగా ప్రకటన కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కాకి శేఖరరెడ్డిగారు యిచ్చిన పిలుపు మేరకు, హుజూర్ నగర్ తాలూకా పాలకుర్తి గ్రామ పార్టీ శాఖ నిన్న కాయకులు విడుదలకై ముఖ్యమంత్రికి, ప్రధానికి తంతులు పంపించారు.

పమూ పేకమునకు బ్లాక్ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ చింతలపూడి కాకులు గారు హాజరైనారు.

గ్రామ రక్షణ కమిటీల నుండి కమ్యూనిస్టుపార్టీని మినహాయించరాదనీ, గ్రామ పంచాయితీలే అత్యవసర కమిటీలుగా వుండాలనీ కేంద్ర ప్రభుత్వం త్వరితగతిన మార్చరాదని కోరారు.

మనం పాదిస్తున్న ఆర్థిక పురోగమన వేగం, మన దేశ ప్రజల అవసరాల దృష్ట్యా ఎంతమాత్రం చాలదని ప్రధాన మంత్రి గుల్జారీలాల్ నందా పార్లమెంటు గణాంక సంస్థ సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

క్షయ సంజీవి

క్షయ AND దగ్గు వ్యాధులకు గ్యారంటీ చికిత్స. 15 దినములలోగుణముచూపును వివరములకు క్షయవ్యాధి చికిత్సానిపుణులు,
డా. మహాదాత్యం భాష్యకార్లు,
R. I. M. T. NO. 9493
బ్రాహ్మణవీధి, పోస్టాఫీసు ఎదుట,
మల్లికార్జునపేట, విజయవాడ-1

బారాబతి రాఫిల్

(ఒరిస్సా గవర్నమెంటు వారిచే అనుమతించబడినది)

ఒరిస్సా రాష్ట్ర రెడ్‌క్రాస్ సొసైటీ మరియు బారాబతిస్టేడియం మరియు దేశరక్షణనిధికిమాత్రమే సహాయార్థమై.

10-2-1963 న నాల్గవ డ్రాలో పెద్దమొత్తములు గెలుపొందినవారు

మొదటి బహుమతి రు. 1,10,000/-

గెలుపొందినవారు
QP 1969 విమల్‌రాయ్ చౌదరి, ముక్తార్, బాలసోర్ 24 పరగణాలు, ప. బెం.

కలెక్టరు పేరు.
కమల రాజన్‌దాస్, ముక్తార్, c/o- ముక్తార్‌బార్ అసోసియేషన్ బారసెట్. బారసెట్‌పోస్టు 24 పరగణాలు.

రెండవ బహుమతి రు. 27,500/-

MQ 3211 న బత్త అత్తయమ్మ, C/o యస్ రామమూర్తి పి.పి. 649, గోపాలపట్టణం, వయా విశాఖపట్టణం-4 ఆంధ్రప్రదేశ్.

మూడవ బహుమతి రు. 13,750/-

Q.F. 1869 అతీక్‌కుమార్‌దాస్, డి. ఐ బి ఆఫీసు, డార్జిలింగ్, ప. బెం.

నాల్గవ బహుమతి రు. 5,500/-

L. H. 8030, కడుకా రాజేదాస్, C/o హరక్‌చంద్రదాస్, అన్నపూర్ణ కుందర్, గులజ్బాగ్ పోస్టు, పూర్ణియాజిల్లా, బీహార్.

రెండు బహుమతులు రు. 2,750/- లు

F. K. 7282 హెచ్ భటాచార్య C/o మెస్సా స్టా తర్డు ఈస్టరన్, ఇన్‌లో, పెట్రోలు డిపో, వారణాసి, యు. పి

L. T. 5409 వంటికి శివాజీ C/o. ఎర్లీ & బ్రదర్స్, అల్కాట్ గార్డెన్సు, రాజమండ్రి-2 ఆం. ప్ర.

అచ్చు పైగిలు విలువ కావలసినవారు స్వంత చిరునామా వ్రాసిన, తగిన స్టాంపులు అంటించిన కవరు పంపవలయును.

జూన్ 1963 వేనవికాలపు బహుమతులు

మా క్రొత్త స్కీములో

రు. 2,60,700 లు గ్యారంటీ పైగిలు వంచబడును.

1	మొదటి బహుమతి	రు. 1,10,000	
2	రెండు బహుమతులు	రు. 27,500	ఒక్కొక్కటి
2	మూడవ బహుమతులు	రు 13,750	,,
2	నాల్గవ బహుమతులు	రు. 5,500	,,
8	అయిదవ బహుమతులు	రు. 2,750	,,
8	బహుమతులు	రు. 1,100	,,

మరియు 8.8 ఇతర పైగిలు రు 550/-, రు. 275/-, రు. 110/-, రు. 55/-. మరియు రు, 22/- లు

ఇండియన్ యూనియన్‌లోని ఎవరి వ్యక్తులకు రెండు గూపులుగా విభజించి ఇంచుమించు ప్రత్యేకతి చెందిన డర్బీస్వీప్ వారి మాదిరిగా రెండు యూనిట్లలో బహుమతులు వంచబడును.

ముగింపుతేదీ 15-5-1963 డ్రా తేదీ 16-6-1963

బారాబతి రాఫిల్ టిక్కెట్లు ప్రజలు ఎందుకుకొంటున్నారు? ఎందుకనగా

1. ఇది ఒరిస్సా (ఒరిస్సా) ప్రభుత్వ ముఖ్య విభాగంగా ఏర్పడిన కమిటీచే నడపబడుచున్నది. ఈ కమిటీలో ఒరిస్సా విద్యాశాఖామంత్రి చైర్మన్‌గా వున్నారు.

2. డ్రాలో కడుపబడిన ప్రతిటిక్కెట్ ప్రజలకు తెలపబడును.

3. అన్ని స్పెషల్ పాములు బారాబతిరాఫిల్ ఆఫీసుకు సకాలములో చేరిన, చేరకపోయినా డ్రాలో చేర్చబడును అంతేకాని సకాలంలో చేరలేదనే మిషతో డ్రాలో చేర్చబడక పోవడమదు

4. ఏ యితర రాఫిల్‌లోలేని అవకాశమే పై జాబితాలో మా డ్రా లినులో తెలియపర్చబడును.

అయిదవ రాఫిల్ ఫారములు మరియు టిక్కెట్లు ఇప్పుడు లభ్యమగును.

చందా వివరములు

రు 1/- ఒక టిక్కెట్టు ఖరీదు
రు. 12/- లు 18 టిక్కెట్లుగల ఒకఫారం
రు. 40/- లు ఒకే మొత్తముగా నాలుగుఫారములసెట్

ప్రత్యేక ఆకర్షణలు

కలెక్టర్లకు: ప్రతి వసూళ్లలోను 1/11 వ వంతు భాగము బహుమతిగా పొందుదురు. ఉదా: మొదటిపైగిలు కలెక్టరు రు. 10,000 లు, 2 వ పైగిలు కలెక్టరు రు 2,000 పొందును.

టిక్కెట్లు కావలసినవారు బి. పి. ఓ. లేక యం ఓ ద్వారా ఒకటిక్కెట్టుకు రు 1/- హెచ్ఆఫీస్, కటక్‌కు తెలియజేయవచ్చును.

క్రొత్తవర్తకులవల్ల కారక దేశములోని డిస్ట్రిబ్యూటర్లకు, రీటెయిల్ డిస్ట్రిబ్యూటర్లకు ఆకర్షణీయమైన షరతులు. వివరములకు వ్రాయండి

భైరాబ్ చంద్ర మహంతి,
గౌరవ కార్యదర్శి,
బారాబతి రాఫిల్, కటక్ - 5.

అన్నవరం, పార్వతీపురం, కాకినాడ పల్లిగూడెం - మెయిన్ రోడ్స్ విజయనగరం-కస్పా మెయిన్ రోడ్, తుని-పెద్దాపురం

వెండితెర నవల వెల: 80 నయా పై. వి.పి. పద్ధతి లేదు. ప్రతులకు, స్వతంత్ర పబ్లిషర్స్, విజయవాడ 3.

సంపాదకవర్గం కాళ్లగడ్డ రాజగోపాలరావు (అధ్యక్షులు), ఏటుకూరు బలరామమూర్తి, ఉమ్మల వెంకటరామయ్య, విశాలాంధ్ర విద్యాభివృద్ధి సమితి తరపున పబ్లిషర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్, కాళ్లగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర అచ్చు ప్రెస్సు, విజయవాడ